ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

**ANDHRA PRADESH**

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## శనివారం, సెప్టెంబర్ 22, 2001

**11శా. స. 5 స. వాల్యూం -- II సంబరు -- 3**

**శకసంవత్సరము - 1923, భాద్ర -31**

***SATURDAY, THE 22nd SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- II No. 3

**31 - BHADRA , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఐదవ సమావేశము : తొమ్మిదవ రోజు )**

**శనివారము, సెప్టెంబర్ 22, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

-------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. ప్రకటన

   నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభాసమక్షంలో ఉంచుట గురించి

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. జీరో అవర్

7. సభాకార్యక్రమము

8. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

   జంటనగరాలలో ఎ.పి. ట్రాన్స్‌కో జరిపిన దాడుల గురించి

9. సభా కార్యక్రమము

10. ప్రకటన

    ఐదవ సమావేశపు గణాంక వివరములు

--------

## సభాకార్యక్రమము

SRI S.VIJAYARAMA RAJU (Naguru) : We have given adjournment motion notice regarding payment of crores of rupees fee to the Consultant, Israel Technology at Kuppam.

(Al l the Members belonging to Congres Party rose in their seats)

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : మూడు రోజుల క్రితం బిన్ లాడెన్‌కి సంబంధించిన వారు అసెంబ్లీ ఎదురుగా స్లోగన్స్ ఇచ్చారంటే మా దృష్టికి రాలేదని అన్నారు. నిన్న నిజామాబాద్ జిల్లాలో అతనికి సంబంధించి పాజిటివ్ స్లోగన్స్ వ్రాశారు. వారిని అరెస్ట్ చేశారు. రోజు రోజుకూ ఈ ఇస్లామిక్ తీవ్రవాదం పెరిగిపోతోంది.

శ్రీ ఎస్. విజయరామరాజు: బిన్ లాడెన్ గురించి అమెరికా చూస్తుంది......వీరికి ఎందుకు?...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మన దేశ సెక్యూరిటి వీరికి అవసరం లేదా? దాని గురించి ఆలోచించడం లేదు. వారు అలా మాట్లాడడానికి ఉందా. వారు శత్రువులను పెంచి పోషించారు. బిన్‌లాడెన్‌కి సంబంధించిన దేశ ద్రోహులు, ఇస్లామిక్ తీవ్రవాదులు, ఐఎస్ఐ ఏజెంట్స్ ఇక్కడ వచ్చారు. కాబట్టి వెంటనే మాది చర్చకు తీసుకోవాలి....

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: నేను ఎవరికీ మైక్ ఇవ్వలేదు.....

( అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : వారు అలా మాట్లాడడం ఏమీ బాగా లేదు...అసలు...

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అసలు వారికేమైనా ఆలోచన ఉందా. దేశభక్తి ఉందా? మాట్లాడవద్దనండి....

( అంతరాయం )

దేశద్రోహులు పెరిగిపోతున్నారు. కందహార్‌కు విమానాన్ని హైజాక్ చేసిన విషయం తమకు తెలుసు. ప్రభుత్వం వెంటనే చర్చలు చేపట్టాలి. మనకు సెక్యూరిటి లేదు. రాజమండ్రిలో తీవ్రవాదులను అరెస్ట్ చేశారు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: నేను మైక్ ఎవరికి ఇవ్వను. మనకు ఎజెండాలో చాలా ఇష్యూస్ ఉన్నాయి. సభ్యులందరూ వినండి. ఎజెండా టేకప్ చేయాలి. నేను మధ్యాహ్నం 1.30 ని.లకు సైనడేగా అడ్జర్న్ చేస్తాను. మీరందరూ సహకరించాలి. ఈ విధంగా అయితే ఎలా? మీరందరూ సహకరిస్తే ఎజెండాలో ఇష్యూస్‌ని చర్చించగలము. లేకపోతే ఇది చాలా కష్టము.... సమయం తక్కువగా ఉంది. ఇష్యూస్ ఎక్కువగా ఉన్నాయి. సభ్యులంతా కోఆపరేట్ చేయండి. 5 నిమిషాలు అయింది. నేను మాట్లాడడానికి ఎవరిని అలౌ చేయను.

( అంతరాయం )

(శ్రీ నోముల నర్సింహయ్యః  కోనసీమ ఓక్‌వెల్ భూ కుంభకోణం అని ఉన్న పేపర్ కటింగ్‌ను చూపుతూ మాట్లాడటానికిప్రయత్నించారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  ఈ దేశ సెక్యూరిటీకి దెబ్బతగులుతోంది.  జాతి వ్యతిరేక శక్తులు ఇక్కడ పని చేస్తున్నాయి.  వాటిని అరికట్టవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః  మీరందరూ సహకరిస్తే ఎజెండా పూర్తి చేస్తాను.  లేకపోతే ఇది కష్టము.  నేను మధ్యాహ్నం 1.30 ని.లకు క్లోజ్ చేస్తాను.  మీరందరూ సహకరిస్తే ఎజెండా టేకప్ చేయగలము.  లేకపోతే  it is very difficult.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  హైదరాబాద్‌లో అగ్నిగోళం అంచుల్లో ఉంది.  దీనిని కాపాడవలసిన అవసరం ఎంతయినా ఉంది. కాబట్టి దీనిని వెంటనే టేకప్ చేయాలి. కాబట్టి వెంటనే మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.  ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు.  ఎం.ఎల్.ఏలందరితో మాట్లాడతామని  అన్నారు.  ఇంతవరకూ ఏమీ కాలేదు.  మొన్ననే మన అసెంబ్లీ ఎదురుగా.........

( అంతరాయం )

జిల్లాలో స్ప్రెడ్ అవుతోంది.  వెంటనే దీనిని టేకప్ చేయాలి.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః  నేను ఎవరిని అలా చేయడం లేదు....

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః  కోనసీమ ఓక్‌వెల్ భూ కుంభకోణం గురించి ఈ రోజు పేపర్లో వచ్చింది....

( అంతరాయం )

డా.పి. శంకరరావు (షాద్‌నగర్) ః  అవినీతికి అమ్ముడుపోయారు.....

శ్రీ ఎం.ధర్మారావు (హన్మకొండ) ః  లాడెన్ అనుచరులు ఉన్నారు.. ప్రభుత్వం నిద్ర పోతోంది, ఇంటలిజెన్స్ నిద్రపోతోంది...ఆరాచక శక్తులు ఆంధ్రరాష్ట్రంలోకనిపిస్తున్నాయి.  రాష్ట్రంలో పట్టపగలే పోలీస్‌స్టేషన్‌లో....

( అంతరాయం )

డా.పి. శంకరరావుః మరి వారు ప్రభుత్వానికి ఎందుకు సపోర్ట్ చేస్తున్నారో తెలియడం లేదు..

మేడమ్ స్పీకర్ః నేను ఎవరిని అలా చేయడం లేదు. దయచేసి అందరూ కూర్చోండి. 7 నిమిషాలు అయిపోయింది.మీకు ఎజెండాలో ఉన్న ఇష్యూస్ డిస్కస్ చేయవలసిన అవసరం లేదా? ఎజెండాలో ఇష్యూస్ ఉన్నాయి. డిస్కస్ చేయవలసిన అవసరం లేదా? ఇలా అయితే ఎలా అవుతుంది. మనం ఎజెండాలో కొన్ని ఇష్యూస్ పెట్టుకున్నాము...

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు) ః దయచేసి అనుమతి ఇవ్వండి... ఈనాడులో ఇచ్చారు. రు.15 కోట్లు చెల్లించారు....
కుప్పం నియోజకవర్గం .... ఈ విషయం చెప్పమనండి....

మేడమ్ స్పీకర్ః సభ్యులందరూ తమ తమ స్థానాలలో కూర్చోండి

( సభ్యులందరూ తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

I have received three notices of adjournment motion. The notice for adjournment motion given by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding failure in implementation of Israel Technology Project viz., Demo Project, 2KR Project and Kuppam Project Phase III, leading to crores of rupees losses to the Government has been disallowed.

The notice of adjournment motion given by Sri N.Indrasena Reddy and others regarding arrest of some people while pasting posters of Bin Laden on the walls in Nizamabad district has been disallowed.

The notice of adjournment motion given by Sri N.Narasimhaiah and others regarding acquisition of Government lands, Panchayat and Porambok lands, Graveyard land and endowments lands by violating all the norms and bribing public servants, for the purpose of Oakwell Power Project at Devarapally village in East Godavari district has also been disallowed.

Now, let us go to the question hour.
ఉ. 8.40

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. అసెంబ్లీ ఎదురుగా కొంత మంది బిన్‌లాడెన్‌కి సంబంధించిన స్లోగన్ ఇచ్చుకొంటూ వెళ్లారు. ఆ విషయం మొన్న సభలో చెప్పాను. మంత్రి గారు మాట్లాడుతూ, బయట టెన్షన్ వాతావరణం ఏర్పడుతుందని, అనవసరమైన ఇస్యు అని కొట్టిపారేశారు. నేడు నిజామాబాద్‌లో బిన్ లాడెన్‌కి సంబంధించిన వ్రాతలు వ్రాశారు. హైదరాబాద్ అగ్నిగోళం అంచులో ఉంది. ఇస్లామిక్, ఐ.ఎస్.ఐ. తీవ్రవాదుల కార్యకలాపాలు సాగుతున్నాయి. వీటి విషయమై చర్చించాల్సి ఉంది.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- దయచేసి అందరూ కూర్చోండి. నేను ఈ అంశాల మీద మాట్లాడడానికి ఎవరికీ అనుమతి ఇవ్వడం లేదు. క్వశ్చన్ అవర్ తీసుకొందాము. రెగ్యులర్ ఎజండా ప్రకారంగా డిస్కస్ చేద్దాము.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :- ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో ఇజ్రాయిల్ టెక్నాలజీ అని చెప్పి ఒక కన్‌సల్టెన్సీకి 15 కోట్ల రూపాయలు ఇచ్చారు. అది ముఖ్యమంత్రి గారి పెట్ ప్రాజక్టు. క్వాలిఫికేషన్స్ లేని ఆ కన్సల్‌టెన్సీకే మరో నాలుగు జిల్లాలు ఇస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం వైపు నుండి కనీసం స్టేట్‌మెంటైనా ఇప్పించండి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- మీకు రెగ్యులర్ అజెండా అక్కరలేదా ? దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. అసెంబ్లి, సెక్రటేరియట్ కి రక్షణ లేదు. ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది. దీని విషయమై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి.

(అంతరాయం )

డా.పి. శంకరరావు :- అధ్యక్షా, ఆ ఇజ్రాయిల్ టెక్నాలజీకి సంబంధించిన ప్రాజక్టులో డబ్బు దుర్వినియోగమౌతోంది. కాదంటే ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు కదా.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు (కొత్తగూడెం) :- ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. మొన్న , మంత్రి గారు, అన్ని విషయాలు కనుక్కొని ఎమ్.ఎల్.ఏ. లతో చెపుతానని అన్నారు.

మేడమ్ స్పీకర్ :- మీకు రెగ్యులర్ అజెండాలోకి వెళ్లాలని ఉందా ? లేదా ? దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి :- అధ్యక్షా, వీరు స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పకపోతే , కుప్పంలో 15 కోట్ల రూపాయలు తినేసింది నిజమేనన్న మాట. వారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. దీనిపై స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చుకదా.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి :- అధ్యక్షా, వీరిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో జరిగింది.

(కాంగ్రేస్ సభ్యుల నుండి ' వి డిమాండ్ - స్టేట్‌మెంట్ ' అంటూ నినాదాలు )

మేడమ్ స్పీకర్ :- దయచేసి అందరూ కూర్చోండి. నేను ఈ అంశాల మీద మాట్లాడడానికి ఎవరికీ అనుమతి ఇవ్వడం లేదు. క్వశ్చన్ అవర్ తీసుకొందాము. చాలా ఇస్యూస్ ఉన్నాయి. రెగ్యులర్‌గా ఉన్న ఎజండా ప్రకారంగా డిస్కస్ చేద్దాము.

(అంతరాయం)

ఉ.8.50

I will not allow anybody. Please resume your seats. Let us go to Question Hour.

SRI N. KIRANKUMAR REDDY: Let the Government react.

MADAM SPEAKER: I will not allow.

(అంతరాయం )

SRI N. KIRANKUMAR REDDY: Let them come with statement.

శ్రీ బి. శ్రీనివాస్ రెడ్డి(ఒంగోలు) :- అధ్యక్షా, వారు మాట్లాడటం లేదంటే ఒప్పుకున్నట్లే కదా?

MADAM SPEAKER: I will not allow.

(అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) :- ప్లీజ్ వారిని సమాధానం చెప్పమనండి. చిన్న ఉద్యోగి ఓ పది రూపాయలో, యాభై రూపాయలో తీసుకుంటే వారి మీద కేసులు పెడతారు. కోట్లాది రూపాయలు పంది కొక్కుల్లా తింటే ఊరుకుంటారు.

MADAM SPEAKER: I don't allow. I am not going to allow anybody.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- (అధికార పక్షాన్ని ఉద్దేశించి) ప్లీజ్ రియాక్ట్ అవండి. వారిని సమాధానం చెప్పమనండి. గవర్నమెంటు ను స్టేట్‌మెంట్ యివ్వవలసిందిగా డైరెక్షన్ యివ్వండి.

శ్రీ ఎన్. వరద రాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) :- ఆ పైసలు ఉయ్యూరు, సిద్ధిపేటలకు పంపారు.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- కృషి బ్యాంకు షేర్ వుందా? ఆ ఛైర్మన్ ఎక్కడ వున్నారు?

SRI N. KIRANKUMAR REDDY: Ask the Government to react. Let the Government react on this.

MADAM SPEAKER: I will not allow. let us take up Agenda.

(INTERRUPTIONS)

ఉ.9-00

రెగ్యులర్ అజెండా చేద్దామండి. Let us go to regular Agenda.

(అంతరాయం)

ఇవాళ ఉన్న రెగ్యులర్ అజెండా టేకప్ చేస్తాను. దయచేసి అందరూ సహకరించండి.

(అంతరాయం)

మనం ప్రతిరోజు రెగ్యులర్ అజెండా ఎందుకు పెట్టుకోవాలి?

(అంతరాయం)

క్వొశ్చన్ అవర్‌కి వెళదామండి, దయచేసి కోపరేట్ విత్ ద చైర్.

(అంతరాయం)

రాజశేఖరరెడ్డిగారు సబ్జెక్టులోకి నేను ఎలా చేయనండి. ఇవాళ రెగ్యులర్ అజెండా ఉన్నది. నేను రెగ్యులర్ అజెండాలోకి వెళ్లాలి.

DR. Y.S. RAJASEKHAR REDDY (Pulivendla) : I have got only a small submission. The House is agitated with regards the payment of Rs.15.00 crores to the Consultancy Firm payable towards Kuppam. ఇవాళ ప్రభుత్వాన్ని ఏదో ఒక సమయంలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి . ఆఖరు రోజు ఎజెండా ఎక్కువగా వున్నది . మాకు క్లారిఫికేషన్సు ఇవ్వమని చెప్పండి. ఈ సారి వచ్చే సెషన్‌లో మేము అడుగుతాము. 15 కోట్ల రూపాయలు ట్రాన్సుఫర్ చేసిన విషయం నిజం అవునా? కాదా? ఈ 15కోట్ల రూపాయలు ఎవరికి ఇచ్చారు, ముఖ్యమంత్రిగారి బంధువు అవునా? కాదా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నాకు డౌటు వస్తుంది, తమరు ఫిక్సు చేసిన అజెండాకి, ఈ హౌస్‌కి సంబందించినంతవరకు నడుస్తుందా లేదా అనేటటువంటిది ఒకటి. గౌరవ సభ్యులకు ఎప్పటివరకు ఈ సభ జరుగుతుంది అనేటటువంటి విషయం వారికి తెలుసు. మొదటి రోజున బిఏసి మీటింగ్‌లో 22వ తారీఖు వరకు జరుగుతుందని నిర్ధారించుకోవడం జరిగింది. అది గౌరవ సభ్యులందరికి తెలుసు. ఇవాళ తమరు సీట్లోకి రాగానే ఈ హౌస్ 1-30 వరకు జరుగుతుందని మీరు చెప్పడం జరిగింది. ఈ హౌస్ ఎప్పటివరకు జరుగుతుంది అనేటటువంటిది తెలిసిన విషయమే. అందుచేత ఏదన్నా ప్రాముఖ్యత కల్గిన విషయం వుంటే ఈ సమయంలో వాళ్లు రైయిజ్ చేసుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు అజెండాలో మూడు 304లు ఉన్నాయి, మూడు షార్టు డిస్‌కషన్సు ఉన్నాయి. ఇవి అన్నీ గౌరవ సభ్యులు ఇచ్చిన నోటీసులే, మొన్న అడిగితే రేపు అంటారు, నిన్న అడిగితే ఇవాళ అంటారు, ఇవాళ అడిగితే రేపు అంటారు . అసలు అజెండాకు కట్టుబడకుండా ఇష్టం వచ్చినట్లుగా హౌస్‌లోకి వచ్చి ఏది కావాలంటే అది డిస్‌కస్ చేయండి, మాకు కావల్సింది మీరు రిప్లయి ఇవ్వండి, మాకు కావలసింది చెప్పమని అనడం ఇది సమంజసంగా లేదు. అందుచేత నిన్న మనం చూశాము. తమరి ఛాంబర్సులో ఒక సబ్జెక్టు డిసైడ్ అయినది కాని ఇక్కడకు వచ్చిన తరువాత ఇంకో డిస్‌కషన్ కావాలని అన్నారు. సరే ప్రభుత్వం వారు ఒప్పుకున్నారు, డిస్‌కషన్ అయింది. ఇవాళ కృషి బ్యాంక్ గురించి డిస్‌కషన్ కావాలని అన్నారు ప్రభుత్వం ఒప్పుకుంది. కృషి బ్యాంక్ డిస్‌కషన్ చేద్దాము. ఇవాళ వచ్చి కృషి బ్యాంక్ వద్దు ఇంకొకటి డిస్‌కషన్ చేయండి, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి, అంటే అసలు ఈయొక్క విధానం గౌరవ సభ్యులు అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. అందుచేత మనకు ఒక అజెండా వున్నది, 1-30 నిముషముల వరకు టైము ఉన్నది. అందుచేత అజెండా ప్రకారం వెళ్లండి. వారికి అంత ముఖ్యమైన ఇస్యూ అనుకున్నప్పుడు ఈ ఇస్యూని గత 4,5 రోజుల నుంచి తీసుకొనిరావచ్చు కదా? అప్పుడు తప్పకుండా దాని మీద స్పందించి వుండే వాళ్లం . ఈ రోజు చివరి నిముషములో తీసుకొని వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తారా లేకపోతే మేము హౌస్‌ని జరగనివ్వము అనేటటువంటి పంథా మంచిది కాదు. I personally request the Hon'ble Opposition Leader to co-operate with the Chair to complete the Agenda slated for today.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మొన్న మూడు రోజుల క్రితం అసెంబ్లీ ఎదురుగా .. .............

మేడమ్ స్పీకర్: సబ్జెక్టు నేను ఎలా చేయనండీ

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నేను ఏమి మాట్లాడానండీ.

మేడమ్ స్పీకర్: మీరు ఏమి మాట్లాడుతున్నది మాకు తెలియదండీ.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మీరు అయితే డిసిప్లెండ్‌గా ఉన్న వాళ్లనే ఊసెత్తడానికే పనికి వస్తున్నారు.

మేడమ్ స్పీకర్: మోటీవుస్ అట్రిబ్యూట్ చైయర్‌పైన చేయవద్దు.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నేను మిమ్ములను ఏమి అనలేదే? మొన్న హోం మంత్రిగారు బిల్‌లాడెనుకు సంబందించి...................

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జెక్టులోకి వెళుతున్నారు కదండీ

.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, బిల్‌లాడెను గురించి మీరు చదవలేదా?

మేడమ్ స్పీకర్: అయిపోయింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,అదే విషయం చెబుతాను.

మేడమ్ స్పీకర్: మళ్లీ చెబుతారా అండీ

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి–: అధ్యక్షా, ఇంకా ఏమి చెప్పమంటారు అండీ.

మేడమ్ స్పీకర్: అయితే కూర్చోండి.

(అంతరాయం)

ఇట్లా అయితే ఎట్లాగండి, మీరు ఏమి సజిషన్ చేయాలని అనుకుంటున్నారో, మీ సబ్‌మిషన్ ఏమిటో చెప్పండి సబ్జెక్టులోకి వెళ్లకుండా.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మొన్న హోం మంత్రిగారు................

మేడమ్ స్పీకర్: మళ్లీ హోం మంత్రిగారి సంగతి, మొన్న సంగతి ఎందుకండీ, ఇవాళ సంగతి చెప్పండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇవాళ నిజామాబాదు జిల్లాలో... ............

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జెక్టులోకి వెళతారా అండీ, మీరు ఇచ్చిన ఎడ్జెర్నమెంటు గురించి చెబితే సరిపోతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మేము ఇచ్చినటువంటి ఎడ్జెర్నమెంటు మోషన్ ఉన్నదో............నిజమాబాదు జిల్లాలో బిల్‌లాడెనుకు సంబంధించిన పోస్టర్సు వేశారు. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మీరు మొన్న చెప్పిన తరువాత మేము కనుక్కుంటాము వెరిఫై చేసిన తరువాత మాట్లాడిస్తామని చెప్పారు. ఇంతవరకు మాట్లాడలేదు. దాని మీద స్టేట్‌మెంట్ ఇవ్వమనండీ.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

ఉ.9.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: కనుక ఈ విషయంలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని అడుగుతున్నాము.

మేడమ్ స్పీకర్: మీరందరూ తలా ఒక స్టేట్‌మెంట్ అడిగితే రెగ్యులర్ ఎజెండా ఏమిచేద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మిగతావారికి మీరు స్టేట్‌మెంట్స్ ఇచ్చారు కదా? అధ్యక్షా, ప్రభుత్వాన్ని చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు ఈ విషయాన్ని నిన్న కూడా ప్రస్తావించటం జరిగింది. అప్పుడు హోంమంత్రిగారు స్పందించారు. It is a very sensitive issue and it is not supposed to be raised on the Floor of this august House. Whatever the information that was necessary, we had shared the same with the Hon'ble Members on previous occasion and in this case also, if anything is there, we are ready to share with them. There is no doubt about it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: హౌస్‌లో ఒక రిజల్యూషన్ పాస్‌చేశాము. మన దేశంలో ఎక్కడా ఈవిధంగా చేయలేదు. ఇక్కడ మనం మాత్రమే చేయగలిగినప్పుడు దీని విషయంలో చర్చించటానికి కూడా మనకు అభ్యంతరమేమి ఉంటుంది? తన దృష్టికి ఈ విషయాలు రాలేదని హోంమంత్రిగారు అన్నారు. అన్ని పేపర్లలో న్యూస్ వచ్చింది. అటువంటి విషయాలు ఇక్కడ చర్చించటానికి ఏమి ఇబ్బంది ఉంది? ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు సేఫ్టీ , సెక్యూరిటీ కల్పించవలసిన అవసరం ఉన్నది. కనుక దీనిపై చర్చ చేపట్టమని రిక్వెస్ట్ చేస్తున్నాను. మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఈ యాక్టివిటీస్ అరికట్టటానికి ఏమేమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పమనండి. ఎవరిని అరెస్ట్ చేశారు? దేశద్రోహులను అరెస్ట్ చేశారా లేక దేశభక్తులను అరెస్ట్ చేశారా? ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. ఇంతకంటే ఇంపార్టెంట్ ఇస్యూ మరేముంటుంది? హైదరాబాద్ సిటీకి, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే కాదు, మొత్తం ఇండియా సెక్యూరిటీకి సంబంధించిన విషయం ఇది. కనుక ఈ సబ్జెక్ట్‌ను మీరు వెంటనే ఎలవ్ చేసి దీనిపై చర్చ చేపట్టాలని పదేపదే కోరుతున్నాను. అసెంబ్లీ ఎదురుగానే జరిగినప్పటికీ మనం పట్టించుకోకపోవటం సరికాదు. మనకే సెక్యూరిటీ లేదు. సెక్రటేరియట్‌కు ఇక్కడికి ఇది దగ్గరలో ఉన్నది, దానికి కూడా సెక్యూరిటీ లేదు. ఇస్లామిక్ తీవ్రవాదులు, ఐ.ఎస్.ఐ. ఏజంట్లు జిల్లాలకు కూడా విస్తరిస్తున్నారు. మీరు వెంటనే స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: హౌస్‌కు సంబంధించిన సమయం వృధా చేయవద్దని అందరం అనుకున్నాము. కుంభకోణాలకు సంబంధించి వచ్చే సెషన్‌లో మాట్లాడుకోవటానికి అవకాశం వస్తుంది. దయచేసి ఈరోజు ఎజెండాలోని కార్యక్రమాలన్నీ పూర్తిచేయండి. 10,000 మంది డిపాజిటర్లు హైదరాబాద్‌లో ఉన్న కృషి బ్యాంక్‌వల్ల ఇబ్బందులపాలయ్యారు. ఇది డిస్కస్‌చేయవలసిన అవసరం ఉన్నది. మేము ప్రభుత్వ ఆస్తులు నాశనం అయిపోతున్నాయని ఇచ్చిన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లోని అంశాలు కూడా చాలా ముఖ్యమైనవే. అయినప్పటికీ ఇమ్మీడియెట్ సీరియస్‌నెస్ లేదు. దీనిని మనం వచ్చే సెషన్‌లోనైనా డిస్కస్ చేయవచ్చు. దయచేసి ప్రతిపక్షాలతో సహా మిగిలిన సభ్యులందరూ ఈ రోజు ఎజెండా పూర్తిచేయటానికి సహకరించాలని కోరుతున్నాను.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Agenda పూర్తిచేసుకోవాలనే విషయంలో we are second to none to cooperate with the Chair. కుప్పం ఎపిసోడ్ విషయంలో మేము కాల్ ఎటన్షన్ మోషన్‌ను సెషన్ బిగినింగ్‌లోనే ఇచ్చాము. మీరు దయచేసి గమనించండి. ఈనాడు క్వశ్చన్ అవర్ తరువాత రెండు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, రెండు 304లు, రెండు కాల్ ఎటెన్షన్ మోషన్‌లు రావలసి ఉండగా ఏమేరకు వచ్చాయనేది దయచేసి గమనించండి. హౌస్ టైమ్‌ను ఎవరు అనవసరంగా వృధా చేస్తున్నారు? అనవసరమైన బిల్లులు, పనికిరాని బిల్లులు తెస్తున్నారు. ఎలక్షన్స్ పెట్టకుండా మాటిమాటికీ స్పెషల్ ఆఫీసర్స్ టర్మ్ ఎక్స్‌టెండ్ చేస్తూ ఒక బిల్లు. ఎందుకు ఆఫీసర్‌పై అంత ప్రేమ ఉన్నది? కాల్ ఎటన్షన్ బిగినింగ్ ఆఫ్ ది సెషన్‌లోనే ఇచ్చినప్పటికీ ఇది ఇంతవరకు ఎజెండాలో రాకపోతే మేమేమి చేయమంటారు? మీదృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి జరుగుతున్న విషయాలను తీసుకువచ్చే ఇటువంటి ఫోరమ్‌లోనే మాకు అవకాశం రాకపోతే మేము ఏమి చేయాలి?

మేడమ్ స్పీకర్: సభ్యులందరూ ఈ హౌస్‌లో స్పీకర్‌తో సహకరించి ఉన్నట్లయితే మనం పోస్ట్ చేసుకున్న స్టార్‌డ్ క్వశ్చన్స్, ఎస్.ఎన్.క్యూ.లు, 304 మరియు రూల్ 74 క్రింద ఇచ్చిన అంశాలన్నీ బి.ఎ.సి.లో మనం అనుకున్నట్లుగానే పూర్తిచేసి ఉండేవారము. 304లో మెయిన్ సిగ్నటరీ మాట్లాడిన తరవాత క్లారిఫికేషన్స్ కొరకు ఒక్కొక్క పార్టీనుండి ఒక్కొక్కరకు మాత్రమే ఇద్దామని మనం అనుకున్నాము. కాని ఎంతమంది సభలో మాట్లాడుతున్నారు? క్లారిఫికేషన్స్ అడుగుతున్నామని స్పీచెస్ ఇస్తున్నారు. మీరే చెప్పండి. ఒక్కొక్క 304పై ఎన్ని గంటలు మాట్లాడుతున్నాము? అటువంటప్పుడు కొన్ని డిస్కషన్‌కు రాకపోతే ఏమి చేయగలం? మీరందరూ సహకరించినట్లయితే ఎజెండాలో పెట్టుకున్నవి అనుకున్నట్లు పూర్తిచేయగలం? ఈరోజు చూస్తే ఇప్పటికే సమయం 9.15 నిమిషాలు అవుతుంది. కాని ఇప్పటివరకు క్వశ్చన్ అవర్ టేకప్ చేయలేదు. ఈవిధంగా చేస్తే ఎజెండాలో ఉన్న విషయాలన్నీ ఏవిధంగా పూర్తిచేయగలం?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఏ రోజు ఎజెండా ఆ రోజు పూర్తిచేయటానికి ప్రతి రోజు సాయంత్రం 9.00 గంటల వరకు కాకపోతే 11.00 వరకు కూర్చోవటానికి మా సంసిద్ధతను వ్యక్తంచేయటం జరిగింది. ఎంత త్వరగా ఎజెండా పూర్తిచేయగలిగితే అంత త్వరగా పూర్తిచేయటానికి మేము సహకరిస్తామని ఛైర్‌ను డైరెక్షన్ ఇవ్వమని కోరటం జరిగింది. మాకు ఈ విషయంలో ఏవిధమైన అభ్యంతరం లేదు. 9 రోజులు అసెంబ్లీ పెడితే చాలదు, మరో 4, 5 రోజులు పెంచమని కూడా కోరాము. సమావేశమయ్యే గంటలు పెంచమని కోరాము. ప్రభుత్వం చేసే నిర్వాహకాలు బయటపడిపోతాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అంగీకరించటానికి సిద్ధంగా లేదు. ప్రభుత్వం ఏదో ఒక విధంగా కాలహరణం చేసి ఇంపార్టెంట్ ఇష్యూస్, కాల్ ఎటెన్షన్ క్రింద ఇచ్చే చాలా ప్రాముఖ్యమైన ఇష్యూస్ ఈ హౌస్‌లో డిస్కషన్‌కు రాకుండా ఉండటానికి చేసే పద్ధతికి నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

( ఈసందర్భంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరూ సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ దేశంలో కొద్దిమంది విమానాలు హైజాక్ చేశారు. ఈ దేశంలోని ప్రముఖమైన నగరాలలో బాంబులుపెట్టి చాలామంది ప్రాణాలను బలిగొన్నారు. హైదరాబాద్ సిటీలో ఎ.సి.పి. కృష్ణ ప్రసాద్‌ను చంపేశారు. అదేవిధంగా నందరాజ్‌గౌడ్‌ను, బాలిరెడ్డి, పాపయ్యగౌడ్, దేవేందర్ వంటి అనేకమందిని చంపేయటమేకాకుండా ఈ హైదరాబాద్ సిటీని దోచుకుంటున్నారు. లోపాయకారీగా చేస్తున్న అనేక కార్యక్రమాలను మనం చూశాము. అమెరికాలో జరిగిన ఘోరాలకు కారణభూతమైన వారితో ఇక్కడివారికి లింక్ ఉందనే విషయం నిన్న, మొన్న మనం పేపర్లలో చూశాము. అసెంబ్లీ ఎదురుగా కూడా జేజేలు కొట్టుకుంటూ ఊరేగింపు చేయటం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డిలో బిన్ లాడెన్‌కు సంబంధించిన పోస్టర్స్ వేశారు, గోడల మీద వ్రాశారు. అటువంటి విషయాలను చర్చించవలసిన అవసరం ఉన్నది. కనీసం స్టేట్‌మెంట్ ఇవ్వటానికి కూడా ప్రభుత్వం ముందుకురావటంలేదు. ఈ దేశ రక్షణకు సంబంధించి, హైదరాబాద్ సిటీ రక్షణకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల రక్షణకు సంబంధించి ప్రభుత్వం చర్చిం చటానికి సిద్ధంగా లేనందున మేము మాపార్టీయొక్క నిరసనను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్‌గారు, మొదటినుండి మీరు చూస్తూనే ఉన్నారు. మొదటి రోజునాడు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో 22 వ తేదీ వరకు సమావేశాలు ఏవిధంగా నిర్వహించబడాలనేదానిపైన మీవద్ద చర్చ చేయటం జరిగింది. ఆ సందర్భంలోనే బి.ఎ.సి.నుండి వారు వాకౌట్‌చేశారు. ఎన్నడైనా స్పీకర్‌గారివద్ద జరిపిన మీటింగ్స్‌నుండి వాకౌట్ చేసిన సాంప్రదాయం లేదు. ఆవిధంగా మొదటినుండి వారు ఈవిధమైన మేకప్ చేసుకుని వచ్చారు. ఏదో ఒకవిధంగా ఏదో ఒకటి ఇష్యూ చేయాలని వస్తున్నారు. ఈరోజు మార్నింగ్ నుండి ఏదో ఒకటి వారు ప్రస్తావిస్తూనే వస్తున్నారు. ఈరోజు చిట్ట చివరి రోజు. ఇంకా చర్చకు రావలసిన అంశాలు చాలా ఉన్నాయి. ఈరోజు ఏమేమి డిస్కస్ చేయాలో రాత్రి సమావేశంలో కూడా అనుకున్నాము. ఆ

అంశాలే చర్చిద్దామని అనుకున్నాము. కాని ఇప్పుడు కుప్పం ప్రాజెక్ట్ అని, అదర్ యాక్టివిటీస్ అని తీసుకువస్తున్నారు. రూల్ నంబర్.74 క్రింద దానికి నోటీస్ ఇచ్చారు. టైమ్ లేని కారణంగా కుప్పం ప్రాజెక్ట్‌కు సంబంధించిన విషయం ఈ సమావేశాల్లో పోస్ట్ చేయకపోవటం జరిగింది. ఈరోజు టైమ్ పర్మిట్ చేస్తే దీనిపై చర్చించటానికి మాకెటువంటి అభ్యంతరం లేదు, డిస్కస్ చేయండి. మొదటినుండి అతి ప్రాధాన్యం కలిగిన అంశం కృషి బ్యాంక్ అంశం. ఇటువంటి అంశాలు ఈరోజు పోస్ట్ చేసి ఉన్నాయి. అవి చర్చించాలనేదే మా ఉద్దేశ్యం. ప్రజలలోకి చాలా క్లియర్‌కట్‌గా మెసేజ్ పోతుంది. అందువలనే కృషిబ్యాంక్ విషయం చర్చించాలని మేము అడుగుతున్నాము. మీరు కావాలనుకుంటే షార్ట్ నోటీస్ రూపంలోగాని, షార్ట్ డిబేట్ రూపంలోగాని దీనిని ఎలా చేయండి. We are prepared to answer anything. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. రాజశేఖరరెడ్డిగారికి, ఇంద్రసేనారెడ్డిగారికి అవకాశం ఇవ్వండి. మీరు టైమ్ కేటాయించండి. We are prepared to answer. ఉన్న టైమ్‌లో కొంత టైమ్ కేటాయించినట్లయితే మాకెటువంటి అభ్యంతరం లేదు.

ఉ. 9.20

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్రభుత్వం 22 వ తేదీ వరకే అని లక్ష్మణ రేఖ పెట్టింది. మేము కోనసీమ ఓక్విల్ భూకుంభకోణం గురించి ఇచ్చిన నోటీసు కూడా చర్చకు రాలేదు. ప్రభుత్వం అన్నిటి పైనా కప్పదాటు వైఖరి అవలంబిస్తూ ప్రతిపక్ష నాయకులను విమర్శించే చర్యను మేము నిరసిస్తున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడుః అధక్షా, ఇప్పటికే 47 నిమిషాలు వృధా చేయడం జరిరిగింది. టైమ్ వృధా చేయడమే కాకుండా మళ్లీ రాజకీయంగా వాకౌట్ చేయడం జరిగింది. గత మూడు రోజుల నుండి Government is very clear. వాళ్లు ఏ విషయం రెయిజ్ చేసినా మేము ఆన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతి రోజూ, ప్రతి నిమిషమూ చెబుతూ వచ్చాం. కృషి బ్యాంకు కావాలన్నా కుప్పం కావాలన్నా ఏ విషయమైనా సరే మేము రెడీగా ఉన్నాం .ఒకరికి కృషి బ్యాంక్ ఇంటరెస్ట్ . ఒకరికి కుప్పం ఇంటరెస్ట్ మరొకరికి మరొకటి ఇంటరెస్ట్.ఈ విధంగా ఒకరొకరికి ఒక ఇంటరెస్ట్. కాని వాళ్లలో వాళ్లకే సమన్వయం లేక తర్జనభర్జనలు పడుతున్నారు. ఏదీ ఫైనల్‌గా తేల్చుకోలేక సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇది సమంజసం కాదు.

మేడమ్ స్పీకర్ః అయితే రెగ్యులర్ అజేండా తీసుకుందాము. ముందుగా క్వశ్చన్ అవర్..... క్వశ్చన్ నెం.1372. మినిస్టర్ ఫార్ సోషల్ వెల్ఫేర్.....

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి (కమలాపురం) ః మేడమ్ స్పీకర్,...... ప్రజలు చూస్తున్నారు.......

మేడమ్ స్పీకర్ః మైసూరా రెడ్డి గారూ, దయచేసి కూర్చొండి. రెగ్యులర్ అజెండాలోకి వెళుతున్నాము. ప్లీజ్..... కూర్చోండి.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిఃఅధ్యక్షా, మేము వాకౌట్ చేసి బయటికి వెళ్లిపోయిన తరువాత దాని గురించి ఏమీ మాట్లాడకూడదని మీరు రూలింగ్ ఇచ్చారు. దానికి విరుద్ధంగా వాళ్లు మాట్లాడడానికి మీరు పర్మిషన్ ఇవ్వడం మంచిది కాదు. కావాలంటే మేము బయటకి వెళతాము. మీరూ మీరూ మాట్లాడుకోండి.

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డి గారూ, ఇప్పుడు మైకు మీకు ఇచ్చానా? వారికిచ్చానా? నౌ క్వశ్చన్ నెం.1372.... మినిస్టర్ ఫార్ సోషల్ వెల్ఫేర్....

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### బలహీన వర్గాల ఆవాస పాఠశాలలను ఆవాస క్రీడా పాఠశాలలుగా మార్పు

ప్రశ్న నెం.71 (1372 )

సర్వశ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) , శ్రీ నోముల నర్సింహయ్య గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన నైవాసిక పాఠశాలలో కనీసం ఒక దానిని క్రీడల పాఠశాలగా మారుస్తూ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల అడ్మిషన్లను నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన మాట నిజమేనా?

ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె.పుష్ప లీల):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, బలహీన వర్గాల రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు రాష్ట్రంలో ఎక్కడా విద్యార్థులను చేర్చుకోవడం లేదని తెలిసింది. ఆరవ తరగతి వరకే ఆ పాఠశాలల్లో చదువుకోడానికి నిర్దిష్టమైన ఆదేశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు. అది వాస్తవమేనా? అదేవిధంగా వ్యాయమ పాఠశాలలుగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను మార్చడానికి చర్యలు చేపడుతున్న విషయం కూడా నిజమేనా? వ్యాయామ పాఠశాలల్లో పని చేస్తున్న పి.ఇ.టి. తదితర ఉపాధ్యాయులనుకాంట్రాక్ట్ బేసిస్ మీద నియమించడం వల్లనూ వారికి సకాలంలో వేతనాలు జీతాలు చెల్లించక పోవడం వల్లనూ, అవి మూతపడిపోయే పరిస్థితి ఏర్పడిందన్న మాట నిజమేనా? జిల్లాకొక క్రీడా పాఠశాలను నెలకొల్పి అందులో ఎస్.సి.,

ఎస్.టి., బి.సి. లాంటి బలహీనవర్గాల విద్యార్థులకు ప్రవేశం కల్పించి వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది. కాబట్టి ఆ విధంగా జిల్లాకొక క్రీడా పాఠశాలను ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? అదవిధంగా సంక్షేమ హాస్టళ్లలోని ఆడపిల్లలకు సరియైన రక్షణ లేకపోవడం వల్లవారిపై అకృత్యాలు,దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయి. నా నియోజకవర్గంలోని వెంకటాపురం బాలికల హాస్టల్‌లో ఒక అమ్మాయిని ఎత్తుకుపోయి అత్యాచారం చేసి చంపివేసిన సంఘటన జరిగింది. కాబట్టి సంక్షేమ హాస్టళ్లలో ముఖ్యంగా బాలికల హాస్టళ్లలో రక్షణ ఏర్పాట్లను పటిష్టంగా అమలు జరుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె.పుష్పలీలః అధ్యక్షా, గౌ.సభ్యులు శ్రీ రాజయ్య గారు అడిగిన ప్రశ్నలకు మొన్ననే సమాధానం చెప్పడం జరిగింది. ఇక రెసిడెన్సియల్ స్కూల్స్‌ను స్పోర్ట్స్ స్కూల్స్‌గామారిస్తే ఇబ్బందులు వస్తాయన్నారు. ఆవిధంగా మార్చేటటువంటి ప్రతిపాదనకు సంబంధించిన నిర్ణయం ఏదీ ఇంకా తీసుకోవడం జరగ లేదు. ఇక వారి రెండవ ప్రశ్నకు సమాధానంగా రెసిడెన్సియల్ స్కూళ్లలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులను చేర్చుకోవడంలేదన్నారు. కాని అది వాస్తవం కాదు.ఈ 2001 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో2823 మంది విద్యార్థులను, రెండవ తరగతిలో 9815 మంది విద్యార్థులను, మూడవ తరగతిలో 31,564 మంది విద్యార్థులను,4వ తరగతిలో 28,914మంది విద్యార్థులను,ఐదవ తరగతిలో31,200 మంది మంది విద్యార్థులను చేర్చుకోవడం జరిగింది. ఆ విధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మొత్తంఒక లక్షా 4326 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరిగింది. వారు ఇంకా కొన్ని ఇతర ప్రశ్నలు కూడా అడిగారు. వాటిని వేరే రూపంలో అడిగినట్లైతే సమాధానం చెప్పడం జరుగుతుందని తెలియజేయడమైనది.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : అధ్యక్షా, మంత్రి గారు ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదంటూనే ఎంతమంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించారో వివరంగా చెప్పడం జరిగింది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి 1991 లో మూడు ప్రాంతాలలోని మూడు జిల్లాలలో క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. సామర్థ్యమే ప్రాతిపదికగా భావించి ఆక్రీడల పాఠశాలలలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని ఆనాడు నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని ఈనాడు అందుకు విరుద్ధంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సంబంధించిన గురుకుల పాఠశాలలనే క్రీడా పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించడం వల్ల అది క్రీడాభివృద్ధికి ఏవిధంగా దోహదపడుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఉన్న గురుకుల పాఠశాలలను క్రీడా పాఠశాలలుగా మార్చడమన్నది గతంలో తీసుకున్న ఎక్స్‌పర్ట్స్ నిర్ణయానికి విరుద్ధం కాదా అని అడుగుతున్నాను. ఇది క్రీడా రంగాన్ని మోసం చేయడమే కాదా అని ప్రశ్నిస్తున్నాను. కాబట్టి క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే మూడు ప్రాంతలలోనూ మూడు క్రీడా పాఠశాలలను ప్రారంభిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి కె.పుష్పలీలః అధ్యక్షా, గౌ.సభ్యురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి గారు ప్రశ్నించినట్లుగా బలహీనవర్గాలకు చెందిన రెసిడెన్సియల్ స్కూళ్లను క్రీడా పాఠశాలలుగా మార్పు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను.17-1-2000 నాడు శాప్ వారు క్రీడారంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడానికి గాను పది శాతం గురుకుల పాఠశాలను క్రీడా పాఠశాలలుగా మార్చడానికి ప్రతిపాదిస్తున్నట్లు ఆ ప్రతిపాదనకు మా శాఖ యొక్క అభిప్రాయం కోసం అడుగుతూ ఒక లేఖ వ్రాయడం జరిగింది. అయితే అ లేఖపై మేము ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.దాని కోసం వివిధ వర్గాలకు చెందిన ప్రముఖుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ 9.30

MADAM SPEAKER: It is 9.30 a.m.  From now onwards, single supplementaries.

## రాష్ట్రంలో మసీదుల నిర్వహణ

ప్రశ్న నెం 72(2642)

SARVASRI D.NAGENDER, Y.S.RAJASEKHARA REDDY, P.LAKSHMAIAH (Jangoan) AND YOUNIS SULTAN (Khammam) -- Will the Minister for Municipal Administration and Wakf Board be pleased to state:

a) whether it is a fact that the maintenance of Masjids in the state are being up by the Minority Welfare Department.

b) whether it is also a fact that the Mecca Masjid at Charminar and Royal Masjid at Public Gardens in the city are being maintained by Minority Welfare Department; and

c) if so, the amount sanctioned and works taken up under maintenance?

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION, URBAN DEVELOPMENT AND MINORITIES WELFARE: (SRI N.Md.FAROOQ )**

a) No Sir.
b) Yes, Sir and
c) Rs.69.40 lakhs (Statement placed on the Table of the House.)(Annexure -1)

శ్రీ డి. నాగేందర్ః మేడమ్ స్పీకర్, మేము వేసిన ప్రశ్నను మంత్రిగారు మరొకసారి చదువుకోవలసిన అవసరం వుంది. ఎందుకు చెబుతున్నానంటే for the first question whether it is a fact that the maintenance of the Masjids in the State is being taken up by the Minority Welfare Department, దానికి వారు ఏమి ఆన్సర్ చేశారంటే 'నో' అని చెప్పారు. రెండవ క్వశ్చన్ ఏమంటే whether it is also a fact that the Mecca Masjid at Charminar and Royal Masjid at Public Gardens in the city are being maintained by Minority Welfare Departrment. దీనికి ఆన్సర్ చెబుతూ'ఎస్' అన్నారు. రాష్ట్రంలో వున్న మసీదుల నిర్వహణను మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ చేపడుతోందా అంటే లేదు అని అంటారు, మరొకసారి అవునంటారు, ఆన్సర్ ఎంత కాంట్రాడిక్టరీగా వుందో చూడండి.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ః రాష్ట్రంలో వుండే మసీదుల నిర్వహణ మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ చేపడుతోందా అంటే లేదని మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పాను, రెండవది సిటీకి సంబంధించి అడిగారు, దానికి ఎస్ అని చెప్పాను.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, మక్కా మసీదు గాని, రాయల్ మాస్క్యూకు సంబంధించి గాని సుమారు రూ.69 లక్షలు వారు ఖర్చు పెట్టారనే విషయం ఇచ్చినటువంటి స్టేట్‌మెంటు ద్వారా తెలుస్తున్నది. నేను చెప్పేదేమంటే, రాయల్ మాస్క్యూలోగాని, అదేవిధంగా చార్మినార్‌లో వున్న మక్కా మసీదులో గాని కాంట్రాక్టర్ సబ్‌స్టాండర్డ్ మెటీరియల్ యూజ్ చేసినట్లు వార్తా పత్రికలలో రావడం జరిగింది. ఇవన్నీ హోలీ ప్లేసెస్, హోలీ ప్లేసెస్‌లో కూడా డబ్బు దుర్వినియోగం చేయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో ఈవిషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ మధ్య కాలంలో జరిగిన రంజాన్ పండగ టైములో ముఖ్యమంత్రిగారు కొన్ని మసీదులకు డబ్బులు ఇవ్వడం జరిగింది. మా నియోజకవర్గంలోని సయ్యద్‌నగర్‌లో గల బిలాల్ మాస్క్యూకు సంబంధించి మెయిన్‌టెనెన్స్ చేయమని కోరుతూ ప్రభుత్వానికి మేము రిక్వెస్ట్ పంపించాం . బాదేపా ఫస్ట్‌ల్యాన్సర్ దర్గాకు సంబంధించిన పనుల

విషయంలో అక్కడ వున్నవాళ్లు ప్రభుత్వం వద్దకు డబ్బుల కొరకు తిరిగి తిరిగి చివరికి వాళ్లే సొంతంగా చేసుకున్నారు. డిపార్టుమెంటు వాళ్లు ఏమన్నారంటే, మీరు చేసుకోండి, తర్వాత డబ్బులు ఇస్తామన్నారు, ఆ డబ్బుల కోసం ఇప్పటికీ తిరుగుతున్నారు, అవి ఇచ్చే ఆలోచన ఏమైనా వుందా? రెడ్‌హిల్స్‌లో రైల్వే ట్రాక్ ప్రక్కన వున్న మసీదు మొన్న కురిసిన వర్షాల వల్ల నీటితో నిండిపోయింది. ఆవిషయం మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది. అలాంటి మసీదులను మెయిన్‌టెయిన్ చేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః గౌరవ సభ్యులు నాగేందర్‌గారు మాట్లాడుతూ, రాయల్ మాస్క్యూ, అదేవిధంగా మక్కా మసీదుల ప్రభుత్వం ఇచ్చిన రూ.69.40లక్షలతో చేపట్టిన పనుల విషయంలో కాంట్రాక్టర్ సబ్‌స్టాండర్డ్ మెటీయల్ వాడారని చెప్పారు. అలాంటిదేమీ జరుగలేదు. స్థానిక శాసనసభ్యులు ఓవైసీ గారితో చర్చించి వారి ద్వారానే చేయడం జరిగింది. అదేవిధంగా బిలాల్ మసీదు, ఫస్ట్‌లాన్సర్ మసీదు, రెడ్‌హిల్స్ లోని మసీదులను మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటు మెయిన్‌టెయిన్ చేయడం లేదు. వాళ్లకు కావాలంటే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరుగుతుంది. దేశంలో ఎక్కడా చేయని విధంగా, రాష్ట్రంలో ఎప్పుడూ చేయని విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా వున్న దాదాపు 5887 మసీదులకుగాను రూ.16.34కోట్లు ఇచ్చిన సంగతిని గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. మరమ్మత్తులు చేయవలసిన మసీదులు వారి దృష్టిలో వుంటే తప్పకుండా చేయడం జరగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar) : I would like to know from the Hon'ble Minister as to whether Rs.45 lakhs have to be spent. If so, would the Hon'ble Minister be kind enough to utilise the amount for laying of new carpets inside the Mecca Masjid because Ramzan festival is to going to commence in a month's time. Madam Speaker, there is also severe shortage of water to do ablution or vaju in Mecca Masjid. Also there are no proper ablution centres and proper toilets in Mecca Masjid. Madam Speaker, injustice is being done to the employees of Mecca Masjid and Royal Mosque. The employees are not being given Government scales. But they are being paid on consolidated basis. Also there is no proper lighting in Mecca Masjid and Royal Mosque. As the renovation works are being done to Charminar, there is every need for the renovation works to be done to Mecca Masjid also. It is a heritage and it has to be protected. Some bushes are coming up on the minarets. I request the Hon'ble Minister to visit the Masjid alongwith the Hon'ble Minister for Roads and Buildings.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ ః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు మక్కా మసీదు, ఇతర మసీదుల గురించి చెప్పారు. రూ.69లక్షలు కాకుండా అదనంగా శామియానాలు, జానామాజ్‌లకు కోసం రూ.50లక్షలు ఖర్చు పెట్టాం , ఇంకా పది లక్షల రూపాయలు నాదగ్గర వున్నాయి, అవసరమైన చోట కావాలని అడ్వయిజ్ చేస్తే అక్కడ వాటిని ఖర్చు చేయడం జరుగుతుంది. ఎంప్లాయిస్ గురించి చెప్పారు, ఆ విషయం గవర్నమెంటు పరిశీలనలో వుంది.

SRI YOUNIS SULTAN: Madam Speaker, my colleague has just now pointed out about the disparity in the salaries being paid to the employees working in the Mecca Masjid and Royal Mosque. When the Minority Welfare Department has taken over these Mosques, salaries should be paid on par with the Government employees. But an amount of Rs.1,700/-per month is being paid to them as salary. Even the mosque in the Secretariat is in a dilapidated condition. The Government is responsible for this.

## "జనని" అనే కొత్త పథకాన్ని ప్రారంభించుట

ప్ర. నెం .73 (3310)

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) , శ్రీ కె .కోటేశ్వరరావు (మధిర) గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళ, శిశు ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడానికి, శిశు మరణాలను తగ్గించాలనే ఉద్దేశ్యంతో 'జనని'(తల్లి) అనే కొత్త పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి(డా. ఎస్.అరుణ)**

అ) అవునండీ
ఆ) మాత, శిశు ఆరోగ్యం, భద్రత సర్వీసులను సార్వజనీకం చేయాలనేదే 'జనని' పథకం ఉద్దేశ్యం . గ్రామాలలో ఎ.ఎన్.ఎం .లు అందించే సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం ద్వారా మాత, శిశు భద్రత సర్వీసుల వర్తింపును విస్తరింపజేసి, మెరుగైన సేవలను అందివ్వాలనేదే ఈ పథకం యొక్క నిర్దిష్ట లక్ష్యం .

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డిః అధ్యక్షా, మహిళా జన్మభూమి సందర్భంగా శిశు మరణాలను తగ్గించేందుకు గ్రామీణ ప్రాంతాలలో ఈ జనని పథకాన్ని ప్రవేశపెట్టామని మంత్రిగారు చెప్పారు. దీని గురించి ఎంత ఎమౌంటును ఇప్పటి వరకు ఖర్చు పెట్టారు? ఎంతమందికి మీరు ఇవ్వడం జరిగింది? అదేవిధంగా ఇవ్వవలసిన కేసులు ఇంకా ఎన్ని వున్నాయి? ఈరోజు ప్రతి కమ్యూనిటీ హాస్పిటల్‌లో శిశు మరణాలను నిరోధించేందుకు పెడియాట్రీషియన్స్‌ను నియమించారా? అర్హత గల వారిని ఐడెంటిఫై చేసేందుకు తయారుచేసే లిస్ట్ విషయంలో విఏఓ, హెల్త్ అసిస్టెంట్, సర్పంచు తదితరులు ఎంతోమంది సంతకాలు చేయాలంటున్నారు. ఇంతమంది సంతకాలు చేయాలంటే లిస్ట్ ప్రిపరేషన్‌లో ఆలస్యం జరుగుతుంది. ప్రెగ్నెంటుగా వున్న సమయంలో మహిళకు ఇవ్వవలసిన డబ్బు డెలివరీ అయిన సంవత్సరానికి కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోంది. కావున దీన్ని సింప్లిఫై చేసి టైముకు డబ్బులు అందించే చర్యలు తీసుకుంటారా? ఈ పథకానికి సంబంధించి చాలా అవకతవకలు జరుగుతున్నాయని చాలా సందర్భాలలో చాలామంది చెప్పడం జరిగింది. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? వచ్చుంటే ఎంతమంది అధికారుల మీద చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా. ఎస్.అరుణః మేడమ్ స్పీకర్, విజన్-2020 లక్ష్యం ప్రతి కుటుంబానికి మౌళిక అవసరాలు, మంచి నాణ్యత గల జీవితం అందించడం కోసం, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం కోసమని, చిన్న కుటుంబం చింతలేని కుటుంబంగా వుండాలని కోరుకుంటున్నాం . దీంట్లో భాగంగా శిశు సంక్షేమం, హై క్వాలిటీ హెల్త్ కేర్ ఇవ్వడం కోసం జనని కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ఈ మదర్ అండ్ ఛైల్డ్ కేర్ తీసుకున్నట్లయితే ఉన్నత కుటుంబాలు, పట్టణ ప్రాంతాలలో వుండే కుటుంబాలు, చదువుకున్న కుటుంబాల వారు ఫ్యామిలీ ప్లానింగుకు ముందుకు వస్తున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలో వుండే మహిళలు, పేదరికంలో వుండే మహిళలు ఫ్యామిలీ ప్లానింగుకు ముందుకు రాని పరిస్థితి కనబడుతోంది.
ఉ. 9.40

అధ్యక్షా, రాష్ట్రంలో చాలా వరకు శిశు మరణాలు, మెటర్నల్ మోర్టాలిటీ చాలా వరకు తగ్గించాము. దానిని ఇంకొంచెం ముందుకు తీసుకువెళ్లవలసిన బాధ్యత మన మీద ఉంది. ఈ రోజు వెయ్యి మంది జననాలకు 66 మంది చనిపోతున్నారు. అలాగే వెయ్యిమంది జననాలకు ముగ్గురు లేక నలుగురు తల్లులు చనిపోతున్నారు. దానిని కంట్రోల్ చేయాలంటే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలకు ఒక సిస్టమ్ అవసరమని అలా చేస్తేనే పేద మహిళలు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ముందుకు వస్తారని ఈ జనని

కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ జనని కార్యక్రమం గ్రామీణ లెవెల్‌లో ఉంటుంది. ఐదారుగురు మెంబర్సు కోఆర్డినేషన్‌తో జరుగుతుంది. దీనిలో గ్రామ సర్పంచ్, ఎఎన్ఎమ్, అంగన్‌వాడీ వర్కర్, ఒక యూత్, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో ఒక మెంబర్ కలిసి ఒక ప్రణాళికను తయారు చేస్తారు. వీరందరూ కూర్చుని మైక్రో ప్లానింగ్ ఎలా చేస్తారని చూస్తారు. యాంటినేటల్ మదర్స్ ఎంతమంది వాక్సినేషన్ చేయించుకున్నారు? ఎంతమంది హాస్పిటల్‌లో డెలివరీ అవుతున్నారు? ఎంతమంది పోస్ట్‌నేటల్‌గా జాగ్రత్తలు తీసుకుంటున్నారు? బేబి బేబికి మధ్యలో ఉండే తేడాను ఎంతవరకు తీసుకుంటున్నారు? వీరందరిని కో ఆర్డినేషన్ చేసుకొని ఒక పద్ధతిలో వెళితే మెటర్నల్ మోర్టాలిటీ, ఫీటల్ మోర్టాలిటీ తగ్గించి విజన్ 2020కి మనం వేసుకున్న 15శాతం ఫీటల్ మోర్టాలిటీ, 1 శాతం మెటర్నల్ మెర్టాలిటీని తగ్గించి ఆ టార్గెట్‌ను అచీవ్ చేయడానికి మరింత సమర్థవంతంగా చేయాలని చూస్తున్నాము. దీనికి ఆల్‌రెడీ గ్రూప్స్ అన్ని ఫార్మ్ చేయ డానికి స్టార్ట్ చేశాము. ఫార్మ్ అవుతూ ఉంది. వీరికి కనుక ఆథరైజేషన్ ఇస్తే ఇబ్బంది అవుతుంది. దే విల్ మోనిటర్, హౌ మెనీ పీపుల్ ఆర్ గోయింగ్? దీనిలో అవకతవకలుండవు.

## గుంటూరు జిల్లాలో ''ఎయిడ్స్''

ప్రశ్న నెం . 74 (2787Q )

DR.G.UMA (Tenali) -- Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that AIDS is in rampant in Guntur District?
b) If so, the steps taken in this regard.

DR. S.ARUNA

a) No Madam, it is moderately high. The incidence of HIV/AIDS in Guntur District is 3.5% during the year 2000 as against the state average of 2%.

b) A.P.State AIDS Control Society has taken many steps in Guntur District like targeted intervention by NGOs, Blood Safety, Opening STD clinics, Organisation of Voluntary Counselling and Testing Centres and producing appropriate IEC materials. It is expected that the spread of HIV/AIDS will come down in Guntur District due to the above prevention steps.

డా.జి.ఉమః అధ్యక్షా, రాష్ట్ర అభివృద్ధికిగాని ఆర్థిక వ్యవస్థకు కూడా ఎయిడ్స్ వ్యాధి అడ్డుగోడగా నిలిచే ప్రమాదం ఉంది. హెచ్ఐవి వ్యాప్తిని పర్యవేక్షించడానికి నిఘా ఒక ముఖ్యమైన సాధనం . బ్లడ్ బ్యాంక్స్‌లో మానిటర్ చేస్తున్న విధానాలు ఏమిటి? ఎలీసా కిట్ ఏరియా హాస్పిటల్ అయిన తెనాలిలో లేకపోవడం వల్ల వాటి శాంపిల్స్‌ను గుంటూరు హాస్పిటల్స్‌కు పంపవలసిన పరిస్థితి ఉంది. ఏరియా హాస్పిటల్స్‌లో, పి హెచ్‌సి సెంటర్స్‌లో కూడా ఈ కిట్‌ను ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? ఎయిడ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు జిల్లాలో ఎన్ని ఎన్‌జిఒ అసోసియేషన్సును ఎంపిక చేయడం జరిగింది? ఫ్రీ సెంటర్సును ఒక్కొక్క డిస్ట్రిక్టు ఎన్ని కేటాయించడం జరిగింది? ఎయిడ్స్ కౌన్సిలింగ్ ఆ కుటుంబ సభ్యులకు ఎంతో అవసరం . అటువంటి సెంటర్సును ఏర్పాటుచేయాలనే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా? గౌరవ మంత్రిగారు తెలియచేయ వలసిందిగా కోరుతున్నాను.

డా.స్.అరుణః మేడమ్, ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయడంలో ఆంధ్ర రాష్ట్రం చాలావరకు శ్రద్ధ తీసుకుంటుంది. 1998లో ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టును ఏర్పరచుకొని చాలా వరకు కంట్రోల్ చేయగలుగుతున్నాము. ప్రతి డిస్ట్రిక్ట్‌లో లెప్రసీ ఆఫీసర్‌ను లైజన్ ఆఫీసర్‌గా పెట్టుకోవడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో 116మంది ఎన్‌జిఒస్ ఇప్పుడు వర్క్ చేస్తున్నారు. ప్రతి ఒక్క జిల్లాకు ఫ్రీ

కౌన్సిలింగ్ చేస్తూ సెంటర్సు స్టార్ట్ చేశాము. ఇప్పటి వరకు మన రాష్ట్రంలో 365మంది ఫ్రీ టెస్టింగుకు రావడం జరిగింది. అందులో 132 మందికి పాజిటివ్‌గా గుర్తించడం జరిగింది. ఏ రాష్ట్రంలో కూడా ఫ్రీ టెస్టింగ్, కౌన్సిలింగ్ సెంటర్సు జరగలేదు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈ సెంటర్సును, కౌన్సిలింగ్ సెంటర్సును పెట్టాము. Anybody can approach the Centre and have a counselling there. ఫ్యామిలీ అవేర్‌నెస్‌కు ఎస్‌టిడి క్లినిక్స్ పెట్టాము. రాష్ట్రం మొత్తం ఉన్న వాటికి అన్ని ఫెసిలిటీస్ ఇవ్వడం జరిగింది. ఎస్‌టిడి కోసం ఫ్యామిలీ అవేర్‌నెస్ క్యాంప్స్ పెట్టాము. రాష్ట్రం మొత్తంలో జూలై రెండవ వారంలో అవేర్‌నెస్ క్యాంప్స్ జరుగుతూ ఉంటాయి. కేర్ అండ్ సపోర్టు సెంటర్సు నాలుగు స్టార్టు చేశాము. తిరుపతి, విశాఖపట్టణం,ఈస్ట్ గోదావరి, హైదరాబాదులలో చేశాము. పేషెంట్సుకు, అందరికీ కేర్ అండ్ సపోర్టు ఇవ్వబడుతుంది. ప్రతి జిల్లాకు రు.50వేలు ఐఇసికి ఇచ్చాము. ప్రతి జన్మభూమిలో గ్రామాలలో ఎయిడ్స్ గురించి అవేర్‌నెస్ క్రియేట్ చేస్తున్నాము. గుంటూరుతోపాటు ఏడు జిల్లాలకు మైక్రో ప్లానింగ్, ఎయిడ్సును కంట్రోల్ చేయాలని , ఎక్కువగా ఉన్న జిల్లాలకు రు.20లక్షలు చొప్పున డబ్బులు ఇవ్వడం జరిగింది. ప్రతి హాస్పిటల్‌లో మదర్ నుంచి చైల్డ్‌కు రాకుండా ఉండడానికి డ్రగ్స్ ఇస్తున్నాము. ఈ విధంగా గుంటూరులో బ్లడ్ బ్యాంక్స్ నడుపుతున్నాము. గుంటూరులో ప్రత్యేకంగా కేర్ అండ్ సపోర్టు సెంటర్సును స్టార్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ విధంగా అన్ని రకాలుగా ఎయిడ్సును కంట్రోల్ చేయడానికి శ్రద్ధ తీసుకుంటున్నాము.

డా.జి.ఉమః ఎలీసా కిట్ ఏరియా హాస్పిటల్స్‌లో, పిహెచ్‌సి సెంటర్సులో ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారని అడిగాము.

డా.ఎస్.అరుణః ప్రతి ఒక హాస్పిటల్‌లో ఎలీసా కిట్ ఇవ్వాలంటే కష్టం . డిస్ట్రిక్ట్‌కి ఒక సెంటర్ ఇచ్చాము. తెనాలిలో ఉన్న హాస్పిటల్‌లో అవైలబుల్ అవుతున్నాయి.

## ఎస్.సి., బి.సి. కార్పొరేషన్‌ల విలీనం

ప్రశ్న నెం . 75 (733)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) --గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ఎస్‌సి, బిసి కార్పోరేషన్లు అట్టి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఒకే శాఖ నియంత్రణ క్రిందకు తీసుకురావడానికి ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి?
ఆ. అయితే, ఈ కార్పోరేషన్ల పని తీరును మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి?

**ముఖ్యమంత్రిగారి తరపునఆర్థిక శాఖామంత్రి(శ్రీ వై.రామకృష్ణుడు) :**

అ.ఎస్‌సి, బిసి కార్పోరేషన్లు అటి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఒకే శాఖ నియంత్రణ క్రిందకు తీసుకొని రావడానికి ప్రస్తుతం ఎటువంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదు.
ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః  మొదటి ప్రశ్నకు సమాధానంగా ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు.  అది ముఖ్యమంత్రిగారు ఆమోదించారు.  ప్రతి కార్పోరేషన్ విడివిడిగా ఉండడం వల్ల బాగా కాన్‌సంట్రేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఏజన్సీలలో ఉన్న ఎస్‌సి కార్పోరేషన్, బిసి కార్పోరేషన్, డిఆర్‌డిఎ, హౌసింగ్, మైనారిటీ సంక్షేమం వంటి వాటిలో ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించేందుకు ఏ విధంగా మార్గదర్శక సూత్రాలను అవలంబిస్తున్నారు? రెండవది, సరైన లబ్ధిదారులను గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడం, కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిన మాట నిజమా, కాదా?  మూడవది ప్రభుత్వ సంక్షేమ పథకాలను చాలా వాటిని తెలుగుదేశం ప్రభుత్వం అమలుపరిచింది. వాటిలో బిసి కార్పోరేషన్ ఆదరణ, డిఆర్‌డిఎ-దీపం, సాంఘిక సంక్షేమ శాఖ – ముందడుగు, షెడ్యూల్డ్ తెగల కోసం చైతన్యం వంటి పథకాలన్నీ సక్రమంగా అమలు జరగడం కోసం వాటిని సరైన విధంగా నిర్వహించడం కోసం ఐఎఎస్ స్థాయి అధికారులను నియమించుటలో ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

ఉ.9.50

శ్రీ వై. రామకృష్ణుడు ః గౌరవసభ్యులు అడిగిన మూడు ప్రశ్నలు దీనికి సంబంధం లేనటువంటివి .

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ః ఎస్‌సి, బిసి, కార్పొరేషన్లు మీకు అప్లయి కాకుంటె ఎట్టా? ....

శ్రీ వై. రామకృష్ణుడు ః పాలసి గురించి అడుగుతూ, ఏమి చేస్తున్నారని అడుగుతున్నారు . దీనికి పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, ఎస్‌సి, బిసి కార్పొరేషన్స్ క్లబ్ చేస్తున్నారాయని అడిగారు . ఒకే రూఫ్ కింద తెచ్చారాయని అడిగారు . లేదని చెప్పాము . లబ్ధిదారులను ఐడెంటిఫై చేస్తారా, ఏవిధమైన సంక్షేమ పథకాలు చేస్తారో సంబంధిత మంత్రిగారు క్లియర్‌గా చెప్పుతారు . ఒకటి మాత్రం నిజం – ముఖ్యంగా, ఎస్‌సి, బిసి . కార్పొరేషన్స్‌ను సెపరేట్‌గా ఉంచుతాము . సెపరేట్‌గా వుంచుతే స్ట్రెంతెన్ చేయడానికి అవకాశం వుంటుంది . ఈ రెండు శాఖలు కూడా సంక్షేమానికి సంబంధించిన శాఖలు . వీటిని స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం వుంది . ఎస్‌సివారికి, బిసి వారికి, మైనారిటిస్‌కు , వుమెన్ వెల్‌ఫేర్‌గాని, ట్రైబల్స్‌గాని, సంక్షేమ పథకాలు వున్నాయి . వాటిని స్ట్రెంతెన్ చేసి, ఇంకా మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది . ఈ విషయాలకు సంబంధించి వారు విడిగా ప్రశ్న వేస్తే సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పుతారు .

MADAM SPEAKER: The Members reuested for postponement of Question No.76 ( 2786 - A). But today being the last day of the Session, the question is deemed to have been answered.

## చింతల దేవి, పశుగణ పరిశోధనా కేంద్రం

ప్రశ్న నెం .76 ( 2786A)

SARVASRI V.VENUGOPALA REDDY (Kavali) , K. VIJAYA RAMI REDDY (Udayagiri) AND D.V.BALAVARDHANA RAO (Gannavaram) -- Will the Minister for Agriculture and Horticulture be plesed to stated:

a) whether it is a fact that Livestock Research Station, Chintaladevi established in 1918 is not having sufficient funds;
b) whether it is also a fact that there are many vacancies includingscientist posts;
c) the extent of land available under this farm; whether it isbeing cultivated; and
d) whether it is a fact that this famous farm station at Chintaladevi is being shifted to Guntur district?

MINISTER FOR AGRICULTURE & CO-OPERATION (SRI VADDE SOBHANADREESWARA RAO):

a) No Madam.
b) No Madam, the farm is closed and does not arise.
c) No Madam, the farm is closed and does not arise.
d) No Madam.

## సైదాబాద్‌లో దేవాలయ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం . 77( 2897)

సర్వశ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి, ఆర్ . రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) , ఎం . ఏ . మేమ (నగరం) , ఎం . ఎస్ . పార్థసారథి (కదిరి) గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) సైదాబాదులో 16-1-490, 491 మునిసిపలు నెంబరు గల పురాతన హనుమాన్ దేవాలయంకు చెందిన 3000 గజాల భూమి నకిలి డాక్యుమెంట్లను సమర్పించడం ద్వారా ఆక్రమణ క్రింద వున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకు సంబంధించి తీసుకొన్న చర్య ఏమిటి?

**దేవాదాయశాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు )**

అ) అండ్ ఆ) ఈ దేవాలయానికి 2719-2 చదరపు గజాల స్వంత భూమి వుంది . రోడ్‌ను వెడల్పుచేసే సమయంలో హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను దేవాలయ భూమిని సేకరించినవ తర్వాత 2000 చదంపు గజాల భూమి మాత్రమే మిగిలి వుంది . పై 2000 చదరపు గజాల భూమికి సంబంధించి వివాదం వుంది . దీనిని 1987, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూమత సంస్థల చట్టం ( 1987లో 30వ చట్టం )లోని 89వ విభాగం క్రింద రాజీ ద్వారా పరిష్కరించడం అయింది . ఈరాజీని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ధారించింది . అట్టి రాజీ ప్రకారం, దేవాలయం 1000 చదరపు గజాల స్వంతభూమి మాత్రమే కలిగి వుంది .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : పూజారులు ఇద్దరు ఏ రకంగా కాజేస్తున్నారు అనడానికి ఇది చక్కటి నిదర్శనం . నా నియోజకవర్గరలో - సైదాబాదులో ఈ టెంపుల్‌కు 3000 గజాలు వుందని మంత్రిగారు చెపుతున్నారు . రోడ్డు వైడెనింగు చేస్తే ఇంత వుంద చెపుతున్నారు . మునిసిపాలిటివారు ఇంతవరకు ఒక్క గజం కూడా తీసుకోలేదు . ఈ రకంగా సమాధానం ఎందుకు వుంది? ఒకవేళ వున్నట్లయితే,ఇప్పుడే వెళ్లి ఇన్‌స్పెక్షన్ చేద్దాము . మీరు వచ్చినప్పుడు ఇన్‌స్పెక్షన్ చేశారు . అన్ని గజాలు చెప్పడం అవాస్తమని చెపుతున్నాను . ఈరకంగా అందులో వున్నవారిని పూజారిగా ఎందుకు వుంచారు? టెంపులు నా స్వంతమని కోర్టులో స్టేట్‌మెంటు ఇచ్చారు . కోర్టులో వ్యతిరేకంగా వచ్చేసరికి 20 సంవత్సరాలు ఇది టెంపుల్ కాదు, మఠం అని వేశారు . కింది కోర్టు కొట్టివేసింది . ఈరకంగా తప్పడు స్టేట్‌మెంటు ఇస్తున్నారు . టెంపుల్ కి సంబంధించి కింది కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది . ఆ తరువాత కింది కోర్టు జడ్జిమెంటును హైకోర్టు ని కన్‌ఫర్మ్ చేసింది . ఈలోపల ఈరకంగా కాదని కాంప్రొమైజ్‌కు వచ్చి అక్కడ బస్తీవారిని ఇన్‌వాల్వు చేసి వెయ్యి గజాలు ఇస్తున్నామన్నారు . ముందు 3000 గజాలు వుంది . ఎంసిహెచ్ దాంట్లో వెయ్యి గజాలు ఏరకంగా ఇస్తారు . 1989లో కాంప్రమైజ్ అయిన తరువాత కూడా హైకోర్టులో దీనికి వ్యతిరేకంగా జడ్జిమెంటు వచ్చిన విషయం వాస్తవమా కాదా?

ఒకసారి జడ్జిమెంటు వ్యతిరేకంగా వచ్చిన తరువాత, మళ్లీ దీన్ని ఇంప్లిమెంటు చేసే హక్కులు వారికి ఉన్నాయా? కాంప్రమైజ్ చేసుకోవడానికి హక్కులు కల్పిస్తున్నారు. అంతవరకు ఏరకమైన ఆధారంగాని, హక్కుగాని లేదు. కాబట్టి, దీనిని టెంపుల్‌గా భావించాలని, వెంటనే – మొన్న విజిట్ చేసినప్పుడు కూడా ఏరకంగా గొడవ జరిగిందో మీరు చూశారు. కాబట్టి, మీరు దానిని కాపాడడానికి , మీ దగ్గర వున్న రికార్డ్స్ ద్వారా రెక్టిఫై చేయడానికి వెంటనే ఏమిచర్యలు తీసుకుంటున్నారో. మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అక్కడవున్న గురుప్రసాద్ అనే వ్యక్తి రిటైర్డ్ గవర్నమెంటు సర్వెంటు. అక్కడ వున్నవారు మాకు కావాలని, మఠం వద్దు అని ఆర్గ్యు చేస్తున్నారు. వారు ఫైనాన్సు, దూరదర్శన్ మిగతా ప్లేసెస్‌లో పని చేస్తున్న గవర్నమెంటు సర్వెంట్సు పూజారులుగా వున్నారు, వారికి లాండును దారాదత్తం చేస్తామంటె ఎలా? కోట్ల రూపాయల ప్రాపర్టీ – ఇంతకంటె అరాచకం ఏమి వుంటుంది. లోకల్‌గా వున్న పబ్లిక్‌ను ఇన్‌వాల్వు చేయడం లేదు. వారిని కాన్ఫిడెన్సులోకి తీసుకోవడం లేదు. టెంపుల్ కమిటి వేయడంలేదు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు భూమిని అమ్ముకుంటున్నారు. ఆ భూమిని కాపాడాలి. కాపాడడానికి ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి? ఒకవేళ క్లారిటి రాకుంటె, నన్ను మిటింగులో పిలువండి, అన్ని పేపర్లు తీసుకుని వస్తాను. మిమ్మల్ని కన్‌విన్సు చేస్తాను. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ టెంపుల్ భూమిని వారికి ఇవ్వడానికి వీలు లేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు : మేడమ్ స్పీకర్, వారు 3000 గజాలు అన్నారు. నేను చెప్పింది, 2,719 గజాలు. అంటే 200 గజాలు చిల్లర తేడా వుంది. హైదరాబాదు సిటిలో 16 మండలాలు వున్నాయి. ఈ 16 మండలాలలో నిన్నగాక మొన్న అంటె, 11వ తారీఖున రెండు మండలాలలో దేవాలయాల ఆస్తులను, బౌండరిస్‌తో సహా చూసి, 12 రోజులు అయింది. అప్పుడు దీనిని కూడా దర్శించడం జరిగింది. మేము అక్కడికి వచ్చిన మీ బిజెపి పార్టీ తరఫున వచ్చినవారికి చెప్పడం జరిగింది. ఇది అంతా మనదే కళ్యాణమండపం కడతామని కూడా అందరు సలహా ఇచ్చారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మా బిజెపి వారు ఎక్కడా లేరు. లోకల్‌గా టెంపుల్ కమిటి వారు వున్నారు. దయచేసి సరిచేసుకోండి.

శ్రీ డి. శివరామరాజు : అది సరిచేశాను. వారు దేవుడి తరఫున వచ్చారు అంటున్నారు. పూజారులు చుట్టుముట్టారు. మాకు కోర్టు ఆర్డర్ వుంది. మీరు ఏమి చేస్తారని అడిగారు. వారు ఎందుకు చేస్తిన్నారని తెలుసుకున్నాము కమీషనరు నేను. లోపలికి వెళ్లి చూస్తే చుట్టూ గోడలు వున్నాయి. పైన మాత్రం రేకులు వున్నాయి. ఎండ వాన వెళ్లడానికి అవకాశం వుంది. ఇటువంటి పద్ధతులు ఈ ప్రభుత్వం సహించదని చెప్పాను. ఒక సెంటుకూడా పోవడానికి అంగీకరించనని, మేము, ఎవరికి పూజారులకు దారాదత్తం చేయడం జరగదు. మేము అదే రోజున మాదన్నపేట పోలీసు స్టేషన్ ముందు పదమూడున్నర ఎకరాలు శ్రీ వెంకటేశ్వరాలయంకు సంబంధించి వుంది. ఒక సెంటు కాళీ లేకుండా ఆక్రమించుకున్నారు. అమ్మేశారు. ముగ్గురు పూజారులువున్నారు. వారికి వెయ్యి రూపాయలు జీతము. ప్రతి నెల కూడా రావడం లేదు ఆ జీతము. మీరందరూ సహకరిస్తే, ఈ హైదరాబాదు ట్విన్ సిటిస్‌లో 16 మండలాలలో కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. సహకారం కావాలి. అలాగే, రోడు నెం. 12, బంజారాహిల్స్‌లో 47 ఎకరాలు దేవాలయానికి సంబంధించి వుంది. 39 ఎకరాలు కబ్జాచేశారు. అంతస్థులు, మేడలు కట్టారు. రకరకాల వారున్నారు. అదికూడా విజిట్‌చేయడం జరిగింది. 8 ఎకరాలు వుంది. గజం రు. 5000– 6000 వుంది.
ఉ. 10.00

లక్ష్మణ్‌గారే సాక్ష్యం. ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటోందో ఆయనే సాక్ష్యం. ఇది వరకు రు. 12 కోట్లు ఆదాయం ఉండేది, దానిని రు. 18 కోట్లకు పెంచాము. ఇది వాస్తవం. రుజువు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. కనుక అనుమానాలు ఏమీ అవసరం లేదు.

ఆందోళన అవసరం లేదు. ఒక్క సెంటు కూడా దేవుడిది పోదు. అదృష్టవశాత్తు మొన్న 29 నాడు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. On 29-8-2001 the Supreme Court held that section 82 of A.P.Charitable, Hindu Religious Institutions and Endowments Act, 1987 is constitutionally valid. ఆ ప్రకారం టెనెన్సీ యాక్ట్ నుంచి తప్పించుకుంది. వేల కోట్లకు పెంచుతున్నాము. గౌరవ సభ్యుల సహకారం కావాలని సభ ద్వారా అర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ ల్యాండ్ దేవుని భూమి. దీనిని వేరే వారు కాజేయకుండా ఉండాలని మొక్కుకుంటున్నాను. నిజంగా మంత్రిగారు కాపాడగలిగితే, మంత్రిగారినే మొక్కుతారు. ఆ పని చేసి వారిని మొక్కేట్లుగా చెయ్యండి. మా ప్రాణాలు ఇక్కడ తియ్యకండి. సైదాబాద్ వద్ద భూమి మాత్రం కాపాడండి.

MADAM SPEAKER: The Members requested for postponement of Question No.78 (3182). but today being the last day of the Session, the question is deemed to have been answered.

## విశ్వవిద్యాలయంలో జ్యోతిష్య శాస్త్రం కోర్సును ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం .78 ( 3182 )

SARVA SRI K.KOTESWARA RAO AND RAMESH RATHOD (Khanapur) -- Will the Minister for Higher Education be pleased to state:

a) whether there is any proposal before the Government to introduce Astrology course in Universities; and
b) if so, when it will be introduced?

MINISTER FOR HIGHER EDUCATION (SRI KARNAM RAMACHANDRA RAO):

a) No Sir.
b) Does not arise.

## ములుగు నియోజకవర్గంలో పాఠశాల భవనాల మంజూరు

ప్రశ్న నెం .79 (2789)

శ్రీ పి. వీరయ్య (ములుగు) -- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ములుగు నియోజక వర్గంలో సుమారు 148 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్న విషయం నిజమేనా?
ఆ) ఆ పోస్టులను ఏ విధంగా భర్తీ చేస్తారు?
ఇ) ములుగు నియోజక వర్గంలోని అనేక గ్రామాలలో పాఠశాలలకు భవనాలు లేని విషయం నిజమేనా?
ఈ) అయితే, వాటిని ఎప్పుడు మంజూరు చేస్తారు?
ఉ) వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

అ) అవునండీ.
ఆ) డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ –2001 ద్వారా భర్తీ చెయ్యడమవుతుంది.
ఇ) లేదండీ. ఆ నియోజక వర్గంలోని 427 పాఠశాలలకు గాను 78 పాఠశాలలకు మాత్రమే పాఠశాల భవనలు లేవు.
ఈ,ఉ) డిపిఇపి క్రింద మంజూరయిన 67 పాఠశాల భవనాలలో 31 పాఠశాల భవనాలను ఇప్పటికే పూర్తిచేయడమయింది. మిగతా భవనాల విషయంలో నిర్మాణం పని వివిధ దశలలోఉంది.

శ్రీ పి. వీరయ్యః అధ్యక్షా, ములుగు నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. 148 టీచర్స్ పోస్టుల ఇప్పటి వరకూ ఖాళీగా ఉన్నాయి. పాఠశాలలు ప్రారంభమయి 3, 4 నెలలు కావస్తున్నా, ఇప్పటి వరకూ ఆ ఖాళీలను అట్లాగే ఉంచారు. ఈ రకంగా అయితే వెనుక బడిన ప్రాంతాలలో అభివృద్ధి ఏ రకంగా ఉంటుందో చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేకాకుండా మొత్తం 400లకు పైగా పాఠశాలలు ఉంటే వాటిలో 78 పాఠశాలలకు భవనాలు లేవు. వెనుకబడిన ప్రాంతంలో ఈ విధంగా ఉండడం ఎంత వరకూ సబబు? డి.పి.ఇ.పి క్రింద 67 పాఠశాలలు మంజూరు కాగా వాటిలో 30కి పైగా పాఠశాలలు ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి. ఈ పాఠశాలలు శాం క్షన్ అయి రెండు సంవత్సరాలు కావస్తోంది. ఇప్పటి వరకూ అన్నీ కూడా అసంపూర్తిగా ఉన్నాయి. సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ములుగు నియోజక వర్గంలోని 7 మండలాలలో 176 పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికే డి.పి.ఇ.పి ద్వారా ఆ పాఠశాలలలో ఆ పోస్టులను విద్యావాలంటీర్లను ఏర్పాటు చెయ్యాలని ఆలోచిస్తున్నాము. 80 మంది అప్పుడే పని చేస్తున్నారు. మిగతావన్నీ డి.ఎస్.సి 2000 ప్రాసెస్ అక్టోబర్ 2001 నాటికి పూర్తి అవుతుంది కనుక అప్పటి వరకూ కంప్లీట్ చేసి, నవంబరులో అన్ని పాఠశాలలలో వేకెన్సీలను భర్తీ చేస్తాము. 67 పాఠశాలలకు గాను 31 పాఠశాలలో భర్తీ చెయ్యడం జరిగింది. 31 డిసెంబరు, 2001 నాటికి అన్ని చోట్ల ఇవ్వడం జరుగుతుంది.

## టెక్కలి, కాశీబుగ్గలలో త్రాగునీటి కొరత

ప్రశ్న నెం. 80 (2786 ఎఫ్ః)

శ్రీ కె. రేవతీపతి (టెక్కలి) , శ్రీ బి. సత్యానంద రావు (కొత్తపేట) , శ్రీ ఆర్. సాయినాథ గౌడ్ (గుత్తి ) , శ్రీ పి. రాములు (అచ్చంపేట) -- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లా, టెక్కలి, కాశిబుగ్గ పట్టణాలలో తీవ్రమైన త్రాగు నీటి కొరత వున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

అ)టెక్కలి పట్టణంలో ప్రస్తుతం త్రాగు నీటికి కొరత లేదు. అయినప్పటికీ గత వేసవిలో త్రాగు నీటి కొరత ఏర్పడింది. కాశిబుగ్గ పట్టణం విషయంలో త్రాగు నీటి సరఫరాలో కొరత వుంది.

ఆ)టెక్కలి పట్టణంలో త్రాగు నీటి సమస్యలను తీర్చడానికి, ప్రస్తుత పథకాలను విస్తృతపరచడానికి ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్ (పి) క్రింద 19.6.2001 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్.డబ్ల్యు.ఎస్.11) శాఖ ఎంఎస్. నెం. 210 జి.వొలో రు. 80.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

1. కాశీబుగ్గ పట్టణం విషయంలోపట్టణంలో నీటి సరఫరా కొరతను తీర్చేందుకు విపత్తు సహాయ నిధి నుండి రు. 10.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది. ప్రజారోగ్య శాఖ ఈ క్రింది పనులను చేపట్టింది.

(ఎ) నీటిని రవాణా చేయడం

(బి) బోరుబావుల నీటి సామర్ధ్యాన్ని పెంచడం

(సి) చేతి పంపుల మరమ్మత్తులు

(డి) పని చేయని నీటి పంపింగ్ పథకాన్ని పునరుద్ధరించడం

2. సమగ్ర నీటి సరఫరా పథకపు ప్రతిపాదనలు ప్రజారోగ్య శాఖ రూపొందిస్తున్నది.

శ్రీ కె. రేవతీపతిః అధ్యక్షా, టెక్కలిలో అపరిష్కృతంగా గల త్రాగు నీరు సమస్యను పరిష్కారం చెయ్యడానికి ముఖ్యమంత్రిగారు, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు రు. 80 లక్షలు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పలాసా, కాశీబుగ్గ జంట పట్టణాలలో 50 వేల జనాభా ఉంది. త్రాగు నీరు కోసం సేద్యపు నీటి బావి వద్దకు రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లవలసివస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ ద్వారా వాటర్ సప్లయ్ చెయ్యడానికి సుమారు రు. 10 లక్షలు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నారు. ఉద్దాన వాటర్ స్కీం నుంచి పరకశాసనం నుంచి వాటర్ తెచ్చి కాశీబుగ్గలో రు. 1 కోటి శాంక్షన్ చేసి వాటర్ ట్యాంక్స్ నిర్మా ణం చేశారు. నీరు ఈ ట్యాంకులలో నిలువ చేస్తారు. అయితే ఈ నీరు ప్రజలకు నిరుపయోగంగా ఉంది. డిస్ట్రిబ్యూటరీ పైప్‌లైన్స్ వెయ్యనందు వల్ల అందుబాటులోకి నీరు లేదు. ఇటీవల మా ప్రాంతం మునిసిపాలిటీగా డిక్లేర్ చేశారు కనుక మునిసిపల్ మినిస్టర్‌గారు వీలయినంత త్వరలో డిస్ట్రిబ్యూటరీ పైప్‌లైన్స్ వేయాలని కోరుతున్నాను. దీని మీద సమాధానం ఇవ్వాలి.

(సమాధానం లేదు)

## శ్రీకాకుళం జిల్లాలోని కాంట్రగడ జలాశయ అభివృద్ధి

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 80–ఎ( 3553 – జడ్)

శ్రీ కె. రేవతీపతి గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజక వర్గంలోని నందిగాం మండలంలోగత మూడు సంవత్సరాలుగా కరవు పరిస్థితులు నెలకొని ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ)కాం(ట్రగడ్డ జలాశయాన్ని అభివృద్ధి పరచడం ద్వారా కొండ ప్రాంతంలోని సుమారు 20 గ్రామాలను కరవు నుండి కాపాడవచ్చునన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ)అయితే ఎప్పటిలోగా ఆ పని పూర్తి కాగలదు?

**భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రి ( శ్రీ ఎం. వెంకటేశ్వర రావు)**

అ)అవునండీ.
ఆ),(ఇ) అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదు.

శ్రీ కె. రేవతీపతిః అధ్యక్షా, నందిగామ మండలం రాష్ట్రంలో మూడవ పెద్ద మండలం. దానిలో కొండ ప్రాంతం అని ఉంది. అక్కడ సుమారు 40 గ్రామాలున్నాయి. ఎటువంటి సేద్యపు నీటి సౌకర్యం లేకుండా సుమారు 3, 4 సంవత్సరాల నుంచి తీవ్రంగా కరవుకు గురి అవుతోంది. దానిలో గల ఒకే ఒక వాటర్ సోర్స్ కాం(ట్రగడ్డ ట్యాంక్. దానిని రిజర్వాయరుగా మారుస్తామని 30,40 సంవత్సరాల నుంచీ ప్రతిపాదన ఉంది. కానీ అది కార్యరూపం దాల్చే పరిస్థితి ఇంత వరకూ లేదు. దీని ద్వారా 2500 ఎకరాలకు సేద్యపు నీరు ఇచ్చే అవకాశం ఉంటుంది. కాం(ట్రగడ్డ ట్యాంక్‌కు 8 కిలోమీటర్ల దూరంలో గల మహేంద్ర తనయ మీద లిఫ్ట్ ఇరిగేషన్ కడితే అదనంగా 2700 ఎకరాలకు సేద్యపు నీరు అందే అవకాశం ఉంది కనుక వెంటనే కాం(ట్రగడ్డ ట్యాంకును రిజర్వాయరుగా మార్చాలి. ఆ ప్రాంత కరవుకు గురి అయ్యే ప్రాంతం. నీరు–మీరు కార్యక్రమం క్రిందయినా ఈ పని చెయ్యాలని కోరుతున్నాను. అదనపు నీటి కోసం మహేంద్రతనరు వద్ద లిఫ్ట్ పెడితే 40 గ్రామాలకు నీరు అందే అవకాశం ఉంది. దాని మీద సమగ్రంగా సర్వే చేసి ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు, సాగు నీటి శాఖ మంత్రిగారు ఈ విషయంలో సత్వర చర్య తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.10

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, గతంలో కూడ ఈ కరవు ప్రాంతాల దృష్ట్యా తరచుగా ఇన్వెస్టిగేషన్ చేయడం జరిగింది. కాని ఈ కా(ట్రగడ్డ ట్యాంక్ దగ్గర కానీ లేకపోతే ఆ ప్రాంతంలో వచ్చే లబ్ధత మీద సమగ్రమైన నీరు లభ్యం కాదని సమాచారం ఉంది. అలాగే గవర్నమెంట్ 2000 లో ఒకసారి పున:పరిశీలించడం జరిగింది. అదే సందర్భంగా ఇప్పుడు కూడా చెబుతున్నాను. మహేంద్ర తనయ నీటిని కూడా లిఫ్ట్ ద్వారా కానీ మరే విధంగా కానీ ఈ రిజర్వాయర్స్‌లో తీసుకు రావడానికి అవకాశం ఉంటుందేమోనని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. సమగ్రమైన ఇన్వెస్టిగేషన్ కోసం కా(ట్రగడ్డ చెరువును ఆదేశాలు ఇచ్చి రిజర్వాయర్‌గా పెంచడానికి ఉన్న అవకాశాలను పరిశీలించడం జరుగుతుంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## హుస్సేన్ సాగర్‌లో పడవలను ప్రయివేటు పార్టీలకు లీజుకిచ్చుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 80 బి (3553–కె )

సర్వశ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్) , కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) , కె. హరిబాబు (విశాఖపట్నం) , ఎమ్.ఎస్. పార్థసారధి, టి. వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి) , జి. రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) గౌరవ నీయులైన పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) హుస్సేన్‌సాగర్ సరస్సులో పర్యాటన కోసం (1) భాగీరధీ, (2) భాగమతి బోటులను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) ప్రైవేటు పార్టీలకు కౌలుకిచ్చిన ''భా గీరధిని '' వారు దుర్వినియోగపరుస్తున్న మాట కుడా నిజమేనా?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి)**

అ) అవునండీ.

ఆ) లేదండీ. ''భా గీరధిని'' ను ప్రైవేటు పార్టీలకు కౌలుకు ఇవ్వలేదు.

SRI PREMSINGH RATHORE: Madam Speaker, my original question has been misquoted and the answer has been misrepresented. The hand writing in the question form is very clear and even a L.K.G., student can read it properly. My question is that "whether Bhagmathi, Yatrinivas and Ritz hotel have been leased to a single party? " అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పాను. ఈ భాగమతిలో సారా అమ్ముతున్నారు. మాంసం అమ్ముతున్నారు. రెండు నెలల క్రితం అన్ని పేపర్లలో వచ్చింది. ఒక పెద్దమనిషి సారా తాగి క్రిందికి దిగి వచ్చినప్పుడు చనిపోయాడు. ఇది వాస్తవమా? కాదా? లీజ్ కండిషన్ ఏమిటి? మినిస్టర్ గారి ఆశీర్వాదం ఉందా? లేదా ? ఏమైనా ఒక్కడే మనిషికి ఎందుకు ఇవ్వాలి? ఇవన్నీ కూడా చెప్పాలి. లేకపోతే ఇవన్నీ కూడా ఎంక్వయిరీ చేసి లీజ్ కూడా క్యాన్సిల్ చేస్తారా? భాగమతి, యాత్రినివాస్, రిట్జ్ వీటినే ఎందుకు ఒకటే పార్టీకి ఇచ్చారు?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- ప్రేమ్‌సింగ్ రాథోడ్ గారు అడిగిన ప్రశ్న Whether it is a fact that Bhagiratha and Bhagmathi boats placed at Hussainsagar lake belongs to tourism. " yes "అని చెప్పాను. Whether it is also a fact that Bhagmathi, which was given on lease to private party, and is being misused? ఇక్కడ హుస్సేన్ సాగర్‌లో 100 సీటర్స్ రెండు లాంచీలు, 50 సీటర్స్‌వి మూడు బోట్లు, 20 సీటర్స్‌వి నాలుగు బోట్లు, 4 సీటర్ల బోట్లు 8, 4 సీటర్ల బోట్లు 4 మొత్తం 21 ఉన్నాయి. ఇందులో పబ్లిక్ డిమాండ్‌ను బట్టి కాన్ఫరెన్సులు కాని ఇతర మీటింగ్‌లు కొరకు డిజైన్ చేయాలనే ఆలోచనతో రెండు బోట్లు భా గీరధి, భాగమతిని డిజైన్ చేయడం జరిగింది. భాగమతిని ఎసి రెస్టారెంట్‌గా డిజైన్ చేయడం జరిగింది. ట్విన్‌డస్క్ బోట్ కనుక ఎసి రెస్టారెంట్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఏ ఒక్కటీ కూడా ఎవరికీ లీజ్‌కి ఇవ్వడం జరగలేదు. అయితే క్యాటరింగ్‌కు సంబంధించి అందులో ప్రిపరేషన్ చేయడానికి అవకాశం లేదు. నీట్‌గా మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంటుంది కనుక ఎక్స్‌పర్ట్ అయిన క్యాటరర్స్‌కు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క బోట్‌ను ఎంగేజ్ చేసుకున్న ఆ రోజు కొరకు ఎంగేజ్ చేసుకున్న మెనూ ప్రకారంగా ఆ క్యాటరింగ్ ద్వారా వారు ఫుడ్ సప్లయ్ చేయడం జరిగింది. ఏ బోటును కూడా లీజ్‌కు ఇవ్వలేదు. They are being run by the Corporation. ట్యారిఫ్ కానీ ప్రొసీజర్స్ కానీ క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది. అందులో అడల్ట్స్‌కు రు.60లు, చిల్డ్రన్‌కు రు.40 ల చొప్పున, 11.00 ఎమ్ టు 6.30 పిఎమ్ వరకు రు.3000 లు నైట్ 8.30 టు 11.00 అయితే రు.5000 లు వసూలు చేస్తారు. 30 నిముషాలకు రు.500 ల చొప్పున షూటింగ్స్ కాని, టివి సీరియల్స్‌కు వాటికి మాత్రం మెన్షన్ చేయడం జరిగింది. కాన్ఫరెన్స్‌లకు కాని, డిన్నర్స్‌కు కాని బర్త్‌డే పార్టీలకు కాని ఇవ్వడం జరుగుతుంది. Purely Corporation undertakes it. కాన్ఫరెన్సులకు వచ్చిన వారు వారి యొక్క

మెనూ ప్రకారం ఫుడ్ అరేంజ్‌మెంట్స్ చేయడం జరుగుతుంది. వారు చెప్పినట్లుగా మాంసం పెడుతున్నారా, సాఫ్ట్ డ్రింక్స్ ఇస్తున్నారా అంటే వారు అడిగిన దానిని బట్టి ఎవైలబుల్ సర్కమ్‌స్టాన్సెస్‌ను బట్టి యాక్సెప్టెడ్ మెనూస్ లో పర్మిటెడ్ మెనూస్‌లో ఆ క్యాటరింగ్ ద్వారా రిక్వైర్‌మెంట్ ప్రకారం క్యాటరింగ్ చేయడం జరుగుతుంది. హైజెనిక్, శానిటరీ కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేస్తూ, పబ్లిక్ అప్రీసియేషన్ పొందుతూ సక్సెస్‌ఫుల్‌గా ముందుకు పోతున్నాము అని చెప్పి గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్:- నేను అడిగింది వెరీ వెరీ క్లియర్. సారా అమ్ముతున్నారా? బుద్ధుని స్టాట్యూ ఉంది. అది పవిత్రమైన స్థలం. అక్కడ కూడా అమ్మమని మీరు పర్మిషన్ ఇచ్చారా? రెండు నెలల క్రితం సారా తాగి చనిపోయాడని చెప్పాను. అక్కడి క్యాటరర్స్ సారా అమ్ముతున్నారా, లేదా? న్యాయం చేయాలని కోరుతున్నాను. అది ధర్మ స్థలం. మీరు బయటి వారికి ఇస్తున్నారు. లిబరల్ పాలసీ క్రింద యాత్రినివాస్, రిట్జ్ హోటల్స్ వారికి ఇస్తున్నారు. ఇది ప్రభుత్వ ఆస్థి.

SRI E.PEDDI REDDY: No leasing has been given in respect of either Bhagmathi or Bagiratha to any individual. క్యాటరింగ్ నాలుగు నెలల గురించి ఉంది. We have entered into Memorandum of Understanding to supply foodstuff to be required by the leaseholders. అదీ కాకుండా ఈ యొక్క భాగమతీ లో ఏ ఒక్కరూ కూడా వారు చెప్పినట్లు సారా తాగి చనిపోలేదు. రాష్ట్రంలో సారాని నిషేధించాము. సారా సప్లయ్ లేదు. లేనటువంటిది భాగమతి లో రావడానికి అవకాశం లేదు. వాడడానికి అవకాశం లేదు. అందులో మనిషి తాగడానికి అవకాశం లేదు. తాగే అవకాశం లేనప్పుడు చచ్చే అవకాశం కూడా లేదు. భాగమతి లో ఏ ఒక్కరూ కూడా చనిపోలేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి . నాగేందర్:- హైదరాబాదుకు సంబంధించి ఉంది. ఇది కూడా సింగిల్ సప్లిమెంటరీ అంటే ఎలా? మంత్రి గారి దృష్టికి చాలా విషయాలు తేవలసి ఉంది.

మేడమ్ స్పీకర్:- మీకు క్వశ్చన్స్‌లో చాలా ఆపర్చ్యునిటీస్ ఇచ్చాను. కూర్చోండి.

SRI PREM SING RATHORE: I want to protest, madam because I have not received proper reply and I am also protesting for not correctly including my question in the paper. This is my protest.

## ప్రకటన

## నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభాసమక్షంలో ఉంచుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 98 Starred Questions, 18 Un-starred Questions not included in the list till 22-09-2001 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.***

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers

---

* Printed as Book No. 3-A Vol.No.2

concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

SRI K.R.SURESH REDDY (Balkonda) : Kindly also give a ruling about zero hour direction.

మేడమ్ స్పీకర్:- ఇంతకు ముందు జీరో అవర్‌లో ఏదైతే ఫాలో అవుతున్నామో అదే విధంగా ఫాలో చేయాలి. All Papers are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Report and Memorandum of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 1991 to 31st March, 1992, as required under article 323 (2) of the Constitution of India.

2. A copy of the Annual Report of A.P.State Wakf Board for the years 1996-97 to 1999-2000, as required under Section 98 of the Wakf Board Act, 1995 along with reasons for delay.

3. A copy of the Annual Report of Andhra Pradesh State Minorities Commission for the year 2000-2001, as required under Section 13 of Andhra Pradesh State Minorities Commission Act, 1998.

4. A copy in each of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the years 1996-97 and 1997-98, as required under Section 24 (4) of A.P.Urban Areas (Dev.) Act, 1975 along with reasons for delay.

5. A copy of the Annual Report of Andhra Pradesh Commission for Backward Classes for the year 2000-2001, as required under Section 15 of the A.P.Commission for Backward Classes Act, 1993.

## జీరో అవర్

శ్రీ డి. నాగేందర్:- మేడమ్ స్పెషల్ మెన్షన్ ఇస్తాము అన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేడమ్. చిన్న రిక్వెస్ట్. ఇవ్వాళ బిజినెస్ చాలా ఉంది. మీరు ప్రతి ఐటెమ్‌కు టైమ్ ఫిక్స్ చేయండి. మధ్యాహ్నం వర్కింగ్ లంచ్ పెట్టండి. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పూర్తి చేద్దాము.

మేడమ్ స్పీకర్:- 1.30 కి క్లోజ్ చేస్తాను. సభ్యులు అందరూ సహకరించినట్లయితే అజెండాలో ఉన్న ఇస్యూస్ డిస్కస్ చేయవలసిందిగా కోరుతున్నాను. సభ్యులు అందరూ కో ఆపరేట్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేడమ్. 1.30 అని పెట్టకండి . మీరు వర్కింగ్ లంచ్ పెట్టండి. అజెండా కంప్లీట్ కావాలి. టైమ్ ఫిక్స్ చేయండి. పూర్తి చేద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అజెండాలో మొదటి రోజు నుంచి వస్తున్న కాల్ అటెన్షన్ నోటీసు ఉంది. అది ఎలాగైనా వచ్చేలా చూడండి.

మేడమ్ స్పీకర్:- మీరు అందరూ కో ఆపరేట్ చేయండి. అన్ని చేద్దాము. 1.30 కు నేనయితే క్లోజ్ చేస్తాను.

SRI BOMMA VENKATESWAR (Indurthy) : This question pertains to Higher Education and Technical Education. రాష్ట్రంలో 14 యూనివర్శిటీస్ ఉన్నాయి. అందులో దాదాపు 35 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు సంబంధించి ఉన్నాయి. ఇంతకు ముందు ప్రభుత్వం కొన్ని యూనివర్శిటీలు అటానమస్ బాడీ పేరుతో wholelly owned by the Government of AP.

ఉ.10.20

వారి డైరెక్షన్ ప్రకారం ఇంతవరకు బ్యాక్‌లాగ్ పోస్ట్స్ తీసుకోవడం లేదు. బలహీనవర్గాలకు , దళితులకు చాలా అన్యాయం జరుగుతోంది. మేధస్సు ఎవరి స్వంతం కాదు. అందరికీ ఈక్వల్‌గా అవకాశం యివ్వాలి. బలహీనవర్గాలలోని క్వాలిఫైడ్ పీపుల్‌కు ఉద్యోగాలు యివ్వాలి. దళితులకు హరిజనులు అని పేరు పెట్టినందుకు గాంధీగారు మహాత్ముడు అయినారు. అంబేడ్కర్ గారు రాజ్యాంగ రచయితగా హరిజనుల కొరకు పోరాడారు. ఈ రాష్ట్రంలో హరిజనులకు, గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. క్వాలిఫైడ్ పిహెచ్‌డీస్, క్వాలిఫైడ్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్, హైయ్యర్ డిగ్రీస్ తీసుకున్న వారు కూడా ఉద్యోగం లేక ఎక్స్‌ట్రీమిజం వైపు పోతున్నారు. నాగార్జున యూనివర్సిటీలో టీచింగ్ అసిస్టెంట్స్ పోస్టులు పెట్టారు. యస్‌సి, యస్‌టిల బలహీనతలను ఆసరాగా తీసుకొని పిహెచ్‌డి చేసిన వారికి రు. 3000, యంఫిల్ చేసిన వారికి రు. 3000 చొప్పున నెలకు యిస్తున్నారు.

మేడమ్ స్పీకర్: రెండు యిస్యూలు ఒకేసారి ఎలా అడుగుతారు?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: లేబర్‌కు కూడా రోజుకు రు. 150 కూలి గిట్టుబాటు అవుతుంది. కానీ వీరికి రోజుకు రు. 150 కూడా యివ్వడం లేదు. విద్యార్థులు కూడా స్ట్రైక్ చేస్తున్నారు. అనంతపురం జిల్లాలోని పాలిటెక్నిక్ స్టూడెంట్స్‌కు డ్రౌట్ సందర్భంగా ఫీజు మాఫీ చేస్తామని చెప్పి చేయకుండా, వసూలు చేస్తున్నారు. వారి ఫీజులు మాఫీ చేయించవలసిందిగా కోరుతున్నాను. నాగార్జున యూనివర్సిటీలోని టీచింగ్ అసిస్టెంట్స్ స్ట్రైక్‌లో వుండి విద్యార్థులకు చదువు చెప్పడం లేదు. వారికి అన్యాయం జరుగుతోంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీస్‌లో వీకర్ సెక్షన్స్ కోసం వున్న బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయవలసిందిగా ఉన్నత విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. కావాలంటే నోట్ సమర్పిస్తాను. వారిని స్పందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, ఇది మైనర్ యిరిగేషన్ శాఖామంత్రిగారికి సంబంధించింది. మెట్‌పల్లి నియోజకవర్గంలోని మెట్‌పల్లి, కైతలాపూర్ ఈ రెండు ఏరియాస్ డార్క్ ఏరియాస్‌గా గుర్తింపబడ్డాయి. రెండు మండలాల ప్రజలు సాగునీరు, త్రాగునీరు లేక బాధపడుతున్నారు. ఇక్కడి మహిళలు త్రాగునీటి కొరకు ఎంతో దూరం వెళ్లవలసి వస్తోంది. ఈ రెండు మండలాల ప్రజలను ఆదుకొని సాగునీరు, త్రాగునీరు అందించడం కొరకు కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల కార్నర్‌లో

రాళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని పెద్దవాగుపై చేపడితే రెండు మండలాలకు చెందిన 5000 ఎకరాల భూమి సాగులోకి వచ్చి, మంచినీటి కొరత కూడా తీరుతుంది. భూగర్భ జలమట్టం కూడా పెరుగుతుంది. గతంలో మెట్‌పల్లి నియోజకవర్గం నుండి మూడుసార్లు శాసనసభ్యునిగాను, రెండుసార్లు యంపి గాను ఎన్నికైన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి విద్యాసాగరరావు గారు కూడా రాళ్లవాగు విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అధికారులు రెండు, మూడుసార్లు దీనికి సంబంధించిన ఎస్టిమేట్స్ వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లినా, ప్రభుత్వం స్పందించలేదు. గతంలో బై ఎలక్షన్స్ సందర్భంగా 1998లో ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు రాళ్ల వాగు నిర్మాణాన్ని చేపడతామని సభాముఖంగా మాట యిచ్చారు. ఈమధ్య కె. ఇ. ప్రభాకర్ గారు కైతలాపూర్ మండలానికి, బొమ్మన ప్రాజెక్టు నుండి నీరు వదిలిపెట్టడానికి వచ్చినప్పుడు ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మూడు సార్లు ఎస్టిమేట్స్ యిచ్చినా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. తక్షణమే ఈ ప్రాజెక్టును చేపట్టి యిక్కడి నాన్‌ఆయకట్ ఏరియాను ఆయకట్ ఏరియాగా మార్చి, డార్క్ ఏరియాను గ్రీన్ ఏరియాగా మార్చవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగుచర్యలు తీసుకుంటాము.

جناب اکبر الدین اویسی - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ یہ سوال پوچھنا چاہتا ہوں کے سارے شہر حیدر آباد بالخصوص پرانے شہر کے مسلم بستیوں کے اندر برقی کے عہدیدار عجیب و غریب مسئلہ پیدا کرنے کی کوشش کر رہے ہیں- لاء اینڈ آرڈر کا مسئلہ بنا رہے ہیں- برقی بل کے بقایات کے وصولی کے نام پر پرانے شہر کے مسلم گھروں کے اندر گھس رہے ہیں اور عورتوں کے ساتھ نازیبا حرکتیں کر رہے ہیں اور نہیں گرفتار بھی کیا جارہا ہے انہیں پولیس اسٹیشنوں کے اندر رکھا جارہا ہے- دس روز کے اندر کئی واقعات پرانے شہر اور نئے شہر میں پیش آئے- پرانے شہر کے کئی مسلم لوگوں کو گرفتار کیا گیا اس برخلاف برسر اقتدار جماعت سے تعلق رکھنے والے اردو اکیڈیمی کے چیرمین کے گھر پر برقی و ویجلینس عہدیداروں نے دھاوا کیا انھیں assessment کے نام پر 45,738روپے جرمانہ لگایا گیا لیکن وہ صرف پندرہ ہزار روپے جرمانہ بھرے ہیں- انکے خلاف 12 ستمبر کو کرائم نمبر3058 کے تحت کیس بک کیا گیا ان کے کسی افراد خاندان کو گرفتار کیوں نہیں کیا گیا کیونکہ وہ برسر اقتدار پارٹی سے تعلق رکھتے ہیں-میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ کیوں غریب مسلم لوگوں کو گرفتار کیا جارہا ہے کیوں انہیں ہراساں و پریشان کیا جارہا ہے- میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ sales tax کے بقایاجات تقریباً بارہ ہزار کروڑ روپے حکومت کو آنا ہے اس کی وصولی کیلئے یہ vigilence officers کو کیوں وہاں پر بھیجا نہیں جاتا- لائٹ کے نام پر مسلمانوں کو کب تک پریشان کرتے رہینگے - مجلس اتحاد المسلمین پارٹی حکومت کو یہ واضح متنبہ کرنا چاہتی ہے کہ اب مجلس اتحاد المسلمین پارٹی خاموش نہیں بیٹھیگی- معصوم مسلمانوں پر جو پولیس کا ظلم ہو رہا ہے اس کو ہماری پارٹی برداشت نہیں کرے گی بلکہ آگے بڑھ کر اس کا مقابلہ کریگی vigilence officers کے ساتھ بھی مقابلہ کریگی اگر لاء اینڈ آرڈر کا مسئلہ بھی پیدا ہوتا ہے تو ہماری پارٹی پس و پیش نہیں کریگی- مسلمانوں کے خلاف جو ظلم و ستم ہو رہا ہے اس کو اب ختم کردینا چاہئے- تین مہینوں سے جو دھاوے کئے جارہے ہیں لیکن حکومت اس دوران ایک بھی نیا ٹرانسفر جاری نہیں کی اور نہ ہی three fase وائر سپلائی کیا گیا - ہمارے لوگوں کو صرف ہراساں و پریشان کیا گیا- برقی کے عہدیدار نے ایم ایل ایز کی ایک میٹنگ طلب کی تھی اسمیں واضح طور پر یہ طئے پایا تھا کہ پہلے جن میٹرس پر سیل نہیں ہیں وہاں پر پہلے سیل ڈالا جائیگا غریب عوام کو غیر ضروری سیل ٹوٹی ہوئی ہے کہہ کر ہراساں و پریشان کیا جارہا ہے-compounding کے نام پر 40ہزار روپے 50ہزار روپے ڈالا جارہا ہے- جو غریب روزانہ سو، دو سو روپیے کماتے ہیں وہاں کہاں سے اتنی بڑی رقم لاکر باندھ سکتے ہیں- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری اس قسم کی کاروائی کو روکا جائے- جن میٹرس کو seal نہیں ہیں وہاں پر seal دوبارہ ڈالا جائے- غریب عوام چوری کے نام پر ہراساں و پریشان نہ کیا جائے- مجلس اتحاد المسلمین حکومت کو متنبہ کرتی ہے کہ شہر حیدرآباد کے مسلمانوں کے ساتھ جو ناانصافی اور ظلم ہو رہا ہے اس کو برداشت نہیں کریگی چاہئے شہر حیدرآباد میں کتنا ہی خون خرابہ ہو اس کا ڈٹ کر مقابلہ کریگی اگر شہر آگ کی لپیٹ میں آتا ہے آنے دو ہم اس کا مقابلہ کرینگے اور ہم اس ناانصافی کو روکینگے -میں آپ کا شکریہ ادا کرتا ہوں جو آپ نے مجھے بات کرنے کا موقع دیا-

جناب ٹی دیویندر گوڑ- مسٹر اکبر الدین اویسی صاحب نے جو کہا ہے میں اس کو نوٹ کر لیا ہوں- ظلم کرنے کا کوئی سوال ہی پیدا نہیں ہوتا- یہ بات بلکل غلط ہے -آپ اس مسئلہ کو زیرو اوور میں اٹھائے ہیں اس لیئے مجھے جواب دینے میں مشکل ہو رہی ہے اگر کوئی specific case ہے تو بولیئے ضرور اس پر ایکشن لونگا-

SRI ASADUDDIN OWAISI: The officials of APTRANSCO during their raids found pilferage of power in the residence of Chairman, A.P.Urdu Academy. Why doesn't the Government arrest him? He belongs to ruling party.

(INTERRUPTIONS)

In Old City, poor people are being harassed.

(At this juncture, the Hon'ble Members belonging to M.I.M.,party went to the Well of the House)

How can the Government arrest the women folk? For the sake of Rs.500-00 women folk were arrested and they are being beaten by the police in the police stations.

ఉ.10.30

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్: రాత్రి రెండు గంటల టైమ్‌లో లేడీస్‌ను అరెస్టు చేసారు.

శ్రీ సయ్యద్‌సజ్జాద్ (కార్వాన్) : ఆడవారిని అర్థరాత్రి 2గంటలకు పట్టుకు పోతున్నారు

SRI ASADUDDIN OWAISI : Madam, I have seen with my own eyes. It is a fact that ladies were being arrested.

MADAM SPEAKER : Please resume your respective seats. Let me run the House.

SRI ASADUDDIN OWAISI : Madam, women folk have been arrested by the police. It a serious matter.

(Interruptions)

శ్రీ సయ్యద్‌సజ్జాద్ : ఆడవారిని అర్థరాత్రి 2గంటలకు పట్టుకు పోతున్నారు

శ్రీ డి.నాగేందర్ : ఈ ప్రెస్ కటింగ్ చూడండి మేడమ్. (ఒక వార్తా పత్రిక క్లిప్పింగ్‌ను చూపిస్తూ)

MADAM SPEAKER : Nagender, what is this ? Please resume your seat. Please allow me to run the House.

శ్రీ సయ్యద్ సజ్జాద్ : పవర్ మినిస్టర్ డౌన్ డౌన్.

MADAM SPEAKER : It is already there in 304 posted for the day. Anyhow, the issue will be taken up for discussion. You can tell your view points at that time.

SRI ASADUDDIN OWAISI : Madam, but it will not come up for discussion.

మేడమ్ స్పీకర్ : ఎట్లా రాదండీ? మీరు సహకరించాలి. అన్ని ఇష్యూస్ కావాలంటే ఎట్లా అవుతుంది.

(ఈ దశలో శ్రీ సయ్యద్ సజ్జాద్ పోడియం మెట్లపై కూర్చొన్నారు)

డా.కె.లక్ష్మణ్ : నా నియోజకవర్గంలో 102 ఏళ్ల ముసలి వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు పంపించారు.

(శ్రీ డి.నాగేందర్, శ్రీ సయ్యద్ సజ్జాద్‌లు 'షేమ్ ' 'షేమ్ ' అన్నారు )

SRI ASAUDDIN OWAISI : Madam, it is a serious matter,. Let the Power Minister make a statement on this. Compounding fees to the extent of Rs.50,0000/ - was imposed on persons who are living in huts.

శ్రీ డి. నాగేందర్ : వాళ్లు ఉండే గుడిసె అమ్ముకొన్నా 50 వేల రూ.లు రాదు... ..

(శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ అక్బరుద్దీన్‌ఓవైసీ, శ్రీ ముంతాజ్ అలీఖాన్ మరియు శ్రీ డి. నాగేందర్‌లు, పవర్ మినిస్టర్ డౌన్ డౌన్, ట్రాన్స్‌కో ముర్దాబాద్ , గరీబ్‌కో ఉప్పర్ జుల్మ్ బంద్ కరో అంటూ నినాదాలిచ్చారు )

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి ......

MADAM SPEAKER : No, I am not allowing anything.

శ్రీ డి.నాగేందర్ :అమాయక ప్రజల్ని ట్రాన్స్‌కో వాళ్లు వేధిస్తున్నారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్, మొత్తం ఎలక్ట్రిసిటీపైన వారు మాట్లాడుతున్నారు. ఈ రోజు 304 ఉంది. ట్రాన్స్‌కో వాళ్లు దౌర్జన్యాలు చేయవలసిన అవసరం లేదు. ఎక్కడైనా బిల్స్ పే చేయడం జరగకపోతే, కలెక్షన్స్ కోసం వెళ్లుతున్నారు. మీరు డిస్‌కషన్‌కు తీసుకోండి... we are ready for discussion. Let us have a discussion on this issue.

SRI ASADUDDIN OWAISI : Madam, women folk were being arrested. It is a serious matter. Let the Power Minister make a statement on this.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : బిల్లులు కట్టకపోతే కరెంట్ ఎట్లా ఇవ్వగల్గుతామండీ? పవర్ ఎట్లా తీసుకొనిరాగల్గుతాం? ఛార్జీలు పెంచితే పెంచామంటారు, బిల్లులు కట్టమంటే బిల్లులు కట్టమంటారు? ఇంక కరెంట్ ఎట్లా వస్తుందండీ? మీకు పవర్ కావాలా వద్దా? కావాలనుకొంటే, బిల్లులు కట్టమని చెప్పండి మేడమ్.

(అంతరాయం )

వీటన్నింటిని ఎట్లా కంట్రోల్ చేయాలో డిస్‌కస్ చేద్దాం .....

(అంతరాయం)

శ్రీ సయ్యద్ సజ్జాద్ ః పవర్ మినిస్టర్ డౌన్ డౌన్. ఏపి ట్రాన్స్‌కో డౌన్ డౌన్

MADAM SPEAKER : Zero Hour is over, Now, Tea-Break for ten minutes.

( The House then adjourned at 10-39 AM for Tea-Break )

----

**( సభ తిరిగి ఉ.10.56 సమావేశమైంది.)**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

## సభా కార్యక్రమము

శ్రీ డి. నాగేందర్ ః– మేడమ్ స్పీకర్, ట్రాన్స్‌కో దాడుల వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మేడమ్ స్పీకర్ ః– రెగ్యులర్ అజెండాలోకి వెడదామా వద్దా? మీరందరూ సహకరిస్తేనే జరుగుతుంది. నేను గం. 1.30కి క్లోజ్ చేస్తాను.

(INTERRUPTIONS)

I will not allow.

SRI ASADUDDIN OWAISI: What can we do? We are being forced ....

(INTERRUPTIONS)

MADAM SPEAKER: This is zero hour. I will not allow any body. 304 ఉంది. మీరందరూ సహకరించండి. మీకు అక్కర్లేదా? రెగ్యులర్ అజెండాలోకి వెడదాం.

جناب سید سجاد - عورتوں کو رات کے دو بجے پکڑ کر لے جا رہے ہیں - غریبوں پر ظلم بند کرو- عورتوں کو پکڑنا بند کرو -

.

SRI ASADUDDIN OWAISI: The individuals belonging to Telugudesam Party are left scot free. The Chairman of Urdu Academy who was caught by APTRANSCO for pilferage was not arrested so far, whereas the women folk are being arrested and kept in the police stations.

SRI D.SRINIVAS: This is a very vital issue and this has to be viewed seriously.

MADAM SPEAKER: I will not allow. రెగ్యులర్ అజెండా ఉంది. I will not allow any body. ఎజెండాలో 304 ఉంది. మీరు స సహకరిస్తే అన్నీ వస్తాయి.

( At this juncture, Sri Syed Sajjad, Sri Akbaruddin Owaisi and Sri Mumtaj Ahmed Khan came in to the well of the House and shouted slogans " APTRANSO "down, down")

جناب سید سجاد - عورتوں کو رات کے دو بجے پکڑ کر لے جا رہے ہیں - غریبوں پر ظلم بند کرو- عورتوں کو پکڑنا بند کرو -

.

శ్రీ డి. శ్రీనివాస్ ః- అధ్యక్షా, మినిస్టర్ గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ ః- 304 ఉంది.

جناب سید سجاد - عورتوں کو رات کے دو بجے پکڑ کر لے جا رہے ہیں - غریبوں پر ظلم بند کرو- عورتوں کو پکڑنا بند کرو -

.

మేడమ్ స్పీకర్ ః- ఎజెండాలో 304 ఉంది.

SRI ASADUDDIN OWAISI: The harassment of the poor people should be stopped forthwith.

ఉ 11 .00

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ డి నాగేందర్, డా . పి శంకర రావు, కె వెంకట రెడ్డి, కె పి కొండా రెడ్డి, ఎం మారెప్ప, ధర్మాన ప్రసాద రావు, పి సన్యాసి అప్పలనాయుడు, పి . సబితా ఇంద్రారెడ్డి, ఆర్ . సునీత లక్ష్మారెడ్డి, కొండా సురేఖ

మొదలైన వారు పోడియం వద్దకు వచ్చారు . సభ్యులంతా ట్రాన్స్కో అక్రమదాడులు నశించాలి, ట్రాన్స్కో డౌన్ డౌన్, పేదప్రజలపై ట్రాన్స్కో అక్రమదాడులు నశించాలి'' అని నినాదాలు చేయసాగారు )

డా పి శంకర రావు : మహిళల మీద జులుం చేస్తున్నారమ్మా .

మేడమ్ స్పీకర్ : ఇది ఎజెండాలో ఉందా ? అది కాదని ఇట్లాగె చేస్తామని అంటే ఎట్లా ? మీరందరూ సహకరించితే కదా . మనం రెగ్యులర్ ఎజెండాలోకి వెళదాము, ఎజెండాలో 301 ఉంది .

శ్రీ డి శ్రీనివాస్ : నాకు ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ : కూర్చోండి .

డా పి శంకర రావు : ఎజెండాలో చర్చకు వస్తుందని ఎస్యూరెన్స్ ఇవ్వగలరా ? చర్చకు రాకుండా ఈ స్టేట్మెంట్ను చదువుకోవాలా ?

శ్రీ డి శ్రీనివాస్ : అధ్యక్షా, ఒక్క నిముషం. Let us not waste the time of the House. Give me an opportunity. I will make a suggestion.

మేడమ్ స్పీకర్ : రెగ్యులర్ ఎజెండాలోకి వెళదాము . కూర్చోండి .

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి . ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా, ట్రాన్స్కో రెయిడ్స్, తరువాత ఏలేరు స్కామ్, కృషి బ్యాంకు ఈ మూడు చాలా ముఖ్యమైన ఇస్యూలు . ఈ మూడు ఇస్యూలకు టైం పెట్టుకోండి . ఒక్కొక్కదానికి 45 నిముషాలు పెట్టుకుని మూడు పూర్తి చేయండి . లేదంటే ఎజెండా పూర్తిగా అయిపోయేవరకు, ఎంత టైం పట్టినా కంప్లీట్ చేయండి .

మేడమ్ స్పీకర్ : మనం 304 గానీ, రూల్ 74 గానీ, క్వశ్చన్స్ గానీ,షార్ట్ డిస్కషన్కు గానీ, 304 లో పార్టీ వైజ్గా ఏ విధంగా వస్తుందో మనందరికీ తెలుసు . అయినా ఈ రోజు 304 ఒకటి తెలుగుదేశం పార్టీది, ఇంకొకటి ఇతరులది ఉంది . అయినా అవుటాఫ్ వే మైసూరా రెడ్డిగారికి హౌస్లో చెప్పాను కాబట్టి అది పోస్ట్ చేశాను . మొత్తం మూడు 304 లు పెట్టుకున్నాము . నేను ఉదయం నుండి చెబుతున్నాను . అందరూ సహకరించితే మనం ఎజెండా పూర్తి చేసుకుంటామని చెబుతున్నాను . కోపరేషన్ లేకుండా కంటిన్యూ చేయాలంటే సాధ్యమా ? అందరూ సహకరించితే తప్పకుండా అవుతుంది . Today, out of the way I have posted three 304s. ఇప్పటివరకు ఒక 304 ఐపోయి వుండేది .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : స్పీకర్గారూ, ఒక్క నిముషం . మాకు వర్కింగ్ లంచ్ లేకపోయినా ఫరవాలేదు . మీ లంచ్ మేము తినకపోయినా ఫరవాలేదు . కానీ, కనీసం మధ్యాహ్నం 4 . 00 గంటల వరకు హౌస్ పెట్టండి . డిస్కషన్కు చాలా ఇస్యూలు ఉన్నాయి . పరిశీలించండి .

MADAM SPEAKER: No working lunch will be provided. I will adjourn sine die at 1.30 p.m. మధ్యాహ్నం 1 . 30 కు క్లోజ్ చేస్తానండీ .

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, మాకు జీరో అవర్లో అవకాశం ఇవ్వకుండా చేశారు .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you have to come to our rescue. Kindly take up the 304 relating to APTRANSCO.

మేడమ్ స్పీకర్ : 304 ఉంది కదండీ. Please resume your seats. Let us go to Short Discussion on Krushi Bank.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, it is an important issue. Let the Hon'ble Minister give a statement on the subject. I had given my 304 much earlier. Why it was posted second in the list? Whom should we blame? There is no procedure at all.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి . I have posted it according to the procedure.

SRI ASADUDDIN OWAISI: The statement has been circulated, let the Hon'ble Minister read the statement.

మేడమ్ స్పీకర్ : మీకు ఎజెండా అక్కరలేదా, ఏమిటండీ ఇది ?

SRI ASADUDDIN OWAISI: What is this?

మేడమ్ స్పీకర్ : కోపరేట్ చేయండి . దయచేసి కూర్చోండి .

( ఎం ఐ ఎం సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ సయ్యద్ సజ్జాద్, ముమ్‌తాజ్ అహమద్ ఖాన్, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, వెల్‌లోకి వచ్చారు )

SRI ASADUDDIN OWAISI: You have to come to our rescue. I had given my 304 some three days ago but it is posted second in the list. The Government is running away from the actual fact. The statement has been given, let the Minister read the statement. Within half-an-hour time we can complete the discussion and then we can go to the short discussion.

MADAM SPEAKER: I will not allow. Please resume your seats.
ఉ.11.10

(ఎం.ఐ.ఎం. పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ : మేము సలహా చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

SRI ASADUDDIN OWAISI: The discussion may please be taken up on ....

మేడమ్ స్పీకర్ః (ఎం.ఐ.ఎం. సభ్యులనుద్దేశించి) అన్నీ మీరు చెప్పినట్లే చెయ్యాలంటే ఎట్లా చెప్పండి.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, హౌజ్‌ను స్మూత్‌గా నడిపించడానికి ఒక సలహా చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? I would like to suggest something. Thereafter, you may run the House smoothly. 1.30 లోపల బిజినెస్ కంప్లీట్ చేస్తామని మీరు అంటున్నారు. బిజినెస్ కంప్లీట్ కావడానికి 1.30 కావచ్చు, 2.30 కావచ్చు.

SRI N. RAGHUVEERA REDDY: He is making a request.

మేడమ్ స్పీకర్ః మీకు అంతా తెలుసు కదా, మీరందరూ సహకరించినట్లయితే పూర్తి చేసుకోవచ్చు.

(ఎం.ఐ.ఎం. సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు చెప్పారు కదా, మళ్లీ గొడవ చేయవలసిన అవసరం ఏమొచ్చింది? మీరు సహకరిస్తే అయిపోతుంది.

SRI D. SRINIVAS: You were kind enough to say that the total business would be taken up. Simultanteously you are a little bit harsh.

MADAM SPEAKER: No harsh. Please co-operate with the Chair.

శ్రీ డి.శ్రీనివాస్ః మేము తప్పకుండా సహకరిస్తాము. కాని, 1.30 కి అవకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ః 1.30 కి అయిపోతుంది, మీరు కూర్చోండి.

శ్రీ డి.శ్రీనివాస్ః మొన్న ఒక రోజు ఉదయం 8.30 నుంచి రాత్రి 9.30 వరకు కూర్చున్నాము. కాని ఈవాళ 1.30 కే ఎందుకు ఎడ్జర్న్ చేస్తారు?

(ఎం.ఐ.ఎం. సభ్యులు వెల్‌లో నినాదాలు చేసారు)

శ్రీ డి.శ్రీనివాస్ః మీరు 1.30 కే ఎడ్జర్న్ చేయాలని ముహూర్తం ఎందుకు పెట్టారు?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి)ః 1.30 కి మన సభ్యులందరూ తయారై ఊళ్లకు వెళ్లిపోతారు.

శ్రీ డి.నాగేందర్ ః ప్రైవేటు సిబ్బందితో విద్యుత్ లెక్కలను తనిఖీ చేయిస్తారట. ఎ.పి.ట్రాన్స్కో ఒక గుడిసెకు రు.50,000/- పెనాల్టీ వేస్తున్నారు. ఆ గుడిసె అమ్ముకుంటే కూడా రు.50,000/- రాదు.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్, మీరు సహకరించండి, బిజినెస్ కంప్లీట్ చేద్దాము.

శ్రీ డి.శ్రీనివాస్ః మీరు టోటల్ బిజినెస్ కంప్లీట్ చేస్తామని చెప్పండి, మేము సహకరిస్తాం. 1.30 కి ఎడ్జర్న్ చేస్తామంటేనే సభ్యులు ఆందోళన చెందుతున్నారు. 1.30 లోపల బిజినెస్ కంప్లీట్ కాకపోతే వారికి చాలా అన్యాయమవుతుంది.

మేడమ్ స్పీకర్ ః మేము ఇట్లానే వుంటాము, సహకరించము అంటే ఎట్లా?

SRI D. SRINIVAS: We will co-operate with the Chair. We require one sentence from you that you would complete the entire business. We all sit down and co-operate. You finish it by 1 O' clock. We will be happy.

MADAM SPEAKER: Anything from the Government?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్, వారు 304 ఇచ్చారు. విద్యుత్ మీద, మిగతా సబ్జక్ట్స్ మీదా, డిస్కషన్ పెట్టండి, మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. We are ready to answer. మాకు కూడా ఒక ఆపర్ట్యునిటీ దొరుకుతుంది. We have no objection. కృషి బ్యాంకు మీద 304 కూడా వుంది. We are already prepared to give answer on all the issues. ట్రాన్స్కోకు ఎంత లాస్ వస్తోంది, ఏ రకంగా దానిని రికవర్ చేయాలి అనేది డిస్కషన్లోకి రావాలి, జనాలకు కూడా తెలియాలి. కాబట్టి we are prepared to answer that. You take it up. We have no objection.

MADAM SPEAKER: Tell me. Which 304 I have to take up first?

SRI ASADUDDIN OWAISI: First you take up Transco raids. I had given notice three days back.

MADAM SPEAKER: Is it possible? 10 డేస్ బ్యాక్న ఇచ్చినవి కూడా మా దగ్గర వున్నాయి. మీరు ఇట్లా చేస్తే ఎట్లా? ఫస్ట్ 304 ఒదిలేసి, సెకండ్ 304 టేకప్ చేయాలంటే ఎట్లా?

(ఎం.ఐ.ఎం. సభ్యులచే తీవ్ర అంతరాయం)

దయచేసి వినండి, ప్లీజ్.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః గవర్నమెంట్ తరపున వారే ఒప్పుకుంటున్నారు కదా

మేడమ్ స్పీకర్ ః మూడు 304లు తీసుకుందామా, లేకపోతే షార్ట్ డిస్కషన్స్ తీసుకుందామా? ఫస్ట్ 304 ఒదిలేసి రెండవది ఎట్లా తీసుకుంటాము?

SRI D. NAGENDER: This is not the first time. ఇటువంటివి ఇంతకు ముందు జరిగాయి. Anything is possible in this august House.

మేడమ్ స్పీకర్ ః ఎప్పుడు జరిగాయి, ఎట్లా జరిగాయి చెప్పండి.

DR. Y.S. RAJASEKHAR REDDY: The Government itself has come forward to take up the 304 on Transco Raids. Second 304 let us take first. The second 304 could be taken up thereafter. వారు సెకండ్ 304 తీసుకుంటామని అన్నారు. ఫస్ట్ 304 తరువాత తీసుకుందాము.

శ్రీ కె.హరిబాబు : ఏ 304 తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఎ.పి. ట్రాన్స్కో రెయిడ్స్ చాలా ఇంపార్టెంట్ కాబట్టి అది ముందర తీసుకోండి.

SRI Y. RAMAKRISHNUDU: The Government is very clean and clear to discuss any issue on the floor of the House. అంతే కాని టైమ్ అనవసరంగా వృధా చేసుకోవడంవల్ల ఉపయోగ ముండదు. ఆల్రెడీ స్టేట్మెంట్ వుంది. దీనిని టేకప్ చేసినట్లయితే మేము సమాధానం ఇస్తాం.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, సిటీ ఇస్యూ మీద 304 వుంది, స్టేట్ ఇస్యూ మీద షార్ట్ డిస్కషన్ వుంది. ఈ రెండింటినీ కలిపెయ్యండి, ముందర సిటీ సభ్యులను మాట్లాడమనండి, తరువాత స్టేట్ ఇస్యూ మాట్లాడవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాకు జీరో అవర్ అవకాశం ఇవ్వండి, ఓన్లీ 2 మినిట్స్.

మేడమ్ స్పీకర్ : ఇదేమి పద్ధతండీ? ఏదో ఒక దానికి స్టిక్ ఆన్ అయి వుండాలి. ఒకరు జీరో అవర్ అంటారు, ఇంకొకరు 304 అంటారు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : హౌజ్ ఎడ్జర్న్ అయిన తరువాత జీరో అవర్ ప్రశ్నే రాదు. ఫ్లోర్ లీడర్స్ అందరూ ఒప్పుకున్నారు. ఎ.పి. ట్రాన్స్కో మీద 304ను, షార్ట్ డిస్కషన్ను కలిపెయ్యమని చెప్పారు కదా?

మేడమ్ స్పీకర్ : (శ్రీ నోముల నర్సింహయ్య వైపు చూస్తూ) మీరే చెప్పారు కదా, ట్రాన్స్కో ఇస్యూ టేకప్ చేయమని, ఇక కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : కూర్చోక ఏమి చేస్తాము లెండి, మేము చెప్పేది మీరు వినకపోతే ఎట్లా? ఇది చాలా అన్యాయం.

ఉ.11.20

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## జంట నగరాలలో ఎ.పి ట్రాన్స్కో జరిపిన దాడుల గురించి

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, at the outset I would like to make our Party Stand clear. In this debate I am not talking of either theft or pilferage. That is not our contention. Our

contention is that an heavy increase in the electricity tariff has already been levied on the common people. Apart from this, harassment is being perpetrated by A.P. Transco officials and the Vigilance Department in the guise of so-called raids. It is highly condemnable. It is a despicable act being committed by A.P.Transco and Vigilance staff.

I would like to bring to the notice of the House that in the month of July, a meeting was called of all city MLAs by A.P.Transco, MD. In that meeting, IG, Police was present. The DCP, Law and Order was present. The Addl. SP, Vigilance Sri A.K. Singh was also present. In this meeting a categorical assurance was given for MLAs that whenever raids are conducted, the A.P.Transcop and Vigilance will first of all change the seals on electric meters free of cost and even if some seals are not upto the mark, they will be changed by A.P.Transcop and the consumer will not be imposed any penalty for that. Our main contention or our main demand in that particular meeting was that the Vigilance staff are going around twin cities particularly slums and are booking cases. 95% of those cases are for seal tampering. An electric seal whether it is in good condition or tampered one is not visible to human eyes. Before the start of Reforms process in Andhra Pradesh, the erstwhile A.P. State Electricity Board Meter Reader used to come with sealer in his hand. He opened the seal, read the meter and once again put the seal on that. Our contention was that due to wear and tear these seals could have become loose or they would not be upto the mark of what the Transco is prescribing to. There have been instances in areas where Transco has gone along with Vigilance team as if they were going for combing operations. They are coming to various slums as if they were coming to fight naxalites. About two thousand people are living in each slum. The Transco would come along with Vigilance personnel and also with City Police or Armed Reserve or Rapid Action Force. In most of the cases, the people were very much co-operative initially. If there is any direct tapping, a case has to be registered. I agree on that. If there is any pilferage, the person concerned could be arrested. But how can the Vigilance Department say that the meter's seal is bad when it is not at all visible to human eyes.

On 7th September, the Energy Minister can verify, he is not here, being Friday when all Muslims in Chairman area were getting ready to go to Mosques for prayers at about 11.00 AM, the Vigilance people barged inside the houses and arrested more than 55 women. Among them not only Muslim women, but Hindu sisters were also there. Out of that, 15 women were put in Lock up in the Charminar Police Station as common thieves were put there. I have seen with my own eyes. This can be corroborated by none other than Mr. A.K. Singh who is the Addl. SP of Vigilance. The raids have taken place at Charminar on Friday. I have gone there. We have staged a Dharna there. Is this the way to behave with women? Is this the way to stop pilferage of power? They caught the women and put them in lock-up as common thieves. All these women were crying inside the Police Station. One or two women were slapped by the Vigilance people. When they told that the husbands were not there, the Vigilance People said, "No. Because you have been there, you have to come with us. Your electric meter seal is not proper. You have to come with us." Some Vigilance people have also told poor women, "you sell your house and pay us." I wish to know, if this is the procedure of this Government towards poor people, what is the procedure they have adopted towards their own party men. I would like to mention here. Please note down. On 12th September, the Urdu Academy Chairman who is a staunch Supporter of Telugu Desam and also Member of the Telugu Desam who has been nominated by this Government, a crime bearing No. 3058 was registered as he was caught in direct tapping. Rs.45,738/- was the assessment. Rs.20,000/- was the compounding fees imposed on him. As per the law amended in this august House, the very next day NVW should be sued. Why they have not arrested him? May be because he belongs to Telugu Desam Party and because he is nominated by their Party. They can arrest women and put them in lock-up as common thieves. But they don't want to arrest their party-men. Out of the assement amount of Rs.45,738/- he has paid only Rs.9,000/-. I want to know. Is he close relative of IG Vigilance? Or is he close relative of MD, AP Transco? Why such discriminatory attitude is adopted when a common-man is being harassed. If there is pilferage, he will come forward. In fact, in the meeting we have told, 'If there is any pilferage, we will co-operate with them.' In every Janma Bhoomi and in every Gram Sabha, we have told people to take meters if they don't have already. Madam Speaker, get the reports from Charminar, Yakutpura and Chandrayanagutta of Charminar Constituency. Apart from this, the Urdu Academy Chairman has four service connections. Rs.1.00 lakh arrears he has to pay. When the concerned Superintending Engineer was contacted by the Local Press people, "why don't you give us news that this person has

been booked?", he told 'Don't worry. He is a Telugu Desam Member. He is the Chairman of Urdu Academy. The issue will get subsided. Don't worry on that.' This was told by Superintending Engineer, South Mr. Kodanda Ramaiah.

Further, in the last four months, not a single Transformer has been erected in the old city. We were promised that more than 100 kms. three phase conductors would be given. But they were not given so far. Yesterday, the Chief Minister has inaugurated this Fuse of Call Centers - FoC Centers. They talk about their losses. They want to maximise their losses. The AP Vidhyut Soudha 6th Floor is already constructed. Now, they want to spend money constructing three offices at Singareni Colleries, Himayatnagar and Lakadikapool. They talk about losses in the South of City. But what about their deeds? What about their actions? They are spending money as if it were coming from their own pockets. In the last three months, nine contract labourers have died.

ఉ.11.30

Last month in my constituency, at Kalapattar, one ten years old child has died and at that time your own officers have called met at midnight. Please control the situation, otherwise, your people will come out and do some unlawful things. Just ten days ago, one more child has died in my constituency due to live electric wire on the road. On these two deaths, I would like to know from the Hon'ble Chief Minister that what action has been initiated against the concerned officers? Have you suspended them? How many women are in your lock-up? Can you put women in lock-up, just because they have pilferaged power? What about your Urdu Academy Chairman? What about collection of arrears with compound interest from him? He is due to be paid Rs. 1.00 lakhs. Consumer Care Centers are there. I have attended a conference wherein the present M.D, Sri P.M.K. Gandhi, put his brain child. I have gone to one of the Consumer Care Centers in Old City where there are 20 telephone lines and if we dial 1991, they will be on line. But, whenever we dial to this number, there is no response from them. There are more than 60 contract labour working. Many a time, I have complained, but no action has been initiated. The figures mentioned in the note given to us by the government are not correct. During the course of an interview which was published in English Daily Newspaper, Deccan Chronicle, the I.G., Vigilance told that in Old City, the revenue loss is about 25%. When we met him, we were told that these losses are coming down. Same thing is being told in various Press conferences. This is nothing but, narrow-mindedness. What about commercial transformers? Not even single transformer has been replaced. What about street-lights and who is paying for them? You are telling that you have a monitoring system. How much electricity is being consumed by them? No, you cannot tell that. But, you are always going on blaming Old City. The Hon'ble Chief Minister is here. Liaison Officer is there for Old City, you can take information from him. Mr. Chairman, Sir, the present M.D. has reinstated the employees who have suspended by the previous M.D. on the issue of direct tapping of power in their houses. The modus operandi of the Vigilance people is that they should go to the houses of consumers and see how their mode of consuming power. Instead of doing this job, whether there are male members in the house or not, they are barging into their houses and behaving as they like. Further, Sir, what about seals to electrical meters. Let the Chief Minister consult the concerned CMD of CPDCL. He has given a categorical assurance that more than 1.50 lakhs out of total 2.35 lakh electrical meters in Old City, would have to be replaced with new one and they would be sealed and even then if anyone is found tampering them, would be punished appropriately. We will agree with you on this point. You please go ahead. We are for the development of the State Electricity Board. We are for the betterment and progress of Andhra Pradesh. We are part and parcel of the state. We are not outsiders. We will give our hand of co-operation to the government in developing the state in all aspects. We are not against it. We want our state to be a surplus power state. We are in favour of coming down the revenue losses. Sir, through you, I would like to know from the government that what is the assessment procedure of A.P. TRANSCO? What is its formula? As far as my knowledge goes, it is like this. If a person has an electric geyser in his house, it will be calculated as 12 hours X 30 days X 12 months. 12 hours X 30 days, O.K., it is fine. The tariff per kilowatt is Rs. 4/- for domestic sector and if it is 1.4 kilowatts, the tariff will be Rs. 8/-. But, whereas in the Act, this assessment formula is not mentioned. Even now, it is being carried from the erstwhile APSEB. The Hon'ble Chief Minister is very proud of brining reforms in state electricity sector. I would like to know from him as to what is the total amount that has been accumulated under compound fees. Rs. 15.00 crores has taken towards

compound fees on total amount of Rs. 1482.61 crores. All this amount has come out of thefts. I don't know what is happening in State Electricity Board. But, the day is not far that the credibility of the Chief Minister will be definitely questioned. I request the government to please come to the rescue of the poor people. We want that the pilferage of power should be stopped. At the same time, the poor people should not be burdened by high tariff. No common man in our state will bear the brutal police harassment. The Chief Minister listens only to his most trusted IAS AND IPS officers. Why don't you listen to the problems of the poor people and come to their rescue? You kindly stop your vigilance and police harassment on the poor people. The AP TRANSCO is getting ready for another round of raid from 24th of this month. You please send your Ministers in whom you have a lot of confidence. Let them go to the people's houses in Old City and see what is happening. We don't mind. Let them come out with facts. Only in twin cities, the people are paying Rs. 1200 crores towards electricity payments. I request the Chief Minister not to fall in line with your bureaucrats. Even for a small hut, your people are collecting Rs. 300/-. So far not even single additional transformer has been erected. When the Chief Minister has visited Yakutpura, he had assured that there was no problem for transformers. But, nothing has done so far. I request you to kindly look into all these points and take action immediately. You kindly direct your TRANSCO and Vigilance people to mend their behavior, especially the behavior of new MD has to be changed. You please their high-handedness of I.G. Vigilance. You please control them. Mr. Chairman, Sir, I thank you very much for having given me this opportunity.

ఉ.11.40

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, ఈ ఎ.పి ట్రాన్స్‌కో ను గత శాసన సభా సమావేశాలు జరిగినప్పుడే కాంగ్రెసు పార్టీ ఎందుకు వ్యతిరేకించిందో తెలుసుకుని, కనీసం యిప్పటికయినా ఈ టిడిపి ప్రభుత్వం కళ్లు తెరుస్తుందని మేము అనుకుంట్నూము.

మీరు రిఫారమ్సు పేరుతో విద్యుత్ చార్జీలు ఏ మేరకు పెంచుతున్నారో, ఆ పెరుగబోయే చార్జీలవల్ల సామాన్య ప్రజల మీద ఆర్థిక భారం ఏ విధంగా పడబోతుందో అన్న దూరాలోచనతో కాంగ్రెసు పార్టీ మీకు నిర్మాణాత్మకమయిన సూచనలు యి వ్వడం జరిగింది. వాటిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా టిడిపి పార్టీకి, మేము వాల్యుబుల్ సజెషన్స్ యిచ్చాము. అయితే టిడిపి వారు చెప్పేది కేవలం కాంగ్రెసు పార్టీ వాళ్లు రాజకీయ దురుద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నారని, మేము చేసిన ఆందోళనలన్నీ కూడా కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి చేస్తున్నామన్న ఆలోచనతో, వారు మమ్ములను కించపరచడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఎపి ట్రాన్స్‌కో వారి యొక్క కార్యక్రమాలు చూస్తూ వుంటే ఉదాహరణకి, గుదిబండాపురం, అనంతపురం జిల్లాకు చెందిన రామయ్య గౌడ్ అనే చిన్న రైతు బిల్లు కట్టినా అతని బిల్లులో మీటరులో ఫాల్టు ఉందని , అతని మీద అక్రమంగా కేసులు పెట్టారు. తర్వాత మళ్లీ మొన్న జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్సులో ఆయన భార్య పోటీ చేసేందుకు గాను, రేపు నామినేషను వేస్తారనగా వారి మీద కక్షసాధింపు చర్యలుగా ఏ పార్టీ నాయకులు చెప్పారో ఎవరు చెప్పారో తెలియదు గానీ వారిని అరెస్టు చేయడానికి ఏపి ట్రాన్స్‌కో వారు అర్థరాత్రి 12 గంటలకు వారి ఇంటికి వెళ్లారు. ఇది దురుద్దేశం కాదా? ఎలాంటి కారణం లేకుండా అతనిని 25 రోజులు లాకప్‌లో పెట్టారు.

ఆ తర్వాత, గుదిబండ మండలంలోని తైలకారలో దాసప్ప అనే ఒక చిన్న ఫ్లోర్‌మిల్లు నడుపుకునే వ్యక్తి ఉన్నాడు. ఆ గ్రామంలో 50 ఇళ్లు ఉన్నాయి. ఆ ఫ్లోర్ మిల్లుకు ఒక లక్షా అరవై ఎనిమిది వేల రూపాయల బిల్లు వచ్చింది. మీరు ఆలోచించండి. ఆ గ్రామంలో చిన్న చిన్న గుడిసెలున్నాయి. అక్కడ ఒక లక్షా అరవై వేల రూపాయల బిల్లు వచ్చింది అంటే, ఆ బిల్లుకు ఈ ట్రాన్స్‌కో బాధ్యత వహించాలా? లేక పోతే ఫ్లోర్‌మిల్లు యజమాని అయిన ఆ పేద దాసప్ప భరించాలా అని అడుగుతున్నాను. ట్రాన్స్‌కో అధికారులు అక్రమంగా రాష్ట్రవ్యాప్తంగా రైతుల మీద చిన్న చిన్న రైతుల మీద వ్యవసాయ కూలీలను ఇబ్బందులు పెడుతున్నారు. వారి మీద ఆర్థిక భారం వేస్తున్నారు. వీటన్నిటినీ ఆలోచించి, ఎపి ట్రాన్స్‌కో దాడులు ఆపాలని కోరుతున్నాను. మీరు లెక్క చేయాలి. సమారు 118 మంది ఏపి ట్రాన్స్‌కో ఎంప్లాయీస్ అక్రమంగా దాడులు చేశారు. ఓ.కె. we too agree that if any

pilferage of power takes place, as a responsible Legislator మనందరం వ్యతిరేకించ వలసిన అవసరం ఉంది. కాని దురదృష్టమేమి అంటే, ఏ అధికారులైతే ఈ పిల్ఫరేజ్ పేరుపై రెయిడ్ చేశారో, లంచాలు తిన్నారో ఆ 118 మంది ఎంప్లాయిస్ సస్పెండ్ కావడం జరిగింది. కేవలం లంచాలు తినాలన్న ఉద్దేశంతో ఈ పేద ప్రజలను ఇబ్బందుల పాలు చేయాలన్న ఉద్దేశంతో ట్రాన్స్కో వారు ఈ రెయిడ్స్ను కండక్టు చేస్తున్నారు. నేను చాలా కేటగారికల్గా చెబుతున్నాను. మేము చెప్పేది ఈ మధ్యకాలంలో చేపడుతున్న, ఇక్కడ జరిగిన రెయిడ్సు విషయం గురించి. ఎప్పుడెతే ఈ హైదరాబాదు సిటీలో ట్రాన్స్కో రెయిడ్సు జరుగుతున్నాయో, ఆ రెయిడ్సు కొరకు ట్రాన్స్కో వారు కొంతమంది ప్రైవేటు సిబ్బందిని పెట్టుకున్నారు. ఈ సిబ్బంది ఎవరి అనుమతితో రెయిడ్ చేస్తున్నారు? ట్రాన్స్కో ప్రైవేటు సిబ్బందితో రెయిడ్ చేయిస్తూ ఏపి విద్యుత్ తనిఖీలు అని చెబుతున్నారు. మరి ఏపి ట్రాన్స్కో ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే ఎంతో పేరు తెచ్చుకున్నది. ఎంతో పేరు ఈ ఎపిఎస్ఇబి కి ఉంది. అలాంటి ఇంత పెద్ద సంస్థ ప్రైవేటు సిబ్బందితో తనిఖీలు చేయిస్తున్నారు. అంటే ఇక మీ సిబ్బంది ఏం పని చేస్తుంది? మీరు పని చేయిస్తున్న సిబ్బంది మీద మీకే నమ్మకం లేక ప్రైవేటు వారితో చేయిస్తున్నారా? లేకపోతే ఎక్కడయితే పిల్ఫరేజెస్ జరుగుతున్నాయో వాటిని కరెక్టుగా గుర్తించడానికి ప్రైవేటు వారిని మీరు ఎన్నుకున్నారా అని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

హైదరాబాదు సిటీలో ఉన్న ఒక ఎస్ఇ గారికి I don't want to name him. నేను ఎందుకు చెబుతున్నానంటే ఆ ఎస్పి గారి నోటీసుకు నేను తెచ్చాను.

మా నియోజకవర్గంలో సుమారు 400 ఇళ్లల్లో ఒక్కసారే కరెంటు కనెక్షన్సు కట్ చేశారు. ఒక రోజో రెండు రోజులో కనెక్షన్స్ కట్ చేశారంటే I was under the impression that బిల్ కట్టలేదని ట్రాన్స్కో అధికారులను అడగడం మంచిది కాదన్న ఉద్దేశ్యంతో నాకు మెసేజ్ వచ్చినప్పుడు నేను చెప్పాను. మాకు వున్నటువంటి బ్లాక్లో కాంగ్రెసు అధ్యక్షులకు చెప్పాను. వెంటనే బిల్ కట్టడానికి ప్రయత్నించమని చెప్పాను. Even I spoke to Mr. Prasada Rao . వారితో నేను ఫోనులో మాట్లాడాను. ప్రాబ్లెం ఏమిటని అడిగాను. ఆయన వారు బిల్స్ కట్టలేదని అన్నారు. అంటే సరే in the larger interests of the State as a whole ఉండే ఈ రిఫార్మ్స్ పెట్టుకోవడం మీద డిపెండ్ అయి వున్నారన్న ఆలోచనతో మీరు ఒకసారి వెరిఫై చేయండని, అది కరెక్టు అయితే కరెంటు కట్ చేయమని అన్నాను. అలా చెప్పిన తరువాత ఆ ఎస్.ఇ. ఎంత లంచగొండి అంటే, అతనికి, మంత్రి గారికి చాలా సన్నిహిత సంబంధం వుందని తెలియజేస్తున్నాను. I have even brought to the notice of the concerned Hon'ble Minister. నేను చెప్పిన ఎస్ఇ ఈ విధంగా అవినీతికి పాల్పడుతున్నారని. నేనేదో వేగ్గా ఎవరి మీదా ఎలిగేషన్ చేయడం లేదు. ఈ విషయం మాట్లాడటానికి నేను మంత్రి గారి ఇంట్లో గంట సేపు కూర్చున్నాను. అయ్యా , ఎందుకు కూర్చున్నానంటే ఆ డిస్కనెక్టు చేసిన 400 సర్వీసుల రికార్డును నేను వెరిఫై చేశాను. అందులో 160 కనెక్షన్స్ వారు డబ్బులు కట్టని వాళ్లు , మిగతా వాళ్లని ఎందుకు కట్ చేశారని అంటే వారి సైబర్స్ కట్టలేదని కట్ చేశామని చెప్పారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసం . గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ వున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష వేస్తే బాగుంటుంది. తప్పుచేసేది ఒకరు శిక్ష వేసేది వేరొకరికి అంటే అది మంచిదా అని అడుగుతున్నాను. ఎవరయితే బిల్ కట్టడం లేదో వారికి కట్ చేయండి. అంతేగానీ వేరే వారికి కాదు. You ask your own people ఎందుకంటే బాధ్యత గల మంత్రి గారు రాష్ట్ర ఇంట్రెస్టును దృష్టిలో పెట్టుకుని మేము ఇంటర్ఫియర్ అవడం జరిగింది. ఆ విధంగా కట్టిన వారికి ఎందుకు కట్ చేశారని అడిగితే సైబర్స్ కట్టలేదు, కనుక వారిని కట్టించండని అనడం మంచిదా? నేను వెంటనే రేతిబౌలిలో వున్న ఎపి ట్రాన్స్కో ఆఫీసుకు వెళ్లాను. మినిస్టరు గారు స్వయంగా ఆఫీసుకు ఫోన్ చేసి చెప్పారు. నాగేందర్ వస్తున్నాడు చూడండని చెప్పారు. నేను అక్కడకు వెళ్లాను. అప్పుడు ఆ అధికారి ఏమి చెపుతున్నారంటే, ' నేను డెసిషన్ తీసుకునేందుకు వీలు లేదు. నాకున్న అధికార పరిధిలో నేను చేస్తాను ' అని . బిల్స్ కట్టని వారి మీద చర్య తీసుకో వద్దని నేను చెప్పను. తీసుకోమనే చెప్పాను. నేనే అందరి వద్దా డబ్బు తీసుకుని అనగా, మా నియోజక వర్గంలో వున్నటువంటి 400 ఇండ్ల వారి వద్దనుంచి, డబ్బును తీసుకుని

వెళ్లాను. బ్యాలెన్స్ రిసీవ్ చేసుకుని కనెక్షన్ యివ్వమని చెపితే they don't bother about their problem. ఒక నెల కరెంటు యివ్వకుండా వుంటే అల్టిమేట్లీ నేను ఒక ర్యాలీ తీశాను. హైదరాబాదు సిటీలో ట్రాన్స్‌కో ఆఫీసు వరకు వెళ్లాను. నాకు అక్కడ వున్నటు వంటి ట్రాన్స్‌కో అధికారులు అష్యూరెన్స్ యిచ్చారు. వారు ఏమి చెప్పారంటే ఒక వారం రోజులలో అక్కడ వున్నటువంటి కనెక్షన్స్‌ను అక్కడికి వచ్చి కూర్చుని అక్రాస్ ది టేబుల్ సెటిల్ చేస్తామని . I have even told them that నేను కూడా వస్తాను. మీ అధికారులకు పూర్తిగా సహకరిస్తాను అని చెప్పాను.

ఉ11.50

I said O.K., నేను కూడా వస్తాను. మీ అధికారులకు పూర్తి సహకారం ఇస్తాను అని చెప్పాను. ఇంతవరకూ రాలేదు. మీరు ఆలోచన చేయండి. మీ యంత్రాంగం ఏమి పని చేస్తున్నది? ప్రసాదరావు గారు నాకు లాస్ట్ వీక్‌లో ఒకసారి ఫోన్ చేశారు. మీరు ఎవరినైనా పంపండి I want to go to the places అని చెప్పారు. వారు అస్యూరెన్సు ఇచ్చారు. నేను ఆగస్టు 8 న ర్యాలీ తీసాను. వన్ వీక్‌లో చేస్తామని చెప్పారు. అదే విధంగా అక్కడ ఉన్నటువంటి ఎమ్‌డి చెప్పారు. ఏమి చెప్పారంటే – ఈ రోజు నేను చూశాను. దీనిలో నా పేరు కూడా లేదనుకోండి. వారేమి చెప్పారంటే – రౌండ్ ది క్లాక్ కస్టమర్స్ సర్వీస్ సెంటర్ ఓపెన్ చేస్తాము అన్నారు. అదే రోజు చెప్పారు. సో దట్ ఎవరైతే కామన్ మ్యాన్ ఉంటారో వారు సఫర్ కాకుండా కస్టమర్స్ సర్వీస్ సెంటర్ ఓపెన్ చేసి వారి ప్రాబ్లమ్స్ అక్కడికక్కడే ఎక్రాస్ ది టేబుల్ సెటిల్ చేస్తాము అన్నారు. ఆఫ్టర్ వన్ మంత్ ఈ కార్డు వచ్చింది. నేను ఏమి చెబుతున్నానంటే బాధ్యులైన వ్యక్తులను వదిలి రాత్రనక పగలనక ఎవరైతే కష్టపడే కస్టమర్ ఉంటారో వారిని పట్టుకుంటున్నారు. బిఎస్ నగర్ స్లమ్ ఏరియా ఉంది. అక్కడ అవన్ని గుడిసెలు. ఆ స్లమ్ ఏరియాలో ఒక గుడిసెకు రు. 50 వేలు పెనాల్టీ వేశారు. పూల్‌బాగ్‌లో ఒక వ్యక్తి నా వెంట ధర్నాలో వచ్చాడు. అతను నా ఇంటికి రు.50 వేలు బిల్ వచ్చింది అని చెప్పాడు. అతను పేద వాడు. ఎ.పి ట్రాన్స్‌కో రేట్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ తీస్తున్నాను అని చెబితే దానిలో పాల్గొనడానికి చాలా మంది స్పాంటేనియస్‌గా వచ్చారు. ఆ వచ్చిన వారిలో ఒక వ్యక్తి ఇంటికి రు.50 వేలు బిల్ వచ్చింది. ఆ బిల్స్ అన్నీ ట్రాన్స్‌కో ఆఫీసులో ఇచ్చాను. ట్రాన్స్‌కో ఆఫీసులో ఇస్తే నెక్ట్స్ డే మళ్లీ అతని ఇంటి మీద దాడి జరిగింది. మాకు బాధ కలిగింది అని చెబితే వాళ్లు కక్ష సాధింపు చర్యగా వేధింపులకు గురి చేస్తున్నారు. పిల్ఫరేజ్ జరిగిన చోట మీరు యాక్షన్ తీసుకోవచ్చు. It is our joint responsibility irrespective of belonging to different parties. మేము సహకరించడానికి రెడీగా ఉన్నాము. కేవలం మీరు ఈ యొక్క ట్రాన్స్‌కో, మొత్తం బోర్డు బ్యాంక్‌రప్ట్‌గా ఉంది కాబట్టి పేద ప్రజలను వేధింపులకు గురి చేసి డబ్బు తీసుకుంటాము అనే ఆలోచనా విధానం మంచిది కాదు. As rightly pointed out by my friend, Sri Asaduddin Owaisi, A.P.TRANSCO is going to give a shock in the coming days అని నేను మనవి చేస్తున్నాను. ఆల్‌రెడీ మీరు చూశారు. మొన్న జరిగిన లోకల్‌బాడీ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గ్రామ గ్రామానికి never in the history of Andhra Pradesh, ఒక ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్‌లో మండల్ ఎలక్షన్స్‌లో, గ్రామ సర్పంచుల ఎలక్షన్స్‌లో ఏ ముఖ్యమంత్రీ ఎప్పుడు తిరగ లేదు. We appreciate him. చూసి బుద్ధి తెచ్చుకోండి. మీరు కూడా.

(అంతరాయం)

నేను మనవి చేసేది – అంత తిరిగిన తరువాత కుడా ప్రజలు కాంగ్రెస్ వారికే మెజారిటీ ఇచ్చారంటే దానిలో ఉన్నటువంటి తప్పులను ప్రక్షాళన చేసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందీ ఉందీ ఉందీ అని చెబుతున్నాను. జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవలసిన బాధ్యత ఉంది.

అధ్యక్షా, రిఫారమ్స్ పేరు మీద పేద ప్రజల మీద ఆర్థిక భారం పడుతున్న దానికి ఇది ఒక నిదర్శనం. మేము ఏదైతే ర్యాలీ కార్యక్రమం తీసుకున్నామో పూల్‌బాగ్‌లో బషీర్‌బాగ్‌లో ఉన్నవి మేజర్ స్లమ్ ఏరియాలు. ఆ స్లమ్ ఏరియాలలో ఒక్కో గుడిసె

అమ్ముకున్నా గుడిసెకు రు.50 వేలు రావు. అదే రకంగా దర్గాబాద్‌పా అని ఒక ముస్లిమ్ మైనారిటీ ఏరియా ఉంది. అక్కడ రాత్రి పూట ఫిల్ఫరేజ్ ఉంటే అధికారులు రెయిడ్ చేయండి. ఈ ఇంటిలో ఫిల్ఫరేజ్ జరుగుతోంది అని అనుమానం ఉంటే మీరు దర్జాగా ప్రొద్దున సాయంత్రం కూడా వెళ్లండి. రాత్రిపూటే ఫిల్ఫరేజ్ జరుగుతోంది అనుకుంటే మీకు అనుమానం ఉంటే లోకల్‌గా ఉన్నటువంటి నాయకులను ఎవరినైనా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని వెళ్లండి. ఏదైనా కారణాల వల్ల జరగరాని ఇన్సిడెంట్ జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఒక అప్లికేషన్ ఫారమ్ రెడీమేడ్‌ది ఉంటుంది. ఏ లాంగ్వేజ్ వారికి వస్తుందో ఆ లాంగ్వేజ్ ఫారమ్ పట్టుకు వెళ్లాలి. తెలుగు కాని, ఇంగ్లీషు గాని, ఉర్దూ కాని. వారు చదువుకుని చేసిన తప్పు ఏమిటో తెలుసుకుంటారు. అలా కాకుండా బ్లైండ్‌గా ఒక ఫారమ్ పట్టుకుపోతారు. ఆ ఇంటిలో ఎవరుంటే వారే వయసుతో నిమిత్తం లేదు. ఆడవారుంటే ఆడవారు ఎవరుంటే వారితో ఒక సంతకం పెట్టించుకుంటారు. ఇది ఎంతవరకు సమంజసం? మీ ఆలోచనా విధానం ఏమిటి? కేవలం వారి ఇంటికి పోవాలి. ఒక సిగ్నేచర్ పెట్టించుకోవాలి. వన్ వీక్ తరువాత నోటీసు వస్తుంది. మీ ఇంటిలో ఈ ఫిల్ఫరేజ్ జరిగింది. మీరు చేసిన దానికి రు.50 వేలు పెనాల్టీ కట్టాలి అంటారు. ఇది ఎంతవరకు న్యాయం? స్త్రీలు ఉన్నా సరే అంతే. మీకు ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ఎస్‌డి హాస్పిటల్‌లో ఒక ఏడి అవినీతికి పాల్పడుతున్నాడు అని ఎన్నో సార్లు అధికారులకు చెబితే నన్ను లెక్కపెట్టలేదు. అల్టిమేట్లీ ఫోర్సిబ్లీ నేను అక్కడున్న అధికారిని యాంటీ కరప్షన్ వారికి స్వయంగా పట్టించాను. నేను చెప్పాను. అనవసరంగా దౌర్జన్యం చేయకు బీద ప్రజలను వేధించకు అని చెబితే శాసన సభ్యుడు అనే గౌరవం లేకుండా చాలా అసహ్యంగా మాట్లాడాడు. ఇలాంటి శాసన సభ్యులను చాలా మందిని చూశాను అన్నాడు. నేను చెప్పేది – అయ్యా ఏ గుడిసె వాసులను వేధిస్తున్నామో వారికి కెపాసిటీ లేదు. రు.50 వేలు పెనాల్టీ ఎలా కడతారు? పోచమ్మ బస్తీ, ఎమ్‌జి నగర్, ఎస్‌డి నగర్, ఫస్ట్ ల్యాన్సర్, సయ్యద్ నగర్ అంతా మైనారిటీ ఏరియా. ఆ ఏరియాలో ఉన్న వారి దగ్గరకు అనవసరంగా మీరు పోయి దౌర్జన్యం చేయవద్దు అని చెబుతున్నాను.

అదే విధంగా అఫ్జల్ సాగర్‌లో 400 కనెక్షన్స్ కట్ అయ్యాయి. సీతారామ్‌బాగ్‌లో – I am talking only about my Constituency – నా కాన్‌స్టిట్యుయన్సీలోనే ఇంతమంది వేధింపులకు గురవుతుంటే రాష్ట్రం మీద ఎంతమంది వేధింపులకు గురవుతున్నారో ఆలోచించమని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రి గారిని ఒక్కటే కోరుతున్నాను. ఏదైతే ట్రాన్స్‌కో రీఫారమ్స్ పేరు మీద తీసుకున్నామో ఆ ఆర్థిక భారం పేద ప్రజల మీద పడేయవద్దు అనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. ఈ రిఫారమ్స్ తీసుకురావడానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ. ఎందుకు చెబుతున్నానంటే అప్పుడు మన్‌మోహన్‌సింగ్ గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ రీఫారమ్స్ తీసుకు రావడం జరిగింది. వారు రీఫారమ్స్ తీసుకు వచ్చింది సామాన్య ప్రజల మీద ఆర్థిక భారం పడకూడదని తెచ్చారు. ఈ రీఫారమ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బాగుపడాలి, ఏపి ట్రాన్స్‌కో బాగుపడాలి. కానీ ఎంతో మంది సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వారు, పేద ప్రజలు, రోజూ కూలీ నాలీ చేసుకునే వారు బలి అవుతున్నారు. ఈ రకమైన దూరాలోచన లేకుండా మీ తొందరపాటు చర్య వల్ల ఎంతమంది సఫర్ అవుతున్నారో ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

చిట్టచివరిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేది ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. జన్మభూమి కార్యక్రమంలో ప్రతి ఇంటికి ఒక మీటర్ ఇచ్చారు. ఆ జన్మభూమిలో హైదరాబాదుకి సంబంధించిన మంత్రులు అందరూ కూడా మీటర్స్ వేసుకుని ఏపి ట్రాన్స్‌కో వెహికల్ ఒకవైపు, మంత్రి గారు, ఎస్కార్ట్ తో వారు ప్రతి వీధి, వీధికీ వెళుతున్నారు. మీటర్స్ పట్టుకుని నా కాన్‌స్టిట్యుయన్సీకి వచ్చారు. విజయరామారావు గారు నా కాన్‌స్టిట్యుయన్సీకి వచ్చారు. నేను ఏమి చెప్పానంటే పాపం గుడిసెవాసులు. ఇల్లు లేదు. ఎక్కడో దొంగతనం చేసుకుని కరెంటు వాడుకుంటున్నారు. కరెంటు మీటర్ ఉంటే కనీసం రెస్పాన్సిబిలిటీ ఉంటుంది అనే ఆలోచనతో నేను కూడా ఈ జన్మభూమి లో పాల్గొన్నాను. దీని వల్ల నేను ఇటు మా కాంగ్రెస్ పార్టీ వారితో తిట్లు తిన్నాను. తరువాత తెలుగు దేశం వారితో తిట్లు తిన్నాను. ఎందుకు తిట్లు తిన్నానంటే – నేను విజయరామారావు గారు అందరూ కలసి నా కాన్‌స్టిట్యుయన్సీలో ఫస్ట్ మీటర్ మా దగ్గర పెట్టిన తరువాత నా నియోజక వర్గంలోనే

సేవక్‌నగర్ బస్తీ ఉంది. అందులో ఒక ఫోటో కూడా దిగాము. తరువాత ఈ జన్మభూమి కార్యక్రమంలో మీరు పెట్టించిన మీటర్స్ కరక్టుగా ఫంక్షన్ చేస్తున్నవా, లేదా అని ఆ మీటర్ పెట్టిన ఒక్క నెలకే ఉన్నటువంటి సీల్ తప్పుడు సీల్ – ఆ సీల్ పగులగొట్టి మీరు కరెంటు మిస్‌యూజ్ చేస్తున్నారు అని వారి ఇంటికి పెద్ద ఎత్తున బిల్ పంపారు. వారు నన్ను తిట్టాలా, విజయరామారావు గారిని తిట్టాలా, లేకపోతే ఏపి ట్రాన్స్‌కో వారిని తిట్టాలా చెప్పండి. అల్టిమేట్‌గా ఎవరు దీనికి బాధ్యత వహించాలి? వాళ్లు ఒక్కటే మాట చెబుతున్నారు. కరెంటు మీటర్స్ లేనప్పుడే చాలా సంతోషంగా ఉన్నాము అన్నారు. దీపాలు పెట్టుకుని హాయిగా ఉన్నాము అన్నారు. మీటర్ పెట్టుకున్న తరువాత మమ్ములను బలిపశువులను చేస్తున్నారు అని చెబుతున్నారు. జన్మ భూమి కార్యక్రమంలో ఇచ్చిన మీటర్స్ మళ్లీ ఎందుకు రీప్లేస్ చేస్తున్నారు అని అడుగుతున్నాను. నిన్నా, మొన్నా మాకు వినపడింది. చైనా నుంచి కొత్త మీటర్స్ తీసుకు వస్తున్నారు అని.

మ.12.00

ఒక్క బల్బ్ ఉన్నప్పటికీ మీటర్ 100 మైళ్ల స్పీడ్‌తో తిరుగుతోంది. సంస్థ ఎక్కడకు పోతోంది? వ్యవస్థ ఎక్కడకు పోతోంది? ముఖ్యమంత్రిగారు ప్రొద్దున లేస్తే పేదప్రజలకోసం కార్యక్రమాలు ఎన్నో తీసుకుంటున్నామని చెబుతారు. ఇప్పుడే ఎవరో ఫ్రెండ్ అడుగుతున్నారు, నేను బిల్లు కట్టారా అని అడుగుతున్నారు, బిల్స్ మీవద్దే ఉంటాయి కనుక వెళ్లి చూసుకొనమని చెబుతున్నాను. ఈమధ్య కాలంలో ఒక హోటల్‌లో పిలిఫరేజ్ జరుగుతుందని రైడ్ జరిగింది. రూ.2,50,000 పెనాల్టీ వేసినప్పటికీ వారిని అరెస్ట్ చేయలేదు, వారిమీద యాక్షన్ తీసుకోలేదు. ఆ కేసు ఏమి చేశారో అనుమానంగా ఉన్నది. ఇదెవరి బాధ్యత? కారణమేమిటి? ఉన్నత వర్గాల వారిపైన చర్యలు తీసుకోరు. ట్రాన్స్‌కో రైడ్స్ హైదరాబాద్ సిటీలోను మరియు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పేదప్రజలకు మాత్రమే పరిమితమా? నిష్పక్షపాతంగా రైడ్స్ చేయండి, we will support you. మీ అధికారులను అడగండి. ఎప్పుడైనా నేను వారు చేసే రైడ్స్‌గురించి తెలిసి కూడా పోలేదు. ఎందుకు రైడ్స్ చేస్తున్నారని ఎప్పుడైనా ఫోన్‌లోనే అడిగేవాడిని. వారు రైడ్ చేస్తున్న ఏరియాలో పిలిఫరేజ్ జరుగుతోందని వారు చెబితే నేనెన్నడూ ఇంటర్‌ఫియర్ కాలేదు. ఒక రెస్పాన్సిబుల్ పర్సన్‌గా నేను వాటిలో ఇంటర్‌ఫియర్ కాలేదు. ఒక ఎమ్.ఎల్.ఎ. అటువంటప్పుడు వెళితే, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే నావల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చిందని ముఖ్యమంత్రిగారు చెబుతారు. అందుకనే నేను అక్కడకు పోలేదు. ట్రాన్స్‌కో సేవలను మెరుగుపరచుకోవలసిన బాధ్యత ఉన్నది. At the same time, common man interest ను సేఫ్‌గార్డ్ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉన్నది. పేద ప్రజలపైన ఆర్థికభారం పడకుండా ఇప్పటికైనా ఆలోచించండి. లేదంటే ట్రాన్స్‌కో రేట్లు పేరుతో మీరు చుట్టిన శ్రీకారంతో చివరకు ట్రాన్స్‌కో మీకు మంగళం పాడుతుంది. ఈ ట్రాన్స్‌కో తెలుగుదేశంపార్టీకి మంగళంపాడే రోజు వస్తుందని మనవిచేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమాల పేరు మీద మీటర్స్ ఇచ్చారు. మీటర్లలోని డిఫెక్ట్‌లను రెక్టిఫై చేయమని చెప్పండి, ఇంకొకసారి అవకాశం ఇవ్వండి. మేము కూడా కోఆర్డినేట్ చేయటానికి తయారుగా ఉన్నాము, సిబ్బందితో సహకరించటానికి సిద్ధంగా ఉన్నాము. మీరు అనవసరంగా వారిని వేధింపులకు గురిచేయటం సరికాదు. మీరు ఇచ్చిన నోట్‌లో ఒక పెద్ద లిస్ట్ ప్రిపేర్ చేసి ఇచ్చారు. మీరు ఈ నోట్ ఇచ్చినప్పటినుండి మేము దానిని పరిశీలించే పనిలోనే ఉన్నాము. మంత్రిగారు చదివారో, లేదో నాకు తెలియదు. స్టేట్‌మెంట్‌లో అన్ని జిల్లాలలో ఉన్న లాసెస్‌గురించి, టెక్నికల్‌గా ఇక్కడ ఉన్న సమస్యలగురించి వ్రాశారు. స్టేట్‌మెంట్ మీరు చూసే ఉంటారు. లాసెస్ అనేవి ఎక్కువగా వీకర్ సెక్షన్స్ కాలనీలలోనే జరుగుతున్నాయా అని అడుగుతున్నాను. ఎక్కెడెక్కడైతే పెద్దపెద్ద బిల్డింగ్స్ ఉన్నాయో, ధనిక వర్గాలవారు ఉన్నారో అక్కడ ఎందుకు రైడ్స్ చేయటంలేదు? మీరు పేద ప్రజల మీదే ఎందుకు రైడ్స్ చేస్తున్నారు? పెద్దపెద్ద ఇండస్ట్రియల్ ఏరియాలో చూడండి. జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో చూడండి ఎంత పిలిఫరేజ్ జరుగుతుందో మీకే తెలుస్తుంది. నైట్ అవర్స్‌లో సిటీలో ఉన్న ప్రైవేట్ బోర్‌వెల్స్ వారు పిలిఫరేజ్ చేస్తున్నారు, మంత్రిగారిని నోట్ చేసుకోమనండి. వారిపై ఇప్పటివరకు ఒక్క రైడ్ జరిపిన పాపానపోలేదు. దీనికి ఎవరిని బాధ్యులుగా చేస్తారు? ట్రాన్స్‌కో అధికారులు రైడ్స్ ఎక్కువగా పేదప్రజలపైన, గుడిసెవాసులు నివాసం ఉండే చోట చేస్తున్నారు. ఎక్కువ పిలిఫరేజ్ ఎక్కడ జరుగుతుందో ముందు మీరు దానిని ఆపి పేదప్రజలపై ఆర్థికభారాన్ని తగ్గించండి. స్లమ్ ఏరియాస్‌లో

మీరు వేలాది రూపాయల పెనాల్టీ వేశారు. ఆ పెనాల్టీలను వెంటనే ఉపసంహరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. స్లమ్ ఏరియాస్‌లో ఉన్న పేదప్రజలపై పిలిఫరేజ్ పేరుమీద, మీటర్స్‌కు త ప్పుడు సీల్స్ ఉన్నాయన్న పేరుమీద వేసిన పెనాల్టీలను ఉపసంహరించేట్లు చూడాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ మీటర్ సీల్స్ విషయంలో ఒక్కసారి ఆలోచించండి, వారు రెక్టిఫై చేసుకుంటారు. రెక్టిఫై చేసుకున్న తరువాత దయచేసి వారికి వెంటనే రీకనక్షన్ ఇవ్వాలని తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. హరిబాబు: 11వ శాసనసభలోని ప్రతి సమావేశంలో విద్యుత్‌పైన చర్చ జరగకుండా మనం వెళ్లటంలేదు. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా రెండు, మూడు విషయాలు ప్రస్తావించి శెలవుతీసుకుంటాను. విద్యుత్తు మనందరికీ అత్యంత అవసరమైనది. ఎ.పి. ట్రాన్స్‌కోవారి పనితీరువల్లగాని, మరేదైనా కారణాలవల్లగాని విద్యుత్ మన రాష్ట్రంలో సరిగాలేదు. గత శాసనసభలో చర్చ ద్వారా వచ్చిన అంశం ఏమంటే సరఫరా చేస్తున్న విద్యుత్తులో 40% మాత్రమే బిల్లులు కడుతున్నారు, 60% బిల్లులు కట్టటంలేదని అనుకోవటం జరిగింది. కాబట్టి విద్యుత్ సంస్థ నష్టాలలో కూరుకుపోతున్నది. దీని పనితీరును మెరుగుపరచుకోవలసిన అవసరమున్నదని మనందరం గుర్తించాము. విద్యుత్‌శాఖపైన నాకు ప్రత్యేకమైన గౌరవం ఉన్నది. ఎందుకంటే 24 గంటలూ ప్రజలకు విద్యుత్ సరఫరాచేయటం ద్వారా సేవ చేసే సంస్థగా దీనిపై నాకు ప్రత్యేకమైన గౌరవం ఉన్నది. అయితే ఆ శాఖయొక్క పనితీరుపైన దురదృష్టవశాత్తు అంతే భిన్నమైన అభిప్రాయం ఉన్నది. వాడకుంటున్న విద్యుత్‌కు బిల్లు కట్టాలి. బిల్లు కట్టకుండా దొంగతనంగా విద్యుత్ వాడుకోండని ఎవరైనా చెబుతారని నేను భావించను. బిల్లు కట్టనివారిపైన ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నప్పటికీ సమర్థనీయమే, సమర్థించవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు చర్చ సందర్భంగా అమాయకులైన ప్రజలు మీటర్స్ సీల్స్ మార్చేశారనే అభియోగంతో వారిపై బిల్లు భారం మోపుతున్నారు, దానిని ఆపాలని గౌరవసభ్యులు అసదుద్దీన్‌గారు చెప్పినట్లు నాకు అర్థమవుతోంది. అటువంటిదేదైనా జరిగితే అప్పటి పరిస్థితి ఆలోచించాలి. కాని ఎ.పి. ట్రాన్స్‌కో కూడా తన పనితీరును మెరుగుపరచుకోవలసిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు విద్యుత్‌శాఖ పనితీరుపైన మరింత శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ చక్కగా విద్యుదుత్పత్తి జరిగేట్లు చూసి రాష్ట్ర ప్రజలయొక్క కష్టాలు తీర్చాలని కోరుతున్నాను. ఈవిధంగా జరగాలని నేను కూడా ఎదురుచూస్తున్నాను. మ ఇంటికి కూడా కరెంట్ బిల్లు కట్టాలంటే ఈ ఇబ్బంది ఉంది. వారు తీసుకునే మెరుగైన సేవలద్వారా, విశాఖపట్నం సింహాద్రి విద్యుత్ ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్‌ద్వారా విద్యుత్ రేట్లు ఎప్పుడైనా తగ్గించే అవకాశం ప్రభుత్వానికి వస్తుందని, ఆవిధంగా రావాలని మనసారా కోరుకుంటున్నాను. కాని ఈరోజు పరిస్థితిని చూస్తుంటే ఒక్క విషయాన్ని తమరి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. విశాఖపట్నంలో విద్యుత్ లాసెస్ 7% మాత్రమే. కొన్నిచోట్ల 30% నుండి 40% వరకు విద్యుత్ లాసెస్ ఉన్నాయి. 40% లాసెస్‌ను అరికట్టలేని అసమర్థతకు మావంటి పూర్తిగా బిల్లులు కట్టే ప్రాంతాలలోని ప్రజలు ఎందుకు నష్టపడాలి? మామీద ఎందుకు భారంపెట్టాలి? నష్టం చేయని ప్రాంత ప్రజలకు మీరిచ్చేదేమిటి? మాకు ఇస్తున్న బహుమతి ఏమిటో ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి.

ఈ రోజుమనం ఒక్కసారి మనస్ఫూర్తిగా నిష్పక్షపాతంగా ఆలోచించినట్లైతే మన యొక్క విధాన పరమైన నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. గత శాసనసభలో చర్చించినప్పుడు కూడా నేను చెప్పడం జరిగింది. నేను చూసిన చాలా మీటర్లు అవి స్పీడ్‌గా అయి నా తిరుగుతున్నాయి లేదా స్లోగా అయినా తిరుగుతున్నాయి తప్ప కరెక్ట్‌గా మాత్రం తిరగడం లేదు. ఆ విధంగా కరెక్ట్‌గా తిరగని మీటర్ల వల్ల అనేక తప్పులు జరుగుతున్నాయి. ఆ తప్పును ఆ భారాన్ని మీరు వినియోగదార్ల మీద మోపుతున్నారు. మీ తప్పును ఏదైతే వినియోగదార్ల మీద మోపుతున్నారో అది చాలా తప్పు. అందువల్ల మీరు ముందుగా సరియైన మీటర్లను అమర్చండి. మీరు సరైన మీటర్లను అమర్చిన తరువాత ఎవరైనా సరే విద్యుత్ విషయంలో మోసం కాని, తప్పు కాని చేసినట్లైతే వాళ్లు ఎంతటివారైనా వెనుకాడకుండా చర్య తీసుకోండి. మీటర్లు కరెక్ట్‌గా ఉన్నాయంటే తప్పు చేసిన వారి మీద చర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడవలసిన పని లేదు. అదేవిధంగా మేము డబ్బు కడతాం బాబూ మాకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వండీ అని అడిగితే ఈ రోజున అలాంటి వాళ్లకు కనెక్షన్ ఇవ్వడానికి ఎన్నో రోజులు, నెలలు, సంవత్సరాలు తిప్పుకుంటున్నారు. దొంగతనంగా తీగల మీద నుండి, స్థంభాల మీద నుండి అనాథరైజ్డ్‌గా విద్యుత్ వాడుకునేవాళ్లకు మాత్రం వెంటనే రెగ్యులరైజ్ చేస్తామంటున్నారు. ఈ విధంగా న్యాయంగా డబ్బు కట్టి కనెక్షన్ అడిగిన వాళ్లకు ఇవ్వకుండా తిప్పుకోవడం వలన పరోక్షంగా ప్రజలు దొంగతనంగా విద్యుత్‌ను ఉపయోగించుకోడానికి మీరే ప్రోత్సహిస్తున్నట్లైంది. విశాఖపట్నంలో ఒక మురికివాడకు డబ్బు కట్టి న్యాయంగా కనెక్షన్ ఇవ్వమంటే ఇవ్వకుండా తిప్పుకున్నారు. అప్పుడు వాళ్లు అనాథరైజ్డ్‌గా స్థంభం నుండి కనెక్షన్ లాక్కుని విద్యుత్తును వాడుకుంటుంటే ఇప్పుడు దానిని రెగ్యులరైజ్ చేసే పరిస్థితి ఉంది. ఎందుకు ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నాము? దొంగతనం చేస్తేనే పనులు జరుగుతాయనే పరిస్థితిని ప్రభుత్వమే కల్పించినట్లు కాదా?

గత జన్మభూమిలో నా అనుభవాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. జొలరిపేటలో ఒక జాలరి గుడిసెకు రెండు వేల రూపాయల బిల్లు వచ్చింది. ఇలా ఎందుకొచ్చిందంటే మూడు, నాలుగు నెలల పాటు లేదా ఆరు నెలల పాటు మీటర్ రీడింగ్ తీసుకోకుండా ప్రతి నెలా జీరో రీడింగ్ చూపించి మినిమమ్ చార్జి వసూలు చేసి ఏడవ సారి రీడింగ్‌లో మొదటి నెల నుండి ఫైనల్‌గా ఏడవ నెల వరకు బిల్లు వేయడం వలన రెండు వేలు వచ్చింది. ఈ ఆరు నెలలపాటు మీరు సక్రమంగా మీటర్ రీడింగ్ చేసి బిల్లులు ఇచ్చివుంటే ఆ గుడిసెవాళ్లకు ఇంత బిల్లు వచ్చేది కాదు కదా? ఆ గుడిసె వాళ్లకు ఒకేసారి రెండు వేల రూపాయలు కట్టాలంటే ఎంత భారమో ఆలోచించండి. ఈ విధంగా మీరు చేసిన తప్పుల వల్ల సామాన్య ప్రజలకు భారమైతే అప్పుడు ఆ ప్రజలకు ప్రభుత్వం మీద ఎటువంటి అభిప్రాయం ఏర్పడుతుందో ఆలోచించండి? కాబట్టి నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే ట్రాన్స్కో పనితీరును అధికారుల పనితీరును సమూలంగా మార్చవలసిన అవసరముంది. ఇదే విధానం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తప్పనిసరిగా సామాన్య ప్రజలు తమకు కలిగే ఇబ్బందుల వల్ల ఎంతో నష్టపోయి ఆ ప్రభావాన్ని ప్రభుత్వం మీద చూసే ప్రమాదముంది. గౌ.హోంశాఖామాత్యుల వారు మా డి.డి.ఆర్.సి. ఛైర్మన్‌గారు కాబట్టి అక్కడ ట్రాన్స్‌కో అధికారుల పనితీరు వారికి కూడా బాగా తెలుసు. మీరు సరియైన మీటర్లు పెట్టి అప్పుడు ఏదైనా తప్పు జరిగినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. వారి తప్పు లేకుండా వారికి నష్టం కలిగించని చర్యలు తీసుకుంటే బాగుంటుంది తప్ప వారి తప్పు లేనప్పుడు వారికి నష్టం కలిగించే విధంగా మీ ఇష్టం వచ్చినట్లు చర్యలు తీసుకుంటే మటుకు ప్రజలు ఎక్కువ రోజులు సహించరని మీరు గుర్తించవలసిన అవసరముంది.ట్రాన్స్‌కో యొక్క, దాని అధికారుల యొక్క పనితీరును సమూలంగా మెరుగుపరచి దాని పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగించి రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీల ధరలు మళ్లీ పెంచే ప్రయత్నాలు చేయకుండా వీలైతే వాటిని తగ్గించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, అక్రమంగా విద్యుత్తును ఉపయోగించుకోవడం ద్వారా విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్న వారినిగుర్తించి వారిపై పీనల్ చర్యలు తీసుకోవడం కోసం విద్యుత్ శాఖ వారు పోలీసు శాఖ వారి సహాయంతో చేస్తున్న దాడులకు సంబంధించి మిత్రులందరూ ఇంతకుముందే అనేకరకాలుగా వివరించడం జరిగింది.ఎవరెవరు దుర్వినియోగం చేస్తున్నారో వారందరి మీద కాకుండా కేవలం పేద ప్రజల మీద, అమాయకుల మీద ఈ దాడులు జరగడం శోచనీయం.

ఎందుకంటే పెద్ద చేపలను వదిలి చిన్న చేపవలను పట్టుకుంటున్నారు. మీరు రెయిడ్ చేసిన చోట చిన్న గుడిసె ఉన్నా సరే నాలుగు వేల రూపాయల పెనాల్టీ వేస్తున్నారు. ఈ నాలుగు వేల పెనాల్టీకి అదనంగా వందో రెండువందలో వేస్తున్నారు. అదనంగా వేసే ఈ వందో రెండువందలో మాత్రమే ట్రాన్స్‌కోకు చేరుతుంది తప్ప ఆ నాలుగు వేల రూపాయలు మాత్రం హోమ్ డిపార్ట్‌మెంటుకు పోతున్నది. దుర్వినియోగం జరిగిందేమో ట్రాన్స్‌కో సొమ్ము. కాని దాడులు జరపడం ద్వారా వసూలు చేస్తున్న పెనాల్టీ సొమ్ము చేరుతున్నది మాత్రం పోలీసులకు. దీని వల్ల ట్రాన్స్‌కోకు వస్తున్న లాస్‌లు భర్తీ అవుతాయా అని అడుగుతున్నాను.

ఇక్కడ నా నియోజక వర్గానికి సంబంధించిన విషయమొకటి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. నా నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలంలోని శాలి గౌరారం, అడ్లూరు గ్రామాల్లో నాలుగు వేల రూపాయలు కట్టమని నిర్దాక్షిణ్యంగాగుడిసె వాసులను భయపెడితే చినబోయిన రాములు అనే ఆయన తల్లిచనిపోయింది. ఇంతకంటే నాజీ పాలన ఉంటుందా అని అడుగుతున్నాను. మీకు వస్తున్న నష్టాలను పూడ్చుకోవలసిన బాధ్యత మీమీద తప్పకుండా ఉంది. దానిని ఎవరూ కాదనడం లేదు. కాని దానికి అనుసరించే పద్ధతి ఇదా అని అడుగుతున్నాను. ఇది సరియైన పద్ధతేనా? ఒకసారి ఆలోచించండి. నష్టాలను పూడ్చడానికి ముందుగా ఆ నష్టాలకు ముఖ్యకారణాలేమిటో మీరు అన్వేషించారా? ట్రాన్స్‌ఫార్మర్లు సరిగా లేకపోవడం, లైన్స్ సక్రమంగా లేకపోవడం అన్నవిట్రాన్స్‌కో నష్టాలకు ప్రధాన కారణమని గుర్తించాలి. జిల్లాల వారీగా ఆ నష్టాలకు గల కారణాలను ముందుగా కనిపెట్టి ఆ నష్టాలను పూడ్చడం కోసం తగిన చర్యల కోసం అన్వేషించాలి. మీరు ఏర్పాటు చేసిన మీటర్లు ట్రాన్స్‌ఫార్మర్లను ముందుగా రెక్టిఫై చేయడానికి ఏనాడైనా చర్యలు తీసుకున్నారా? ప్రత్యేకించి హార్స్ పవర్‌కు వెయ్యి రూపాయల చొప్పున మన రైతాంగానికి విద్యుత్ కనెక్షన్ కల్పిస్తామని చెప్పి వారి దగ్గర వసూలు చేసిన సొమ్ము ఎంతో ఉండాలే? మా నల్గొండ జిల్లాలోనే పదిహేను, ఇరభై కనెక్షన్స్ వున్నాయి, వాళ్లకు జానెడు వైరన్నా ఇవ్వకపోతిమే, ఎంతో దూరం నుండి సర్వీసు వైర్ లాక్కుని వాళ్లు పని జరుపుకుంటుంటే, అటువంటి వాటిని రెగ్యులరైజ్ చేస్తామని చెబుతున్నారే, అటువంటి అవకాశం ఇవ్వకుండా మీరే కనెక్షన్స్ ఇస్తే ఈ నష్టాలు ఎందుకు వస్తాయి? దీన్ని రెక్టిఫై చేసుకోవడానికి సిద్ధంగా లేరా? అమాయకులైన పేదవారిని, గుడెసె వాసులను ఇబ్బంది పెడుతున్నారే గాని ధనవంతుల జోలికి మీరు వెళ్లడం లేదే? ఓన్ యువర్ ట్రాన్స్‌ఫార్మర్ అని అన్నారు. ప్రత్యేకంగా కరెంటు భూమి జన్మభూమి నిర్వహించారు, ఆ జన్మభూమిలో అందరికీ మీటర్లు ఇస్తామన్నారు. మా నల్గొండ జిల్లాలోనే ఆరువేల మంది మీటర్ల కోసం అప్లై చేసుకుంటే ఇంతవరకూ అతీగతీ లేదు. డబ్బు కట్టినా మీరు మీటర్లు ఇవ్వరు, పైగా మీటర్లు లేవని దాడులు చేసి పెనాల్టీలు వసూలు చేస్తున్నారు. అన్నవస్త్రాల కోసం వున్న వస్త్రాలు ఊడతీసినట్లుంది మీ పరిస్థితి.

మ.12.20

ఇది అధ్వాన్నమైన పరిస్థితి కాదా? విద్యుత్‌కు సంబంధించిన అంశం చాలా ప్రధానమైనది. మీరు సప్లై చేయడం కోసమైనా, వినియోగించుకోవడం కోసమైనా ప్రజలతో సరైన పద్ధతిలో వుండమని చెబితే, దీన్ని రెగ్యులేటరీ కమిషన్ అని, మరొకటి అని చెప్పి ఇప్పటి వరకు పూడ్చిన లాసెస్ లేవు. సోదరులు ఓవైసీగారు ఇప్పుడే చెప్పారు. ఉర్దూ ఎకాడమీ ఛైర్మన్ రూ.50వేలు పైచిలుకు విద్యుత్ చౌర్యం చేస్తే ఆయనను అరెస్ట్ చేయరు, అదే పేదవాడికి సంబంధించి మూడు వేలో, నాలుగువేలో వుంటే, మీటర్ లేదనో, రెయిడ్ చేయలేదన్నా వాడిని అరెస్ట్ చేస్తారు, అంటే పేదవాడికి ఒక న్యాయం, పెద్ద వాడికి మరొక న్యాయమా? ఇది మన గొప్ప పనా? దీన్ని చూస్తే మనలను ప్రజలు ఏమంటారు? ఏమీ అనడం కాదు, చెన్నారెడ్డిగారు గుడిసెకు ఒక్కొక్క లైటు ఇస్తాం, ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పి పోయాడు, మీరు ఇంటికి కనీసం ఒక దీపం ఇస్తామన్నారు, మీటర్ ఇవ్వకుండా ఆ ఇంటి దీపాన్ని ఆర్పుతారెందుకండీ? స్లమ్ ఏరియాస్‌లో పేదల గుడిసెలకు కరెంటు ఇస్తామన్నారు. పేద వాళ్లను ఉద్ధరిస్తామని, వాళ్లందరూ మా దేవుళ్లని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, ఆమాట అన్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను గాని ఆ దేవుళ్ల ఇండ్లలో వున్న దీపాలను ఆర్పుతున్నారు, కనీసం దాని గురించైనా ఆలోచించండి. దీపాలను ఆర్పకుండా చూడండి. దేవుళ్లంటే, దేవుని ముందు ప్రసాదాలు పెట్టి తర్వాత తీసుకెళ్లి మనం తింటున్నట్లు అంటే ఎలా? ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి నేను ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇదే విషయాన్ని నా అధికార పక్ష సభ్యులు తెలియజేసినట్లు ఎన్నికల తర్వాత సమీక్షలలో,

పత్రికలలో నేను చూశాను. పేదల మీద జరిగిన దాడుల వల్ల, పక్షపాతంగా అధికారులు చేస్తున్న రెయిడ్స్ వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు మీకు సగం వాతలు పెట్టారనే విషయాన్ని మరచిపోకుండా జ్ఞాపకం ఉంచుకోవలసిన అవసరం వుంది. దొంగతనంగా విద్యుత్ వాడుకుంటున్న వాళ్లను వదలిపెట్టమని మేము చెప్పడం లేదు. మీ బాధ్యతలను ఒకసారి ఎనలైజ్ చేసుకోండి, ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ విషయం ఎనలైజ్ చేసుకోండి, డిపార్టుమెంట్ నిర్లక్ష్యం వల్ల లైన్ లాసెస్ వస్తున్నాయి. వాటిని సరిచేసుకోండి. లైన్ లాస్‌లను ప్రక్కన పెట్టి పేద వాళ్ల గుడిసెల మీద పడితే ఎలా? పేద వాడు ఎంత విద్యుత్ వాడుకుంటున్నాడు, ఎన్ని యూనిట్లు వినియోగించుకున్నాడో ఎనలైజ్ చేసుకోండి, ఇవన్నీ లెక్క వేసే ఇంటింటికి ఒక దీపం ఇచ్చారు గతంలో . మీ తప్పులతో, మీటర్ సీల్ పోతే రెయిడ్స్ చేసి జరిమానాలు వేస్తున్నారు. మీటరు సీల్ పోతే అది వినియోగదారుని నేరమెలా అవుతుంది? డైరెక్ట్‌గా పవర్‌ను ట్యాపింగ్ చేస్తేనే నేరమవుతుంది. ట్యాపింగ్ చేయకున్నా మీటర్ సీల్ ఊడిపోతే అది మీ బాధ్యత. ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయవలసిన బాధ్యత మీది. అవన్నీ చేయరా? మనం ఇక్కడ విధానాలు నిర్ణయిస్తున్నాం, ఇవి సరిగా అమలు అవుతున్నాయా లేదా అని విషయం చూడవలసిన బాధ్యత మన మీద వుంది. కనీసం వాళ్లకు అవకాశం ఇవ్వకుండా, లోపభూయిష్టమైన కార్యక్రమాలు చేస్తూ దాడులు చేస్తే, మనకూ గతంలో చేసిన రాజకీయ దాడులకు తేడా ఏమిటి? తేడా వుందా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు ఎస్.సి. కాలనీలకు విద్యుత్ ఇస్తామన్నారు. అది కూడా రాలేదు. ఎక్కడ ఇస్తున్నారు, ఎప్పుడు ఇస్తారు, దీనికి టైమ్‌బౌండ్ ప్రోగ్రాము లేదా? వెంటనే దోచుకొని పోయే కార్యక్రమం సరైనది కాదు. పిండారీల లాగా విద్యుత్ అధికారులు, విజిలెన్స్ వాళ్లు ఈరోజు చేస్తున్న పరిస్థితి వుంది. ప్రత్యేకించి నా నియోజకవర్గం గురించి మా ఎస్.ఇ.తో సహా అందరికీ చెప్పాను. వారి పేరు చెప్పి వీళ్లు వసూలు చేసుకుంటున్నారు. మీ ఇంటికి మీటరు లేదు, రేపు వచ్చి కలుమంటారు, వాడు రేపు వెళ్లి ఏదైనా చెప్పుకుంటే సరే, లేకపోతే జరిమానా వేస్తారు. వాడి మీద కేసు రిజిస్టర్ చేసి ముద్దుగా పోస్ట్‌కార్డు పంపిస్తారు. ముఖ్యమంత్రిగారు పంపే డ్వాక్రా కార్డులు అలాగే పోతున్నాయి. ప్రజలు డబ్బులు ఇవ్వకపోతే విజిలెన్స్‌వారి కార్డులు ఇంటికి పోతున్న పరిస్థితి వుంది. ఈ వాస్తవాలను గమనించి, వీటిని విమర్శలుగా స్వీకరించకుండా పరిస్థితులను చక్కదిద్దేందుకు తగిన చర్యలు చేపట్టాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) : అధ్యక్షా, ఈరోజు ట్రాన్స్‌కో రెయిడ్స్ విషయం చర్చకు వచ్చింది. ట్రాన్స్‌కో మొత్తం లాసెస్ 33.9శాతం వుంది, రాష్ట్రంలో అందరూ దీన్ని గురించి ఆలోచించవలసి వుంది. ఈరోజు బడ్జెటులో వున్న వేలాది కోట్ల రూపాయలు ఈ ట్రాన్స్‌కో నష్టాలు పూడ్చడం కోసం కేటాయించవలసిన పరిస్థితులు అందరికీ తెలుసు . ఈ పరిస్థితుల్లో కమర్షియల్ అండ్ టెక్నికల్ లాసెస్‌ను తగ్గించుకోవాలన్నది ప్రభుత్వం ధ్యేయం . ఒకసారి గౌరవ సభ్యులందరూ ఆలోచిస్తే ఈరోజు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలు చేపట్టాయి. దాంట్లో భాగంగా మనమూ రీఫార్మ్స్ వైపు వెళుతున్నాం . దాదాపు 16 రాష్ట్రాలలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్స్‌ను ఏర్పాటు చేశారు. లాసెస్‌ను తగ్గించాలి, పిల్‌ఫరేజ్‌ను తగ్గించాలని వాళ్ల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈరోజు స్వయానా, సాక్షాత్తు ప్రధాన మంత్రిగారే చెప్పారు, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి, దీన్ని అధిగమించవలసిన అవసరం వుంది, అందరూ సంస్కరణలు చేపట్టడం తప్పదని వాజ్‌పేయి గారు చెప్పారు.

ఈరోజు మనం వివరాల్లోకి వెళితే, మన రాష్ట్రంలో కమర్షియల్ లాసెస్ 11శాతం వరకు వుంది. అంటే దాదాపు రూ.800కోట్లు విద్యుత్ చౌర్యం వల్ల మనం నష్టపోతున్నాం . అదేవిధంగా టెక్నికల్ లాసెస్ 23శాతం వున్నాయి. దాదాపు రూ.1600 కోట్ల పై చిలుకు ఈ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ వల్ల నష్టపోతున్నాం . దీన్ని తగ్గించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆ దిశలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. 400 కెవి సబ్‌స్టేషన్ నుంచి లైన్ తీసుకునేందుకు 99-2000లో వెయ్యి కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఇప్పుడు కూడా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం

చేస్తోంది. కమర్షియల్ లాసెస్ విషయానికి వస్తే చౌర్యాన్ని తగ్గించక తప్పదు. లేకపోతే ఎవరైతే నిజంగా ఛార్జీలు చెల్లిస్తున్నారో వారి మీద ఈ భారం పడే పరిస్థితి వచ్చింది. ప్రక్కన వున్న తమిళనాడు రాష్ట్రానికి మేము హౌస్ కమిటీలో వెళ్లాం . తమిళనాడు రాష్ట్రంలో ఈనాడు కమర్షియల్ లాసెస్ 0.5శాతం అంటే మీరు నమ్మరు. అక్కడ కేవలం 0.5శాతమే కమర్షియల్ లాస్ వుంది. మేము అక్కడికి వెళ్లినపుడు వాళ్లు ఏమి చెప్పారంటే, ఈవెన్ ఒక అగ్రికల్చరల్ కనెక్షన్‌కు సంబంధించి థెఫ్ట్ జరిగితే ఆ పోల్ నుంచి ఎవరైతే రైతులు కనెక్షన్స్ తీసుకున్నారో వారి సర్వీసులన్నీ డిస్‌కనెక్ట్ చేయడం జరుగుందని, ఎందుకంటే అది వాళ్ల కామన్ రెస్పాన్సిబిలిటీ అని చెప్పారు. డొమెస్టిక్ కన్‌జంప్షన్‌లో పిల్‌ఫరేజ్ చేస్తే దాదాపు రెండు మూడు సంవత్సరాలు మళ్లీ కనెక్షన్ తీసుకోకుండా బార్ పెట్టే పరిస్థితులు అక్కడ వున్నాయి. ఆవిధంగా వారు విద్యుత్ చౌర్యాన్ని అరికడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల వారు, ప్రతిపక్షాల వారు అందరూ ఏకాభిప్రాయంతో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడంలో ప్రభుత్వానికి అక్కడ సహకరిస్తున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు రూ.800కోట్లు విద్యుత్ చౌర్యం వల్ల నష్టపోతున్నాం, ఈ భారం ఛార్జీలు పే చేస్తున్న వినియోగదారుల మీద పడుతోంది, వారిని కాపాడవలసిన ఆవశ్యకత, బాధ్యత మన మీద వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈరోజు రాష్ట్రంలో 114 పట్టణాలున్నాయి. వీటిల్లో రెండు పట్టణాలు తప్ప మిగతా వాటిల్లో లాసెస్ పది శాతం వున్నాయి. హైదరాబాదు సిటీలో ఈరోజు 20శాతం పైగా లాసెస్ వున్నాయి. దీనికి సంబంధించి డీటెయిల్స్‌లోకి వెళితే, ఇక్కడ మూడు సర్కిల్స్ వున్నాయి. సౌత్ సర్కిల్‌లో 40శాతం, నార్త్ సర్కిల్‌లో 13శాతం, సెంట్రల్ సర్కిల్‌లో 17శాతం నష్టాలున్నాయి. ఈ సంవత్సరం రెయిడ్స్ చేసినందువల్ల కొంతమంది అమాయకులకు ఇబ్బంది కలిగిన విషయం వాస్తవమై వుండవచ్చు. అయితే నిజానికి చౌర్యం చేసే వాళ్లను అరికట్టడం వల్ల గత సంవత్సరం సౌత్ సర్కిల్‌లో 40శాతం వున్న లాసెస్ 26శాతానికి, నార్త్ సర్కిల్‌లో 13శాతం వున్న లాసెస్ పది శాతానికి, సెంట్రల్ సర్కిల్‌లో 17శాతం వున్న లాసెస్ 12శాతానికి ఈసంవత్సరం తగ్గిపోయాయి.
మ.12.30

అధ్యక్షా, పాత నగరం కవర్ అయ్యే సౌత్ సర్కిల్‌లో నెలకు బిల్లింగ్ రు.14కోట్లు వస్తుంది. నార్త్ సర్కిల్‌లో నెలకు బిల్లింగ్ రు.36కోట్లు వస్తుంది. అంటే నార్త్ సర్కిల్‌లో ఎంత కన్‌జమ్షన్ ఉందో, దానిలో 85 శాతం కన్‌జమ్షన్ సౌత్ సర్కిల్‌లో విద్యుత్ వాడకం ఉంటే, నార్త్ సర్కిల్‌లో బిల్లింగ్ రు.36కోట్లు వస్తే, సౌత్ సర్కిల్‌లో బిల్లింగ్ రు.14కోట్లు మాత్రమే వస్తుంది. ఆవిధంగా నార్త్ సర్కిల్‌లో మాదిరిగా సౌత్ సర్కిల్‌లో రావలసిన డబ్బు పెరిగితే నెలకు రు.16కోట్లు అదనంగా వచ్చే అవకాశం ఉంది. ఒక్క సౌత్ సర్కిల్‌లోనే విద్యుత్ చౌర్యం సంవత్సరానికి దాదాపు రు.180కోట్లు నుండి రు.190కోట్ల వరకు ట్రాన్స్‌కో నష్టపోతుంది. రాష్ట్రంలో ఉండే మిగతా జెనియన్ కన్‌జ్యూమర్స్ అంతా ఈ నష్టాన్ని భరించవలసిన దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. హైదరాబాదు సిటీలో, రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలలో ఎవరైతే అగ్రికల్చర్ కనెక్షన్సుకు చౌర్యం చేస్తున్నారో, వారిని అరికట్టవలసిన అవసరం ఉంది. నెల్లూరు జిల్లాలో డెల్టా ఏరియాలో అక్వాకల్చర్ ఉంది. ఆక్వా కల్చర్ రెండు, మూడు నియోజక వర్గాలలో మాత్రమే ఉన్నాయి. చౌర్యం చేసే వారి మీద నెంబర్ ఆఫ్ కేసెస్ బుక్ అయ్యాయి. ఆ విషయంలో మేము ఏమి మాట్లాడలేని పరిస్థితి. కాని అమాయకులను వేధిస్తే అధికారుల దృష్టికి , ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. ఎవరైనా రైతులు మూకుమ్మడిగా మొత్తం మీద చేస్తే యాక్షన్ తీసుకోవలసిందే. ప్రజాప్రతినిధులు రెయిడ్స్‌కు వ్యతిరేకమనే అభిప్రాయానికి వస్తే ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పటికే సంవత్సరానికి రెండు, మూడు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌కో నష్టాలను భరించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రతి సంవత్సరం రు.1600కోట్లు ట్రాన్స్‌కోకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది.ఈ సంవత్సరం హైడల్ పవర్ తగ్గిపోయినందువల్ల , ఇతర రాష్ట్రాల నుండి కొనవలసిన పరిస్థితులు ఏర్పడినందు వల్ల ఇప్పటికే రు.1600కోట్లు దాటి రు.2,400కోట్లు దాటి నష్టం వెళ్లిపోయిందంటే, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే విషయంలో పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా అందరూ ఏకాభిప్రాయంతో వ్యతిరేకించవలసిన అవసరం ఉంది. ఈ

విధంగా విద్యుత్ చౌర్యాన్ని అరికట్ట వలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేస్తున్నాను. అమాయకులను వేదింపులకు గురిచేస్తూ ఉంటే, వారి పైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పుడే గౌరవ శాసనసభ్యులు నాగేందర్‌గారు, హరిబాబుగారు, నర్సింహయ్యగారు, చంద్రమోహన్ రెడ్డిగారు థెఫ్ట్ గురించి, వినియోగదారులు పడే బాధల గురించి చెప్పడం జరిగింది. ఫిగర్స్ అన్ని కూడా ఎపిఇఆర్‌సి ఇటీవల రెగ్యులేటరీ కమీషన్ దగ్గరకు వెళ్లినపుడు వారు స్పష్టంగా కొన్ని చెప్పడం జరిగింది. రు.781కోట్లు కావాలని ట్రాన్స్‌కో వారు ఎపిఇఆర్‌సిని అడిగారు. రు.781కోట్లు కావాలంటే టారిఫ్ ఆర్డర్ అన్నీ చూసిన తరువాత కట్ చేసి రు.727కోట్లు నెలకు ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. ఆవిధంగా ఒప్పుకున్న తరువాత ఏప్రిల్ నుంచి జూలై వరకు యావరేజ్ చూస్తే రు.844కోట్లు నెలకు ఖర్చు అయింది. దీనికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. మనకు వాటర్ లేకపోవడం వల్ల హైడల్ పవర్ తగ్గిపోయింది. గడచిన ముప్పై ఆరు సంవత్సరాలుగా మొదటి సారి ఇంత తక్కువ నీళ్లు ఉండడం వల్ల హైడల్ పవర్ తగ్గిపోయింది. థర్మల్ స్టేషన్సు చూస్తే అవన్నీ మామూలుగా ఓవరాయిలింగ్ చేయవలసిన సమయం . ఓవరాయిలింగ్ చేయకుండా సమ్మర్‌లో అదే పవర్‌ని ఇస్తున్నాము. ఆవిధంగా 145 మిలియన్ యూనిట్సు నుంచి 150 మిలియన్ యూనిట్సు వరకు రీచ్ అయ్యాము. ఆ విధంగా వ్యవసాయానికి ఇచ్చే పరిస్థితికి వచ్చాము. అదేమాదిరిగా రు.727కోట్లు నెలకు కలెక్ట్ చేయాలంటే, రు.670కోట్లు రీచ్ అయ్యారని తెలియచేస్తున్నాను. ఆ విధంగా బ్రేకప్‌లో రు.597కోట్లు కలెక్ట్ చేయాలి. ఇప్పటికి రు.540కోట్లు కలెక్ట్ అయింది. రు.130కోట్లు ఎపిఇఆర్‌సి వారు చెప్పిన విధంగా గవర్నమెంట్ సబ్సిడీగా ఇవ్వాలని ఇస్తున్నాము. ఆ విధంగా ఆలోచిస్తే ఈ రోజుకు రు.57 కోట్లు మంత్లీ షార్ట్‌ఫాల్ ఉంది. ఈ రెండు ఆలోచించినప్పుడు రు.1600కోట్లు కాకుండా ఇప్పటికి ఆరు లేక ఏడు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం అదనంగా పే చేసే పరిస్థితికి వచ్చింది. ఎంత కంట్రోల్ చేసినా అది మరల డబుల్ అయ్యే అవకాశం ఉంది. పోయిన సంవత్సరం రు.208కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా దానికంటే ఎక్కువయ్యే ప్రమాదం ఉందని తెలియచేస్తున్నాను. ఈ రోజు ఒక ప్రక్క నేచర్ చిన్న చూపు చూసింది, కరువు వచ్చింది, నీళ్లు లేవు రైతులను ఆదుకోవాలి. హైడల్ పవర్ దెబ్బతిన్నది. ప్రధానంగా గౌరవ సభ్యులు రెండు విషయాలు ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్కడైనా హెరాస్‌మెంట్, విక్టిమైజేషన్, రాంగ్ బిల్లింగ్ ఉంటే వాటిని సరిచేయవలసిన అవసరం ఉన్నది. దానిలో ఏ మాత్రం కాంప్రమైజ్ అయ్యేది లేదు. థెఫ్ట్‌కు అలవాటు పడి, దొంగతనంగా కరెంటు వాడుకుంటే జెనియన్‌గా కరెంట్ బిల్ పే చేసే వారు బాధపడుతున్నారు. ఆ విధంగా వాడుకున్న కరెంటుకు రాబోయే రోజులలో ప్రభుత్వమైనా పే చేయాలి లేదా జెనియన్‌గా పే చేసే కస్టమర్సు అయినా పే చేయవలసి ఉంది. ఈ విషయంలో మనమందరం స్పష్టంగా ఉండాలి. ఎవరైనా దొంగ కరెంటు వాడుకుంటామంటే, దానిని ఆపు చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. ఫస్టు క్వార్టర్ అన్ని సబ్‌స్టేషన్సులో మీటర్సు పెట్టారు.

టోటల్ రెవిన్యూ లాసెస్ 28.58 శాతం ట్రాన్స్‌కోకు వచ్చాయి. ఇందులో ట్రాన్స్‌మిషన్ లాసెస్ చూస్తే 7.90 శాతం ఉంది. విశాఖపట్టణం ఇపిడిసిఎల్ మొత్తం చూస్తే 17.42 శాతం, విజయవాడ సర్కిల్‌లో ఎస్‌పిడిసిఎల్ 21.48 శాతం, హైదరాబాదు సిపిడిసిఎల్ 30.27 శాతం, వరంగల్ ఎమ్‌పిడిసిఎల్ 22.32 శాతం లాసెస్ ఉన్నాయి. ఇంతకుముందు హరిబాబుగారు అడిగారు. ఒకచోట 17 శాతం, ఇంకొక చోట 30 శాతం లాసెస్ ఉంటే 13 శాతం డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఉన్నాయని మీకు తెలియచేస్తున్నాను.

ఒవైసిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ విషయంలో 114 మున్సిపల్ టౌన్సు ఉన్నాయి. వీటిలో ఈ మెజర్స్ తీసుకున్న తరువాత 100 టౌన్సు లెస్‌దాన్ పది శాతంకు వచ్చాయి. 13 టౌన్సు పది నుండి 12 శాతం ఉన్నాయి. హైదరాబాదు సిటీ ఇరవై శాతం ఉంది. ఇవన్నీ లెక్కలు మానిప్యులేట్ చేయలేము. దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా టోటల్ లాసెస్ ఇన్ హైదరాబాద్ 79.514 మిలియన్ యూనిట్స్ పర్ మంత్. ఫైనాన్షియల్‌గా చూస్తే రు.31కోట్లు. ఒవైసీగారు సౌత్ సర్కిల్‌లో హెరాస్‌మెంట్‌ను ఆపాలని చెప్పారు. అదే పరిస్థితులలో ఎవరైతే జెనియన్‌గా కట్టాలో, వారు కట్టే

బాధ్యత కూడా మనం తీసుకోవలసిన పరిస్థితి ఉంది. లేకపోతే ఈ సంస్థను , ఈ వ్యవస్థను రన్ చేసే పరిస్థితిలో ఉండలేము. సౌత్ సర్కిల్‌లో చూస్తే ఇదొక్కటే 42 మిలియన్ యూనిట్సు లాసెస్ ఉన్నాయి. ఫైనాన్షియల్ టర్మ్స్‌లో రు.16.72కోట్లు. ఈ రోజు రాష్ట్రం మొత్తం 113 టౌన్సు 46.34 మిలియన్ యూనిట్సు ఉంటే సౌత్ సర్కిల్ మాత్రం నెలకు 41.822 మిలియన్ యూనిట్సు ఉంది.

మ.12.40

ఇవన్నీ మంత్లీ లెక్కలు. ఫైనాన్షియల్ లాస్ రు. 9.73 కోట్లు. రాష్ట్రం మొత్తం మీద 113 టౌన్స్ ఉంటే, ఈ సౌత్ సర్కిల్‌లో రు. 16.72 కోట్లు లాస్ ఉంది. ఇవన్నీ ఫ్యాక్ట్స్. మీ ముందు ఉంచుతున్నాను. అందరం ఎనలైజ్ చేద్దాము. ఎక్కడా హెరాస్‌మెంట్ లేకుండా చేద్దాము. ఫైనల్‌గా కరెంటు వాడుకునే వారు కట్టకుండా పోతే, అది ప్రభుత్వం అయినా చెల్లించాలి. జెన్యుయిన్‌గా బిల్స్ కట్టే వారయినా చెల్లించవలసి ఉంటుంది. ఈ రోజున మొత్తం ఒకసారి చూస్తే, హైదరాబాద్ విషయం తీసుకుంటే లెస్ ద్యాన్ 10 పర్సంట్ లాస్‌తో,, నార్త్ సర్కిల్‌లో 13 , సెంట్రల్ సర్కిల్‌లో 11, సౌత్ సర్కిల్‌లో 3 సబ్‌స్టేషన్స్ ఉన్నాయి. 10 మరియు 15 పర్సంట్‌తో 15 నార్త్ సర్కిల్స్, 7 సెంట్రల్ సర్కిల్స్, 5 సౌత్ సర్కిల్స్ ఉన్నాయి. 15 నుంచి 20 పర్సంట్ సెంట్రల్ సర్కిల్స్ 4 ఉన్నాయి. 20 నుంచి 30 పర్సంట్‌లో సెంట్రల్ సర్కిల్‌లో 1 ఉంటే, 10 సౌత్ సర్కిల్‌లో ఉన్నాయి. 30 నుంచి 40 పర్సంట్ 5 సౌత్ సర్కిల్‌లో ఉన్నాయి. 40 నుంచి 50 పర్సంట్ 2 సౌత్ సర్కిల్‌లో ఉన్నాయి. ఇవి వాస్తవాలు. ఈ రోజున ఫిగర్స్ విషయంలో ఏ రకమైన దాపరికం లేదు. ప్రతి నెలా కావాలన్నా ఫిగర్స్ సభ్యులకు ఇవ్వమని చెబుతాను. అందరూ ఎనలైజ్ చెయ్యండి. తప్పులుంటే కరెక్ట్ చెయ్యండి. ప్రజలను కూడా మోటివేట్ చేసి, ఎక్కడ తప్పు జరిగిందో చూసే బాధ్యత మన మీద ఉంది. ఇప్పుడు కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో చూస్తున్నాము. ఈ ఫిగర్స్ చూస్తే, చాలా భయంకరంగా ఉంది. చార్మినార్ అసెంబ్లీ నియోజక వర్గంలో 26.69 శాతం ఇప్పటికీ లాస్ ఉంది. చాంద్రాయణగుట్టలో 28.54 శాతం లాస్ ఉంది. మలక్‌పేటలో 22.2 శాతం లాస్ ఉంది. యాకత్‌పురాలో 32.99 శాతం లాస్ ఉంది. మహారాజ్‌గంజ్‌లో 11.73 శాతం లాస్ ఉంది. చేవెళ్ల నియోజకవర్గంలో కేవలం అత్తాపూర్‌లోనే 27.99 శాతం లాస్ ఉంది. ఆసిఫ్ నగరల్‌లో టోటల్‌గా 13.58 శాతం లాస్ ఉంది. హిమయత్‌నగర్‌లో 11.75 శాతం లాస్ ఉంది. ముషీరాబాదులో 11.43 శాతం ఉంది. ఖైరతాబాద్‌లో 10.22 శాతం లాస్ ఉంది. సనత్‌నగర్‌లో 11.23 శాతం లాస్ ఉంది. సికింద్రాబాద్‌లో 9.63 శాతం లాస్ ఉంది. కంటోన్‌మెంట్‌లో 8.7 శాతం లాస్ ఉంది. సబ్‌స్టేషన్‌వారీగా ఫిగర్స్ ఇస్తున్నాను. రేపు కూడా అన్నీ ఇస్తాను. ఆ ఫిగర్స్ అన్నీ చూసి ఎనలైజ్ చెయ్యండి. ఏ విధంగా చెయ్యాలో సభ్యులంతా సహకరించాలని కోరుతున్నాను. ఒవైసీగారు ఒక విషయం చెప్పారు. మైనారిటీస్ మీద ఎక్కువ హెరాస్‌మెంట్ జరుగుతోందని అన్నారు. కరెక్ట్ కాదు. సౌత్ కానీ నార్త్ కానీ సెంట్రల్ సర్కిల్ కానీ చూస్తే టోటల్‌గా 6,920 ఇళ్ల మీద రైడ్స్ జరిగితే, 3,661 ఇళ్లు హిందువులవి, 3,148 ఇళ్లు మైనారిటీస్‌వి, 96 మిగతావారివి. ఏ వర్గం అనో, మతం అనో రాజకీయాలు లేవు. కులాలు, మతాలు ఏవీ లేవు. ఎవరు తప్పు చేస్తే, వారి మీదనే చేశారు తప్ప మరొకటి కాదు. అదే విధంగా వాస్తవాలు చూస్తే, 32,054 కేసులు ఇప్పటి వరకూ పెట్టారు. రు. 38.8 కోట్లు అసెస్ చేశారు. కాంపౌండింగ్ చేసిన కేసులు 22,501. కలెక్ట్ చేసిన డబ్బు రు. 16 కోట్ల 41 లక్షలు. కాంపౌండింగ్ అమౌంట్ రు. 14కోట్ల 82 లక్షలు. 2101 మంది హిందువులను, 2103 మంది మైనారిటీలను, 2100 మంది అదర్స్‌ను అరెస్టు చేశారు. ఇంతకు ముందు మొత్తం ఎక్స్‌పెండిచర్ చెప్పాను. ఇంకా ఏ విధంగా ఖర్చు చేస్తున్నామో చెప్పాను. 20 లక్షల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేశాము. 19 లక్షల మందికి రెగ్యులరైజ్ చేశాము. అగ్రికల్చర్ కనెక్షన్స్ కూడా రెగ్యులరైజ్ చేశాము. ఎనర్జీ సేవ్ చెయ్యడం కోసం, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాస్ కంట్రోల్ చెయ్యడానికి ఏం చెయ్యాలో చేస్తున్నాము. అగ్రికల్చర్‌లో కెపాసిటర్స్ పెడితే, 4 శాతం కన్‌సంప్షన్ తగ్గుతుందని అంటే, దానికి రు. 200 కోట్లు కావాలంటే, 25 లక్షల కెపాసిటర్స్‌ను పెట్టడానికి నిర్ణయించాము. ఈ రకంగా ముందుకు పోతున్నాము. ఈ రోజున అసెస్‌మెంట్ చూస్తే, హైదరాబాద్ విషయం చెప్పాను – మొత్తం రాష్ట్రంలో చూస్తే టోటల్ టౌన్స్ 113లో లెస్ ద్యాన్ 10 శాతం లాస్ ఉన్నవి 100 ఉన్నాయి. అదే విధంగా హైదరాబాద్‌లోనే 10 ఉన్నాయి. ఎన్.పి.డి.సి.ఎల్‌లో 3 ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద 400 కె.వి.ఎ సబ్ స్టేషన్స్ రెండు ఉన్నాయి. ఆ విధంగా ఎనలైజ్ చేసే అవసరం ఉంది. 200 కె.వి.ఎ సబ్ స్టేషన్స్ 67 ఉన్నాయి. 132 కె.వి.ఎ సబ్ స్టేషన్స్ 197

ఉన్నాయి. 33 కె.వి.ఎ సబ్ స్టేషన్స్ 1885 ఉన్నాయి. 11 కె.వి సబ్‌స్టేషన్స్ 6188 ఉన్నాయి. ఫీడర్స్ ఉన్నాయి. అర్బన్‌లో 1747, రూరల్‌లో 4441 ఉన్నాయి. నేను సభ్యులను కోరేది ఒకటే. ప్రతి ఒక్కరినీ వారి నియోజక వర్గంలోని అడ్వయిజరీ కమిటీలో మెంబర్‌గా వేస్తున్నాము. సర్వీసెస్ ఏ విధంగా ఇస్తున్నారు, ఎవరు తప్పు చేస్తున్నారు, ఎక్సెస్ బిల్లింగ్ ఎక్కడుంది, మిగతా సమస్యలు ఏమున్నాయి అన్నీ కూడా శాసన సభ్యులు చూసేలా అడ్వయిజరీ కమిటీలు వెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీ ముందు పెడతాను. ఎక్కడెక్కడ ఏ పరిస్థితులు ఉన్నాయనేది అందరూ కూడా చూసి, రెవ్యూ చేసి, అన్నిటిని స్ట్రీంలైన్ చెయ్యాలని కోరుతున్నాను. ఒవైసీగారు చెప్పారు. అధికారుల మీద ఏం చర్యలు తీసుకున్నారని అడిగారు. రూల్స్ వయొలేట్ చేసిన వారిని, మీటర్స్ సీల్స్ టాంపరింగ్‌లో ఇన్‌వాల్వ్ అయిన వారిని, పిల్‌ఫరేజ్, డైరెక్ట్ ట్యాపింగ్, కరప్షన్, మిస్‌ఎప్రొప్రియేషన్, నెగ్లిజెన్స్, రిలీజింగ్ అనాథరైజ్డ్ సర్వీసెస్, ప్రొడ్యూసింగ్ బోగస్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్, తెఫ్ట్, అదర్ రీజన్స్ మీద 218 మంది ఎంప్లాయిస్‌ను సస్పెండ్ చేశాము. చాలా మంది మీద క్రిమినల్ ప్రొసీడింగ్స్ పెట్టారు. 66 మంది మీద క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేస్తున్నారు. ఎవరినీ కూడా వదిలిపెట్టేది లేదు. స్పష్టంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. డొమెస్టిక్ సర్వీసెస్ విషయం ఆలోచిస్తే, నిన్న కూడా హైదరాబాదులో కస్టమర్ సర్వీస్ పెట్టాము. నవంబరు 1వ తేదీ నుండి హైదరాబాదులో స్పాట్ బిల్లింగ్ విధానం వస్తోంది. చాలా స్పష్టంగా ఫార్మ్ ఉంటుంది. ఇంటికి పోవాలి, అక్కడ మీటర్ రీడింగ్ తీసుకోవాలి. అక్కడే బిల్లు జనరేట్ చెయ్యాలి. దానికి కౌంటర్‌గా పాస్‌బుక్ పెడతారు. దానిలో ఎప్పటికప్పుడు ఎంట్రీ వేస్తారు. అది వినియోగదారుని వద్ద ఉంటుంది. ఏ డౌట్స్ ఉన్నా అక్కడికక్కడే చూసుకుని క్లారిఫై చేసుకోవచ్చు. దాని వల్ల తప్పులు చాలా వరకూ కంట్రోల్ అయ్యే అవకాశం ఉంటుంది. రాష్ట్రం మొత్తం మీద ఎట్టి పరిస్థితిలోను డిసెంబర్ చివరి నాటికల్లా స్పాట్ బిల్లింగ్ విధానం పెట్టాలని అనుకుంటున్నాము. దాని వల్ల క్లారిటీ వస్తుంది. అక్కడికక్కడే క్వశ్చన్ చెయ్యవచ్చును. అదే విధంగా సమాధానం తెలుసుకునే పరిస్థితి ఉంటుంది. ఆ పుస్తకంలో సంతకం పెడతారు కనుక బిల్లు గురించి అనుమానాలుంటే అక్కడికక్కడే తెలుసుకుని సరిచేసుకోవచ్చు. అదే విధంగా హైదరాబాదులో కన్స్యూమర్ వీక్ అని పెడుతున్నాము. రాష్ట్రం మొత్తం మీద కూడా 5 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకూ 7 రోజులలో అందరి అధికారులను ప్రతి గ్రామంలోను, టౌన్‌లోను పెట్టి, వినియోగదారుల నుండి కంప్లయింట్స్‌ను తెలుసుకుని, రికార్డ్ చేసుకుని, వాటిని పరిష్కారం చెయ్యాలని, తప్పులుంటే కరెక్ట్ చెయ్యాలని చాలా స్పష్టంగా పెడుతున్నాము.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

అన్‌రియలిస్టిగా, ఫాల్స్ మీటర్స్, స్పీడ్‌గా మీటర్స్ తిరగడం వంటి కంప్లయింట్స్ గురించి చెప్పారు. అవసరమయితే రెగ్యులేటరీ కమిషన్‌కు చెప్పి, క్రొత్త మీటర్స్ కూడా చెక్ చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నాగేందర్‌గారు అన్నారు. మీటర్స్ చాలా ఫాస్ట్‌గా పోతున్నాయి అని అన్నారు. ఆ రకంగా ఉంటే వారు మాకు చూపించగలిగితే, నేను వస్తాను , వెళ్లి వెరిఫై చేద్దాము. తప్పుగా ఉంటే మీటర్లను కరెక్ట్ చేయిద్దాము. ఎవరయినా డెలిబరేట్‌గా చేస్తుంటే వారి మీద చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరినీ వదిలిపెట్టే సమస్య లేదు. దీని విషయంలో డెస్క్‌కు వెళ్లవలసిన అవసరం ఉంది. తప్పకుండా చేద్దాము. రాంగ్ డిస్కనెక్షన్స్, లాంగ్ టైం రీకన్సిలియేషన్ ఆఫ్ బిల్స్ కానీ ఇవన్నీ చూడాలని చెప్పాము. 20 శాతం ఎక్సెస్ వస్తే, ఎక్కడయినా వేరియేషన్ ఉంటే, కంపల్సరీగా వెరిఫై చేయాలి. క్రాస్ చెక్ చెయ్యాలి అని చెప్పాము. ఆ విధంగా కూడా పోతున్నాము. మీటర్స్ స్టక్ కావడం, బర్న్ కావడం వంటి వాటి మీద వెంటనే రీప్లేస్ చెయ్యాలని చెప్పాము. వారంలో 5 వ తేదీ నుండి 12 వ తేదీ వరకూ అన్ని ప్రాంతాలలో పెద్ద యెత్తున వినియోగదారుల మీటింగ్స్ పెడుతున్నాము. వాటిని గౌరవ సభ్యులు ఓపెన్ చెయ్యాలి. అందరినీ పిలుస్తాము. అందరూ రండి. కంప్లయింట్స్ ఉంటే మళ్లీ ఒకసారి చెక్ చెయ్యండి. తప్పుడు బిల్లింగ్ జరిగినా చర్యలు తీసుకుందాము. ఈ విధంగా చాలా కార్యక్రమాలు తీసుకుని, వినియోగదారులకు మెరుగయిన సేవలు అందించాలని ఆలోచిస్తున్నాము.

మ. 12.50

ఉర్దూ అకాడమీ ఛైర్మన్ గురించి చెప్పారు. అతని మీద కేసు పెట్టారు. 12.9.01 న చేశారు. అతని మీటరు వెరిఫై చేసిన తరువాత రు. 20 వేలు కాంపౌండింగ్ చేశారు. రు. 22,869 అసెస్ చేశారు. ఆ ప్రకారం మొత్తం డబ్బు కలెక్ట్ చేశారు. ఒకటి

ఆలోచించాలి. ఎవరినీ ఊరికే అరెస్టు చెయ్యడం లేదు. ఎవరయితే కాంపౌండింగ్ చేసినా కట్టలేదో వారి మీదనే యాక్షన్ తీసుకుంటున్నారు తప్ప వేరే కాదు. కక్ష సాధింపు చర్యలు లేవు. కొందరు మహిళల పేర్లతో మీటర్లు తీసుకుంటున్నారు. ఈ రోజున మీటర్లు ఎవరి పేరుతో ఉంటాయో, వారిని డబ్బు కట్టమని అంటున్నారు. కట్టకపోతేనే ఇవన్నీ వస్తాయి. కాంపౌండింగ్ వేయడం జరుగుతుంది. అది కూడా అసెంబ్లీలో పెట్టాము. బిల్లులో చర్చించాము. నిన్న కూడా కొంత ఫీడ్ బ్యాక్ వస్తే, దానిని కూడా ఆలోచిస్తున్నాము. కాంపౌండింగ్ వెయ్యాలని ఆలోచిస్తున్నాము. త్వరలో నిర్ణయం తీసుకుంటాము. సెల్ఫ్ డిక్లరేషన్ విధానం పెట్టాము. ఎవరయినా సరే, తమ బిల్లు ఎక్కువ వచ్చింది అనుకుంటే సెల్ఫ్ డిక్లరేషన్ పెట్టి ఎంత వస్తుందని అనుకుంటారో, అంత డబ్బు ముందు కట్టాలి. తరువాత మళ్లీ వెరిఫై చేసుకోవడం జరుగుతుంది. వాస్తవాల ప్రకారమే పోతున్నాము. స్టేట్‌వైడ్ అరెస్టుల విషయం చూస్తే, 6.5 శాతం అరెస్టులు జరిగితే, హైదరాబాద్‌లోనే 3.2 శాతం ఉన్నాయి. హైదరాబాదులో ఎక్కువ చేశారు అనడం వాస్తవం కాదు. మొత్తం రాష్ట్రమంతా కాంపౌండింగ్ చేసింది 71.5 శాతం అయితే, 58 శాతం మాత్రమే హైదరాబాదులో చేశారు. నేను ఒకటే కోరుతున్నాను. సర్వీసెస్ విషయంలోకానీ హెరాస్‌మెంట్ విషయంలో కానీ ఏవి ఉన్నా సరే కరెక్ట్ చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. రాష్ట్రం మొత్తం మీద 400 కె.వి.ఎ సబ్ స్టేషన్స్ నుంచి 11 కె.వి.ఎ సబ్‌స్టేషన్స్ వరకూ ఏ రోజున ఎంత కరెంటు వాడారు అనేది ఆటోమేటిక్‌గా వచ్చేలా మీటర్ పెట్టారు. దానిని ఎవరూ మార్చలేరు. మరొకటి ఆలోచించాలి. హైదరాబాదులో అయితే సెంట్రల్ కంట్రోల్ రూమ్ పెడుతున్నాము. టోటల్‌గా కంప్యూటరైజ్ చేస్తున్నాము. ఫ్రీక్వెన్సీ లోడ్ ఆ ప్రాంతానికి ఎట్లా ఉంది అనేది మానిటర్ చేసే పరిస్థితి ఉంది. ఏ ప్రాంతానికి ఎంత ట్రాన్స్‌కో కరెంటు కొన్నదో, ఎంత వినియోగానికి ఇచ్చారో రెండూ టేలీ కావాలి. దీనికి మధ్యన మూడు రకాల ప్రాసెస్‌లుంటాయి. ఒకటి, ట్రాన్స్‌మిషన్ లాసెస్. దీని గురించి ప్రయత్నం చేస్తున్నాము. రెండవది, డిస్ట్రిబ్యూషన్ లాసెస్. దీని గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాము. మూడవది కమర్షియల్ లాస్. దొంగ కరెంటు వాడకుండా దీని మీద చర్య తీసుకుంటాము. మూడు విషయాలను కరెక్ట్ చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సభ్యులందరికీ ఇన్ఫర్మేషన్ ఇస్తాను. అందరం కలసి వినియోగదారులకు మెరుగయిన సర్వీసెస్ ఇవ్వడానికి గాను ముందుకు పోదాము. ఫీడ్ బ్యాక్ ప్రకారం తప్పకుండా రెవ్యూ చేద్దాము. ఎక్కడ కరెక్ట్ చెయ్యాలో అక్కడ చేద్దాము. దొంగ కరెంటు వాడకుండా అందరిలో చైతన్యం తీసుకురావాలని కోరుతూ, మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, క్లారిఫికేషన్. ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చాలా విశాల హృదయంతో చెప్పారు. వారు నియోజక వర్గాల వారీగా చెప్పారు. వారికి మనవి చేస్తున్నాను. వారి స్టేట్‌మెంట్‌లో అనెక్జర్-3లో చూడండి. ట్రాన్స్‌కో జులై 2000లో చూడండి. అప్పటికి రేట్స్ ఇంకా పెరగలేదు. ఏరియావైజ్‌గా చెబుతున్నాను. ఆసిఫ్‌నగర్ నియోజక వర్గంలో అప్పుడు లాసెస్ ఏవీ లేవు. నిల్. రేట్స్ పెరిగిన తరువాత 18 శాతానికి పెరిగింది. దానికి బాధ్యులెవరు? విద్యానగర్‌లో 2000 సంవత్సరంలో లాసెస్ నిల్. తరువాత 12.58 శాతం లాస్ జులై 01లో చూపారు. చుడీబజార్‌లు అట్లాగే ఉంది. మా నియోజక వర్గానికే పరిమితం అయి చెబుతాను. ఎ.సి గార్డ్స్ నా నియోజక వర్గంలో ఉంది. 2000 సంవత్సరంలో లాసెస్ 4.37 పర్సంట్ ఉంటే, ఇప్పుడు 9.3 పర్సంట్ ఉంది. దీనికి బాధ్యులెవరు? అధికారులా? ఎవరు? అప్పుడు తక్కువ ఉంది. తరువాత పెరిగింది. గన్‌ఫౌండ్రీలో అదే రకంగా ఉంది. అనెక్జర్ -2లో చూడండి. విజయనగరం జిల్లా రెవెన్యూ మంత్రిగారి నియోజక వర్గంలో 2000 సంవత్సరంలో 9.54 పర్సంట్ లాస్ ఉంటే, జులై 2001లో 8.90 పర్సంట్ ఉంది. తుని, ఫైనాన్స్ మినిస్టర్ గారి నియోజక వర్గంలో జులై 2000 లో 13.54 శాతం లాస్ ఉంటే జులై 2001లో 8.71 పర్సంట్ ఉంది. పవర్ మినిస్టర్‌గారి నియోజక వర్గం నర్సాపురంలో జులై 2000లో 9.76 పర్సంట్ ఉంటే 2001లో 6.48 పర్సంట్ ఉంది. మంత్రులు ముందు ఆదర్శంగా ఉండాలి.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

కేసుల విషయాలు చెప్పారు. కొన్ని వేల కేసులు పెట్టారు. చిత్తూరు జిల్లాలో 1980 కేసులు రిజిస్టర్ అయినాయి. హయ్యస్ట్ అరెస్ట్‌లు అక్కడ జరిగాయి. హైదరాబాదులో కేవలం 224 కేసులు. ఇంత తేడా ఉంది. ఈ ఫిగర్స్ ప్రభుత్వం ఇచ్చినవే. నా స్వంతం

కాదు. ముందు వారు అందరికీ ఆదర్శంగా ఉండాలి. పిల్ఫరేజ్‌ను అరికట్టడానికి అందరి సహకారం కావాలని అడిగారు. మేము సిద్ధంగా ఉన్నాము. బాధ్యత గల శాసన సభ్యుడిగా నేను సహకరించడానికి సిద్ధంగా ఉన్నాను. తప్పుడు రెయిడ్స్ జరుగుతున్నాయి. మీటర్స్ విషయంలో నా వద్ద వివరాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు సర్‌ప్రైజ్ విజిట్స్‌కు ఎప్పుడయినా వస్తే చూపిస్తాను. ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ. సభలో గల సభ్యులందరికీ బాధ్యత ఉంది. వన్ టైం సెటిల్‌మెంట్ కార్యక్రమం పెట్టారు. పెనాల్టీలు పడి, అదనపు భారం పడితే వన్ టైం సెటిల్‌మెంట్ చేసుకుంటే, పెనాల్టీ రద్దు చేసి కట్టించుకునే పద్ధతి పెట్టారు.

మ1.00

వన్ టైమ్ సెటిల్‌మెంట్ పెట్టారు. ఆ సమయం పొడిగించండి. ఆర్థికంగా చాలా పూర్ ఉంటారో వారికి ఉపయోగపడుతుంది. పెనాల్టీస్ పడ్డ వాటిని రద్దు చేసి వారికి వచ్చిన మీటర్ రీడింగ్ మీరు తీసుకోండి. వన్ ఇయర్ భిఫోర్ కాని లేక ఆఫ్టర్ కానీ. ఆ రకంగా చేసి మీరు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పెట్టండి. మా నియోజక వర్గంలో ఎవరు డబ్బు కట్టిన వారు ఉన్నారో వారికి రీ కనెక్షన్ ఇప్పించండి. కట్టని వారిని ఆపారు కాబట్టి కట్టిన వారికి ఇక నుంచి దయచేసి డిస్‌కనెక్టు చేయవద్దు. అదే రకంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ చాలా వీధులలో లేవు. త్రీ ఫేజ్ కనెక్షన్స్ లేవు. అవి కూడా తీసుకు రావాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నర్సింహయ్య గారు మాట్లాడారు అనుకుంటా. కొత్త కనెక్షన్ల గురించి. పోయిన సంవత్సరం జున్, జులై మాసాలలో పవర్ యాజిటేషన్ జరిగేటప్పుడు పవర్ ట్యారిఫ్ మీద హైక్ మీద గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఆ గ్రామ సభలలో కొత్త కనెక్షన్స్ కావలసిన వారు కానీ లేకపోతే రెగ్యులరైజ్ చేసుకునే వారిని గానీ రు.20 లు కట్టి రిజిస్టర్ చేసుకోమన్నారు. రిజిస్టర్ చేసుకున్న వారికి ఈ మధ్య ప్రభుత్వం కొత్త మీటర్స్ ఇస్తాము, రెగ్యులరైజేషన్ చేస్తాము అంటోంది కాని ఒక్కో కొత్త కనెక్షన్‌కు రు.1000 లు పర్ హార్స్ పవర్ కాస్ట్ ఆఫ్ మెటీరియల్, టోటల్‌గా అంటే పోల్స్, కండక్టర్స్ వాట్ నాట్ అన్నీ ఎవ్రీథింగ్ ఇస్తాము అంటున్నారు. అయితే లాస్ట్ జులై నుంచి ఇంతవరకు కనెక్షన్ ఉన్నట్లు అనుకుని దానికి కూడా బిల్ పే చేయమంటున్నది. తరువాత అంతకు ముందు ఎవరైతే మాకు ఎలక్ట్రిసిటీ కావాలని రిజిస్టర్ చేసుకున్న ఫార్మర్స్‌కు ఇవ్వరంట. అంటే గ్రామ సభలకంటే ముందు రిజిస్టర్ చేసుకున్న వారికి, దాని తరువాత రిజిస్టర్ చేసుకున్న వారికీ కూడా ఇవ్వరు. గ్రామ సభలలో చేసుకున్న వారికి మాత్రమే ఇస్తాము మిగతా వారికి ఇవ్వము అంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం? క్లారిఫై చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎవరికి కనెక్షన్ కావాలన్నా రిజిస్టర్ చేసుకున్న వారికి సీనియారిటీని బట్టి వారికి ఉన్న ఫిజిబిలిటీని బట్టి మీరు ఇవ్వండి. కేవలం గ్రామ సభలలో రిజిస్టర్ చేసుకున్న వారికి ఇవ్వడం, మిగిలిన వారికి ఇవ్వకపోవడం ఇది డిస్క్రిమినేషన్ అవుతుంది. క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, as the House might have observed that in my total speech I have never said that the raids conducted by A.P. Transco. were based on Hind-Muslim factor. But, now, as the Chief Miister had given figures to the House, in connection with arrests being made in both Hindu and Muslim communities, I want to offer my comments on this. First of all, I would like to know from the Hon'ble Chief Minister as to why there has been hair-splitting over here ?

Madam, through you, I would like to ask the Hon'ble Chief Minister to kindly go through Annexure-1. The assessement amount realised from South Cirlcle, Hyderabad, is perhaps the highest one in Andhra Pradesh. It amounts to Rs.2.39 crores. Compounding fees collected is the highest in Hyderabad, i.e., Rs.1.71 crores. Out of this, the the Hon'ble Chief Minister could tell as to how much amount was paid by Muslims and how much was paid by Hindus ? My humble submission is, let us not do hair-splitting over here.

Madam Speaker, at the same time, I want to make it clear that figures were only quoted from the South Circle, Hyderabad. The Hon'ble Chief Minister had conveniently read out the figures which suits him and his party, by targeting the South Circle, Hyderabad. It was done due to obvious reasons and we know it. Madam, on para-11, located on Page-3, it was mentioned that the " consumption in South Circle, Hyderabad, had dropped from 91,847 m. units in August 2000 to 82,272 m. units in August 2001." Madam, my question is, when the consumption level has dropped, why is it that the losses have increased ? In Mr. Nagender's constituency there was no loss till last year. But surprisingly, now, there are losses over there.

(Interruptions for Treasury Benches)

Madam, why were these objections not raised when the Chief Minister referred to constituency-wise figures. Madam, there is a feeling prevailing that Hyderabad being located in Telanagana region, was wilfully targetted.

( Repeated interruptions from Treasury Benches)

Madam, I do not understand this. When the Chief Minister mentioned about Hindus and Muslims , it is ok. for them (Treasury Benches), but, whereas I can not talk in terms of regions. Am I dividing the society, I am not. Madam, they are talking about the South Circle of Hyderabad. But, let me tell you - in fact, the highest losses are there in Mr. Vijayarama Rao's constituency. I do not want to go into that. My question is, whether the Government is going to stop these raids, or not ? Madam, I want to know whether the Government is bound over by the assurance given by our own Managing Director, in front of the city MLAs stating that all the consumers, whose electric meters were seized, would be provided with meters free of cost. They also stated that after that if the meters were again found to be tampered with , then only they were going to book the case. I want to know whether the Government is still valung that assurance, or not ? Secondly, I want to know from the Hon'ble Chief Minister, whether they (Government) are going to immediately stop the arrests of women , or not? Madam, majority of the electric meters are in the name of men and in only few cases, they are in the name of women. Moreover, tenants are also residing in the same premises. So, Government should also take all these aspects into consideration.

Madam Speaker, why do losses occur ? Losses are there because the people are not ready to bear the heavy increase in power tariff. At that point of time when a serious hikes were effected in power tariff, many appeals were made to the Government from all sides. But the Government, had not paid any heed to that voice of reason and with the result , the losses have increased.

Madam Speaker, I want to make another point. I was also a Member of the House Committee on Power Tariff, which was constituted by this august House. we have the opportunity to visit different States. With some knowledge at my disposal, I can confidently say that there is no exact way to measure the real quantity of losses. What are the losses that are being accumulated in the agricultural sector ? Ok., it is a fact that we are giving some subsidy to that sector. But can any one tell me that what is the exact quantity of losses that are accumulating in agricultural sector ? Why do not the Hon'be Chief Miniser mention this ?

Madam Speaker, police officers, who are working in Old City and those officers who were there at the time of communal violence are being given the responsibility to go along with the Vigilence Cell

Officials. In fact, one of them is an inspector. I request the Government, through you, to look into all these things. Madam Speaker, believe me, I am very much disturbed. The Hon'ble Chief Minister, previously used to hear the suggestions made by the MLAs. Somehow, he once again succumbed to the opinions of the IAS officers. I do not know as to why he is doing like that.

Madam Speaker, before concluding my speech, I would request the Hon'ble Chief Minister, through you, to kindly hear the voice of reason. Madam, nobody wants the loses to go on increasing, but harassment being carried out in the name of raids, should be stopped. That is my appeal to the Government.

Madam Speaker, I once again thank you for giving me this opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కాంపౌండ్ చేస్తున్న రు.4 వేలు మినిమమ్ ఏదైతే ఉంటుందో ఆ రు.4 వేలు కనీసం తప్పాలంటే అపీల్ చేసుకోవడానికి వీలు లేకుండా పోతున్నది. ఆ విషయంలో పూర్తిగా హోం డిపార్టుమెంట్ కాని, విజిలెన్స్ కాని మాకు సంబంధం లేదని చెబుతున్నారు. దానిలో తప్పొప్పులను పరిశీలించినట్లయితే అపీల్ చేసుకోవడానికి అవకాశం ఉంటే కొంత వాస్తవాలు బయటకు రావడానికి ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం జరగడానికి వీలు ఉంది. దీనిని చూడవలసిన అవసరం ఉంది. ఫెయిల్యూర్స్ చాలా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ లేకుండా హార్స్ పవర్‌కు రు.1000 లు కట్టడం ఆ రు.1000 లు కట్టినా ట్రాన్స్‌ఫార్మర్లకు కనీసం మెటీరియల్ ఇవ్వకపోవడం వల్ల ఫెయిల్యూర్స్ ఎక్కువ అయ్యి లాసెస్ వస్తున్నాయి. ఈ ఫెయిల్యూర్స్ కాకుండా ఉండడానికి మెటీరియల్ ఇవ్వగలుగుతారా, లేదా? ఇప్పుడున్న పరిస్థితులలో లైట్స్ వేయకున్నా మీటర్స్ తిరుగుతున్న మాట వాస్తవం. మా జిల్లాలో కాని, అనేక చోట్ల ఈ విషయాన్ని మీ దృష్టికి తీసకు వచ్చిన మాట వాస్తవమా, కాదా? మీరు మరొకసారి అధికారులతో తెలుసుకుని దీని మీద తగిన విధంగా ఏదో ఒక రకంగా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మ. 1.10

విద్యుత్ నష్టం మూడు విధాలుగా వస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. పన్నుకు సంబంధించి రు. 2000 కోట్లు - రు. 1200 కోట్లు అని రికార్డ్సులో వచ్చింది - మనం వదిలివేస్తున్నాము. స్లమ్ ఏరియాస్‌లో ఒకటి, రెండు బల్బులు వాడే వారికి సంబంధించి ప్రత్యేక ఆలోచన చేస్తే కొంత ఉపయోగం వుంటుందని మనవి చేస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ ఫెయిల్యూర్స్‌ను అరికట్టడంలో, లైన్ లాసెస్ అరికట్టడంలో పూర్తి బాధ్యత వుంటేనే అవి ఆగుతాయని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, తమ ద్వారా చిన్న క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను. విజయనగరం, శ్రీకాకుళం పూర్తిగా వెనుకబడిన జిల్లాలు. బిల్లులు కట్టడంలో, థెప్ట్ చేయకుండా వుండడంలో ఈ రాష్ట్రంలోనే ఆ రెండు జిల్లాలు నంబర్ వన్ స్థానంలో వున్నాయనే విషయం తెలియజేస్తున్నాను. కొన్ని నియోజకవర్గాల్లో బిల్లులు కట్టకుండా వుండడం, దొంగ కరెంట్ తీసుకోవడం, ట్రాన్స్‌ఫార్మర్స్ నుండి ఆయిల్ తీసుకోవడం మొదలైన అక్రమ చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజలను కనెక్షన్స్ పెట్టుకొని యధేచ్ఛగా వాడుకోమని, బిల్లులు కట్టవద్దని ప్రజాప్రతినిధులే చెబుతున్నారు. ప్రజలు బిల్లులు కడతామన్నా కట్టనీయకుండా యధేచ్ఛ గా వాడుకోమని ప్రజాప్రతినిధులు ప్రోత్సహించిన సంఘటనలు విశాఖపట్నం జిల్లాలో వున్నాయి. నిజాయితీగా బిల్స్ కడుతున్న జిల్లాలకు ఏమి న్యాయం చేస్తారు? బిల్స్ కట్టకుండా అక్రమ చర్యలకు పాల్పడుతున్న వారి విషయంలో ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం) : అధ్యక్షా, గ్రామాల్లో ఒకటి, రెండు బల్బులను మాత్రమే వాడే వారికి సంబంధించి , ముఖ్యంగా యస్‌సి, యస్‌టిలకు సంబంధించి ఫ్రీగా కరెంట్ యిచ్చే ఆలోచన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా దగ్గరున్న యస్‌ఇని నెల రోజుల క్రితం ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయన ఆ ఏరియాలోనే డిఇ గా , యస్‌ఇ గా కూడా చేశారు. ఆ ఏరియాలో వుండే జెఇ, ఏఇ, లైన్‌మెన్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయొక్క యస్‌ఇ కోటి రూపాయలకంటే ఎక్కువే తిన్నాడు. మండల్‌వైజ్ ఒకేసారి విద్యుత్ పరికరాలు అమ్ముకొని పోయాడు. వరంగల్‌లోని ట్రాన్స్‌కో వారికి యిన్‌ఫార్మ్ చేసినప్పటికీ ఏ చర్యా తీసుకోలేదు. ఆయన కల్లాపురం మండలంలో 14 ట్రాన్స్‌ఫార్మర్స్ అమ్ముకున్నాడు. ఇటువంటి వారిపై యిమీడియేట్‌గా చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. రాష్ట్రంలోని ఒక లక్షా 65 వేల మంది రైతులు వన్ హెచ్‌పికి రు. 1100 చొప్పున, 3 హెచ్‌పికి రు. 3300 చొప్పున, 5 హెచ్‌పికి రు. 5500 చొప్పున డబ్బు కట్టి వున్నారు. బిల్స్ కడుతున్నారు. వారికి యింకా పోల్స్, వైర్ యివ్వలేదు. ఎప్పుడు యిస్తారు? డొమెస్టిక్ కనెక్షన్స్‌కు సంబంధించి పదవ తారీకు లోపల బిల్స్ రావాలి. 20 వ తేదీ లోపల ప్రజలు బిల్స్ కడతారు. 20 వ తేదీ దాటిన తరువాత వారికి పెనాల్టీ వేయాలి. కానీ కరెంట్ డిపార్ట్‌మెంట్ వారు 20 వ తేదీ దాకా బిల్స్ యివ్వడంలేదు. కానీ రికార్డ్సులో మాత్రం బిల్స్ కట్టనట్లుగా వ్రాసి, డిస్‌కనెక్ట్ చేస్తున్నామని చెప్పి రు. 4,000 కాంపౌండింగ్ ఫీజ్ వసూలు చేస్తున్నారు. అరెస్టు చేసి జైలుకు పంపుతున్నారు. ఇన్ టైమ్ బిల్స్ యివ్వమనండి. 20 వ తేదీ లోగా కట్టకపోతే పెనాల్టీ వేయమనండి. ఈ రకంగా జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. డొమెస్టిక్ కనెక్షన్స్ వున్న వారు రు. 4,000 కాంపౌండింగ్ ఫీజు కట్టలేక జైలుకు పోతున్నారు. బెయిలు తెచ్చుకోవాలన్నా రు. 4,000 డిపాజిట్ చేయవలసి వుంటుంది. కాంపౌండింగ్ ఫీజును రు.1,000కి తగ్గించవలసిందిగా కోరుతున్నాను. వన్ హెచ్‌పి కనెక్షన్ వుంటే రు. 10,000, 2 హెచ్‌పి కనెక్షన్ వుంటే రు. 20,000, 3 హెచ్‌పి కనెక్షన్ వుంటే రు. 30 వేలు కాంపౌండింగ్ ఫీజ్ వేస్తున్నారు. దాన్ని తగ్గించవలసిందిగా కోరుతున్నాను. యస్‌సి, యస్‌టి, బిసిలు జీవనధార బావులు తవ్వుకుంటే వాటికి యింతవరకు కనెక్షన్ యివ్వలేదు. కొత్తవి యివ్వడం పూర్తిగా బంద్ చేశారు. గ్రౌండ్ అయినవాటికి పోల్‌వైర్, కనెక్షన్ యివ్వవలసిన అవసరం వుంది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్ లోడ్ కావడం వల్ల , లో వోల్టేజ్ ఏర్పడి మోటర్లు కాలిపోతున్నాయి. అందువల్ల రిలీఫ్ ట్రాన్స్‌ఫార్మర్స్ యివ్వవలసిన అవసరం వుంది. కనీసం మండలానికి నాలుగైదు ట్రాన్స్‌ఫార్మర్స్ అయినా అదనంగా యివ్వవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ యం .యస్. పార్థసారథి: అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్స్‌కు లేటెస్ట్ టెక్నాలజీ మీటర్ ఫిక్స్ చేయడం ద్వారా ఎంత కరెంట్ ఖర్చయిందీ, బిల్ ఎంత వచ్చిందీ తెలుస్తుంది. ఆ విషయంలో తగు శ్రద్ధ తీసుకుంటే , ఏ ప్రాంతంలో రెయిడ్స్ చేయాలనేది తెలుస్తుంది. లైన్‌మెన్ తమకు కావలసిన వారికి అక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. లాసెస్‌ను వేరే చోటికి ట్రాన్స్‌ఫర్ చేయడానికి చూస్తున్నారు. గ్రౌండ్ లెవెల్‌లో ఈ సమస్య తీరనంతవరకు నష్టపోయే వారు నష్టపోతారు. ఇందాక గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఆరు నెలలు వరుసగా జీరో రీడింగ్ వచ్చి, ఏడవ నెల 2000 యూనిట్స్ రీడింగ్ చూపించిన అధికారి మీద చర్య తీసుకుంటే తప్ప ఇటువంటి సమస్యలు సాల్వ్ కావు. ఇటువంటి అధికారుల మీద, లైన్‌మెన్ మీద తగు చర్యలు తీసుకునే ప్రతిపాదన వుంటే బాగుంటుంది. ఆ విషయం తెలియజేస్తారా?

శ్రీ కె. విశ్వనాథం (ఉంగుటూరు) : ముఖ్యంగా ఎపియస్‌ఇబిని ఐదు కంపెనీలుగా డివైడ్ చేసిన తరువాత అటు పూర్తిగా ప్రైవేట్ కాకుండా, ఇటు పూర్తిగా పబ్లిక్ కాకుండా పోవడం వల్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మాట వాస్తవం . ఎపియస్‌ఇబి కాంట్రాక్టర్స్ నెలల తరబడి, సంవత్సరాల తరబడి పనులు సక్రమంగా చేయకపోవడం వల్ల కంజూమర్స్ లో వోల్టేజ్‌తో బాధపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో లైన్‌మెన్ లేకపోవడం వల్ల ప్రజలు విపరీతమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారు.

అటువంటి చోట్ల రైతులకు, గ్రామస్థులకు శిక్షణ యిస్తే బాగుంటుంది. డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి , వైజాగ్ నుండి వస్తూ వుండడం వల్ల లోవోల్టేజ్ వస్తోంది. విజయవాడ డిస్ట్రిబ్యూషన్ సిస్టంకు కలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మా నియోజకవర్గంలో వినియోగదార్లు డబ్బు కట్టినప్పటికి అదనపు కనెక్షన్స్ యివ్వలేదు. బోర్స్ వేయలేదు. బిల్స్ వస్తున్నాయి. ఇది చాలా విచిత్రంగా వుంది. యస్ఇ, ఇఇ లను కనెక్షన్స్ లేకుండా బిల్స్ వచ్చే విషయం అడిగితే అది అంతే అని అంటున్నారు. కరెంట్ కనెక్షన్స్ లేకుండా బిల్స్ వస్తున్నాయి. బిల్స్ కట్టకపోతే అరెస్ట్ చేస్తున్నారు. దయచేసి జవాబు చెప్పాలి.
మ.1.20

శ్రీ ఎస్.రాజయ్య : అధ్యక్షా, గిరిజన గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఫేయిల్ అయితే వాటిని రీప్లేస్ చేయడంలో ఆలస్యమవుతున్నది. కాని నెలల వారీగా బిల్లులు మాత్రం వినియోగదార్లకు వస్తున్నాయి. దాని వల్ల గిరిజనులు చాల ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా గిరిజన రైతాంగానికి గాను జీవనాధార సి.ఐ.వెల్స్ ను ప్రభుత్వం ఇచ్చింది. అయితే ఆ వ్యవసాయ బావులు పనికి రాకుండా మూలపడ్డాయి. ఇటువంటివి నా నియోజకవర్గంలో చాల ఉన్నాయి. వాటికి వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. సురేఖ (శ్యాంపేట) : అధ్యక్షా, గ్రామాల్లో సప్లయ్ చేసేటటువంటి ట్రాన్స్‌ఫార్మర్స్ తొందరగా చెడిపోతున్నాయి. వాటిని వెంటనే రీప్లేస్ చేయమంటే, ఆ ట్రాన్స్‌ఫార్మర్ క్రింద ఉన్న వినియోగదారుల్లో కొంత మంది బిల్స్ పే చేయలేదని , కాబట్టి బిల్స్ కడితేనే ట్రాన్స్‌ఫార్మర్ రీప్లేస్ చేస్తామని అధికారులు అంటున్నారు. కొంత మంది బిల్స్ కట్టి న వాళ్లు కూడ దీని వల్ల ఇబ్బంది పడే అవకాశం ఉంది. కాబట్టి అటువంటి కండిషన్ పెట్టకుండా, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చేందుకు చర్యలు తీసుకొంటే, బిల్లులు పే చేసిన వారికి మనం సహాయం చేసినవాళ్లమవుతామని మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, 32,054 మంది వినియోగదార్ల మీద కేసులు పెట్టామని చెపుతున్నారు. అదే ఎంప్లాయిస్ విషయానికి వచ్చేసరికి కేవలం 230 మంది మీద మాత్రమే కేసులు పెట్టారు. నేను ఒకటే అడుగుతున్నాను-- మన ముఖ్యమంత్రిగారికి కూడ గ్రౌండ్ రియాల్టీస్ తెలిసే ఉంటాయి--అనాథరైజ్డ్ లేకపోతే ట్యాపింగ్ , లేకపోతే మీటర్లు తిరగకుండా చేయడం అనేది ఎంప్లాయిస్‌కు తెలియకుండా జరుగుతున్నాయని మీరు నమ్ముతున్నారా? రిజిస్టర్ చేసిన ఈ 32 వేల కేసుల్లో వందో, రెండోందల కేసులు ఎంప్లాయిస్‌కు తెలియకుండా చేశారని అనుకొన్నా, మిగతా 30 వేల చిల్లర కేసులు ఖచ్చితంగా డిపార్టుమెంటల్ ఆఫీసర్స్‌కు తెలిసే జరుగుతున్నాయి. ఇది నిజమైనప్పుడు, దానిని మనం రెవ్యూ చేయవలసిన అవసరం ఉందా లేదా? ఆ రోజునే బిల్లు తీసుకొని వచ్చినప్పుడు చెప్పాం --ఆఘమేఘాల మీద తీసుకొని రావద్దు, దయచేసి కొంచెం టైమ్ తీసుకోండి, ఎందుకంటే, ఉద్యోగస్తులు దశాబ్దాలపాటు అలవాటు పడ్డారు. వినియోగదారులు చేసే పిలఫరేజ్ కంటే, ఉద్యోగస్తుల పిలఫరేజే ఎక్కువుగా ఉంది. కాబట్టి మీరు అంతా రెవ్యూ చేసి, రెక్టిఫై చేయండి. తెచ్చిన చట్టాన్ని ఆపరేట్ చేయడాన్ని కొన్ని రోజులపాటు అయినా ఆపు చేయండి. మీరు సదస్సులు అన్నారు. సదస్సులను ఏ విధంగా చేయాలనుకొన్నారో నాకు తెలియదు. అప్పటివరకు అసెంబ్లీలో మనం పాస్ చేసుకున్న చట్టాన్ని ఆపుదల చేయండి. ఇందాక చంద్రమోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అమాయకులు కూడ బలవుతున్నారని. వాట్ ఈజ్ నేచరల్ జస్టిస్--ఇద్దరు, ముగ్గురు దోషులైనా తప్పించుకోవచ్చు కాని, అమాయకులు బలి కావద్దని. నా నియోజకవర్గంలో ఒక రైతు ఎటువంటి తప్పు చేయలేదు. ఎస్.ఇ. దగ్గరకు నేను కూడ వెళ్లాను. దానిని 'వేవ్' చేసే అధికారం మాకు లేదని అన్నారు. .....

మేడమ్ స్పీకర్ : క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : క్లారిఫికేషనే అడుగుతున్నను. వారు 'వేవ్' చేసే అధికారం లేదంటున్నారు. మీరేమి చేస్తారు సార్? అందుకోసమని రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది. ఈవేళ కాంపౌండింగ్ అమౌంట్స్ చాల హెవీగా వస్తున్నాయి. దానిని కూడ రీ-కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, అనాథరైజ్డ్ కనెక్షన్సను రెగ్యులరైజ్ చేసుకోవడానికి గ్రామాల్లో చాల మంది వినియోగదార్లు డి.డి.లు కడుతున్నారు. అయితే మీటర్లు కాని, కావలసిన మెటీరియల్ గాని సప్లయ్ చేయడం లేదు. కాబట్టి డి.డి. కట్టిన వారందరికీ మీటర్లు ఇచ్చి, విద్యుత్ సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని చోట్ల మీటర్లు వచ్చినా, మెటీరియల్ లేకపోవడం వల్ల మీటర్స్ ఫిక్స్ చేయడం లేదు. కొన్ని చోట్ల ఎ.ఇ.లు వచ్చిన మీటర్లను అమ్ముకొంటున్నారు. అయితే ఈ విధంగా కనెక్షన్స్ లేని ఇళ్ల మీద కూడ విజిలెన్స్ వాళ్లు రేయిడ్ చేసి కేసులు పెడుతున్నారు. అంతేకాకుండా, గ్రామాల్లో డొమెస్టిక్‌కు, అగ్రికల్చర్‌కు రెండింటికి ఒకటే ట్రాన్స్‌ఫార్మరు ఉండటం వల్ల ఓవర్ లోడ్ అయి తరచుగా ట్రాన్స్‌ఫార్మర్స్ ట్రిప్ అవడం, కాలిపోవడం జరుగుతున్నది. దాని వల్ల గ్రామస్తులు చాల ఇబ్బందులెదుర్కొంటున్నారు. త్రాగునీటికి కూడ చాల ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి డొమెస్టిక్‌కు, అగ్రికల్చర్‌కు వేర్వేరు ట్రాన్స్‌ఫార్మర్లను అలాట్ చేసినట్లయితే చాలవరకు ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నాగేందర్‌గారు మాట్లాడుతూ, తన ఆసిఫ్‌నగర్ నియోజకవర్గంలో గత సంవత్సరంలో నష్టాలు రాలేదు, అటువంటప్పుడు ఈ సంవత్సరం ఎట్లా వచ్చాయి అని అడిగారు. కొత్త సెక్షన్స్ కొన్ని యాడ్ చేశారు .......

శ్రీ డి.నాగేందర్ : వాట్ అబౌట్ ఎ.సి.గార్డ్స్?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : ఎ.సి.గార్డ్సు కూడ ఉంది. ఒక్కొక్కసారి కనెక్షన్స్ డివైడ్ చేసినపుడు ,ఒక్కొక్కసారి ట్రాన్స్‌మిషన్ లాసెస్ పెరిగి నపుడు, పెరగవచ్చు, తరగవచ్చు . ఎప్పుడూ ఒకే విధంగా ఉంటాయి అనే నమ్మకం లేదు. కాబట్టి కంపేర్ చేయడం కరెక్టు కాదు. ....

శ్రీ డి.నాగేందర్ : మీరు నియోజకవర్గాల వారీగా చెప్పారు కాబట్టి చెప్పాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : లెక్కలు లెక్కలే. వాటిని మార్చలేం . మీరు మార్చలేరు, మేము మార్చలేం . అదే విధంగా అధ్యక్షా, వారు ఒకటి, రెండు పాయింట్లు గురించి చెప్పారు. ........

డా.ఎం.వి. మైసూరారెడ్డి : అందరూ అడిగినవి ఒక్కటేసారి చెప్పేయండి. ముఖ్యమంత్రిగారు విద్యుచ్ఛక్తి ఫీల్డ్‌లో చాల ఎక్స్‌పర్ట్ . కాబట్టి ఒకటిన్నరకల్లా క్లోజ్ చేయాలని అనుకోకుండా, రెండు అయినా, రెండున్నర గంటలు అయినా సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : మైసూరారెడ్డిగారి తెలివి తేటలను మెచ్చుకుంటున్నాను తప్ప నేనేమి చెప్పడం లేదు.

శ్రీ డి.నాగేందర్ :  ట్రాన్స్‌కో ట్రాప్‌లో మేమంతా పడిపోయాం .

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఎవరు ట్రాన్స్‌కో ట్రాప్‌లో పడినా,  ఇది చాల ముఖ్యం .  దానిని అనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, 2000-01 వ సం .నికి గాను 8417 కోట్ల రూ.ల ఎక్స్‌పెండేచర్ కొరకు ఎపిఇఆర్‌సి పర్మిషన్ ఇచ్చింది.  అందులో రీజనబుల్ రిటర్న్ 2619  కోట్ల రూ.లు.  నాన్ ఆపరేషన్  ఇన్‌కమ్ క్రింద 334 కోట్ల రూ.లు. అంటే రెవెన్యూ రిక్వైర్‌మెంట్ వచ్చి 8285 కోట్ల రూ.లు. ఇందులో ఎక్స్‌పెక్టెడ్ రెవెన్యూ రూ.  6222 కోట్లు బై పే ఆఫ్ బిల్లింగ్, కలెక్షన్స్ .  ఎ.ఆర్.ఎం . క్రింద  2063 కోట్ల రూ.లు ఉంది.  ఇందులో 1562 కోట్ల రూ.లు గవర్నమెంట్ యొక్క సబ్సిడీ ఉంది.   అదే విధంగా అడిషనల్ రిసోర్సెస్ మొబిలైజేషన్ క్రింద  ట్రాన్స్‌కో 501 కోట్ల రూ.లను మొబిలైజ్ చేసుకోవాలి.   మొన్న ఆగస్టు వరకు  2800 కోట్ల రూ.లను మనం కలెక్షన్స్  చేసుకోవలసి ఉండగా, 2675 కోట్ల రూ.లను కలెక్టు చేయగలిగారు.

అధ్యక్షా, ఈ రోజున హైడల్ పవర్ మొత్తం  పడిపోవడం వల్ల అదనంగా 700 కోట్ల రూ.లను ఇప్పటికే  ఖర్చు పెట్టవలసి వచ్చింది.  రాబోయే రోజుల్లో బయట నుండి పవర్‌ను కొనడం వల్ల గాని, ఇతరత్రా  దాని వల్ల గాని  మరో 500 కోట్ల రూ.ల వరకు ఖర్చు పెట్టవలసి వస్తుంది. అంటే మొత్తం 1200 కోట్ల రూ.లు అదనంగా యాడ్ అయ్యే ప్రమాదం ఉంది.  అందుకనే అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందర్నీ కోరుతున్నాను-- మనమందరం బాధ్యతతో  దొంగ కరెంట్ వినియోగం ఎక్కడ ఉందో దానిని వీలైనంతవరకు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.  ప్రజల్లో కూడ చైతన్యం తీసుకొని వచ్చి, దొంగతనంగా కరెంట్ వాడకోవడాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది .

మ.1.30

అందుకని కన్స్యూమర్సు బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను.  అదే మాదిరిగా చాలా మంది చెప్పారు, పెనాల్టీస్ ఎక్కువగా ఉన్నాయని.  రెడ్యానాయక్ గారు, ఇంకా చాలా మంది మాట్లాడేరు.  ప్రభుత్వం ఆలోచిస్తున్నది.  ఒక్క రోజయినా ఎక్కువ పెనాల్టీ వేయడం గాని, కాంపౌండింగ్ ఫీజు  ఎక్కువ గాని వేస్తున్నారని అన్నారు.  వన్ టైము సెటిల్మెంటు గురించి కూడా కొంతమంది మాట్లాడేరు.  ఎన్నోసార్లు ఇచ్చాం.  ఇన్‌స్టాల్‌మెంట్సు కూడా ఇస్తున్నారు.  ఏం చేయాలో ఆలోచిస్తున్నాం.  ఇదొక అల వాటు కాకూడదు.

ప్రీపెయిడ్ మీటర్సున్నాయి.  ఒకటి రెండు సార్లు దొంగ కరెంటు వాడితే ఆటోమేటిగ్గా, ఈ మీటర్సును పెట్టుకోమంటున్నాం.  దీని వల్ల హెరాస్‌మెంటు ఉండదు.  వాళ్లు డబ్బు ముందు పే చేస్తే, మీటర్సు వస్తాయి.

గ్రామ సభలలో వచ్చిన  రిజిస్ట్రేషన్ అప్లికేషన్సు సుమారు 50 వేల వరకూ అగ్రికల్చర్ కనెక్షన్సు ఇస్తున్నాము.  అవన్నీ ఎప్పటికప్పుడు సార్టవుట్ చేయమన్నాం.  ఇవి అందులో కవర్ అవుతాయి.

ఓవైసీ గారు మైనారిటీస్ గురించి చెప్పారు.  ఫైడే అరెస్టు చేశారని రిఫరెన్సు ఇచ్చారని చెప్పాను గాని, ఇంకొకటి కాదు. మీటర్సుకు సీలింగ్ గురించి వారు చెప్పారు.  ఎలక్ట్రిక్ సీలింగ్ వార్‌ఫుటింగ్ మీద కంప్లీట్ చేయబోతున్నారు.  స్టార్టు చేశారు. సీలింగు లేకపోతే ఎక్కడా కేసులు పెట్టడం లేదు.  ఎక్కడైతే మీటర్సు ట్యాకప్ అవుతున్నాయో, ఎక్కడైతే వెనక్కి తిప్పి మానిప్యులేట్ చేస్తున్నారో అక్కడ కేసులు పెడుతున్నారు తప్ప సీలింగు లేని చోట్ల కేసులు పెట్టడం లేదు. సీలింగు లేకపోయినా కేసులు పెట్టరు.

కొంతమంది కమ్యూనల్ వయలెన్సులో ఉన్న ఆఫీసర్సును రైడ్‌కు పంపుతున్నారన్నారు. వెరిఫై చేస్తాను. అపీల్సు కోసం స్కోపు ఉంది. ఎవరికైనా సమస్య వస్తే అపీలు చేసుకునే అవకాశాలున్నాయి.

గద్దె బాబూరావు గారు, నరసింహయ్య గారు మాట్లాడుతూ న్యాయంగా డబ్బు ఎవరైతే కడుతున్నారో వారిని ఆదుకోవాలన్నారు. ఈ ఎఫర్ట్సు అంతా అందుకే. దానికోసమే. కేసులు కొన్ని జిల్లాలలో ఎక్కువ పెడుతున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలో రిఫర్ చేశారు. కొంత మంది మాట్లాడుతూ కొన్ని ఆలోచనలు ఇచ్చారు. తెఫ్ట్ ఎనలైజు చేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ అనవసరంగా రెయిడ్ చేయడం కరెక్టు కాదన్నారు. ఇది మంచి సజెషను. ఎందుకంటే, టోటల్‌గా మనకు ఐడియా ఉంటుంది. సబ్ స్టేషను వారీగా, ఫీడరు వారీగా ఎంత ఇస్తున్నాము, ఎంత డబ్బు వస్తోంది, ఎన్ని యూనిట్సుకు ఎంత డబ్బు అయింది అనే క్లారిటీ ఉంది. ఆ విధంగా చేసుకుని తెఫ్ట్ ఉన్న చోట్ల రెయిడ్స్ చేస్తే ప్రపోర్షనేట్‌గా చేస్తే, పెర్‌ఫెక్ట్‌గా ఉంటుంది. ఈ సజెషను కూడా ట్రాన్స్‌కోకు ఇస్తాను.

అధ్యక్షా, ఈరోజు కొంతమంది మాట్లాడుతూ కొన్ని సలహాలు ఇచ్చారు. పార్థసారధిగారు రెయిడ్స్ తెఫ్ట్‌ని బేస్ చేసుకుని ఉండాలని, అధికారులకు డిస్క్రిషన్ లేకుండా ఒక పద్ధతి ప్రకారం చేస్తే బాగుంటుందన్నారు. ఆఫీసర్సు పైన యాక్షను తీసుకుంటే బాగుంటుందని కూడా చెప్పారు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

చాలామంది కనెక్షన్సు ఇచ్చారు గాని, కరెంటు ఇవ్వకుండా చేశారని అన్నారు. స్పెసిఫిక్‌గా కంప్లయింట్సు ఉన్నచోట స్పష్టమైన ఆదేశాలు ఇస్తాను. రాష్ట్రం మొత్తం కంప్లయింట్సు లేవని గాని, ఎక్సెస్‌గా ఎక్కడా బిహేవ్ చేయడం లేదని గాని నేను చెప్పడం లేదు. సమస్య లున్నాయి. సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌కోకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నాను. ఎక్కడైతే సరిగా లేవో అక్కడ కరెక్టు చేయమంటున్నాను. తప్పకుండా కరెక్టు చేయడానికి ఆదేశాలు ఇస్తాము.

అలాగే, గిరిజన ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయితే రిప్లేస్ చేయాలంటున్నారు. అది కూడా చేయమంటున్నాం.

రఘువీరారెడ్డి గారు ఒక మాట చెప్పారు. ఎంప్లాయీస్‌కు తెలియకుండా జరుగుతాయా అని క్వశ్చన్ రెయిజ్ చేశారు. అయితే మరి, అందరూ బాగా ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదు. రూ.1562 కోట్లు కాకుండా ఈ సంవత్సరం ఇంకా రూ.1200 కోట్లు రాష్ట్రప్రభుత్వం పే చేయాల్సి వుంది. త్రిఫ్ట్ మొత్తం డబ్బు దీనికి సరిపోయే ప్రమాదం ఉంది. మీరన్నారు పది మంది తప్పు చేసినా, అమాయకుడు ఒక్కడిని కూడా శిక్షించకూడదని. జస్టిస్ చేయమని. ఈ రోజు ఒకరు కారు రాష్ట్రం మొత్తం అంతా అంధకారం అయిపోయే ప్రమాదం వచ్చింది. ఇబ్బందులను ఎప్పటికప్పుడు కరెక్టు చేద్దాం. అందరూ అనుకుంటే ఇది సాధ్యం అవుతుంది.

మెటీరియల్ ఇవ్వకుండా కొన్ని ఉన్నాయని, అగ్రికల్చర్‌కు, ఇళ్లకు ఒకే ట్రాన్స్‌ఫార్మరు పెట్టడం వల్ల ఇబ్బందులు వచ్చాయని అన్నారు. ఒక సంవత్సరం ప్రోగ్రాము పెట్టుకున్నాము. రాబోయే ఆగస్టు 1వ తేదీకి అన్ని గ్రామాలలో వ్యవసాయానికి వేరుగా, డొమెస్టిక్‌కు వేరుగా పవర్ ఇవ్వబోతున్నాం. అన్ని మీటర్సు సెపరేట్‌గా, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్సు పెడుతున్నాం. అన్ని మారు మూల ప్రాంతాలకు 24 గంటలూ కరెంటు ఇచ్చి, వ్యవసాయానికి ఎంత కరెంటు పోతోంది అనేది మానిటర్ చేయవచ్చు. ఆ ఇష్యూ కూడా రెవ్యూ చేసుకోవచ్చు. ఏ గ్రామాలలో ఎంత కరెంటు వాడుతున్నదీ ఖచ్చితంగా తెలియడానికి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్సు, మీటర్సు పెడుతున్నాం.

ఫైనల్‌గా కోరుతున్నాను, కెపాసిటర్సు పెట్టడం గాని, అగ్రికల్చర్‌కి గాని, ఇంటికి గాని, 24 గంటలూ కరెంటు ఇవ్వడం గాని, ఈ కార్యక్రమాలకు వెయ్యి కోట్ల రూపాయలతో స్టార్టు చేశాము.

మీరు ఆవేదన తెలియజేశారు. మెరుగైన సేవలు ఇవ్వడం కోసం, నియోజకవర్గాల లెవెల్‌లో గాని, సబ్ స్టేషన్సు లెవెల్లో గాని ఒక అడ్వయిజరీ కమిటీ వేద్దాము. అందులో ఎమ్మెల్యేలు ఉండండి. ఎక్కడ అన్యాయం జరిగినా సార్టవుట్ చేయండి. ఈ విధంగా అన్ని నియోకవర్గాలలో ఉన్న ఇబ్బందులను కరెక్టు చేయవచ్చు.

ఒకటి చెప్పదలచుకున్నాను. ఇది చాలా పెద్ద సమస్య. అందరికీ అవసరమైన సమస్య. రాష్ట్రాభివృద్ధి కావాలంటే పవర్‌లో అన్ని రిఫారమ్సు చేస్తే తప్ప సాధ్యం కాదు. పూర్తిగా అందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడైతే ఇబ్బందులున్నాయో అక్కడ ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తాము. తప్పకుండా సరి చేస్తామని ఆ విధంగా ముందుకు పోతున్నాం.

MADAM SPEAKER : 304 is over.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః- అధ్యక్షా, నేను అడిగిన క్లారిఫికేషనుకు జవాబు రాలేదు. రైతుల గురించి క్లారిఫికేషను అడిగేను. గత జూన్, జూలైలలో గ్రామ సభలలో రిజిస్టరు చేసుకున్న వారికి మటుకే ఇస్తామంటున్నారు. వాళ్లకు ఒక్కొక్క హార్స్‌పవర్‌కు వెయ్యి రూపాయల చొప్పున, దానికి సంబంధించిన మెటీరియల్‌కు వాళ్లను పే చేసుకోమంటే ఒక్కొక్క 5 హెచ్‌పి కి రూ.18,500 చొప్పున కట్టించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న జూన్, జూలైల కంటె ముందు రిజిస్టరు చేసుకున్నవారు 3 లక్షల మంది ఉన్నారు. జూన్, జూలైలో రిజిస్టరు చేసుకున్న వారికి మటుకే ఇస్తామంటే డిస్క్రిషన్ అవుతుంది. దానికి జవాబు రాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః గ్రామ సభలలో వచ్చిన 2 లక్షల 84 వేల కనెక్షన్సులో 2 లక్షల 57 వేల కనెక్షన్సును రెగ్యులరైజ్ చేశాము. గ్రామ సభలలో కాకుండా బయట కొంత మంది రిజిస్ట్రేషను చేసుకున్నారు. ప్రతి సంవత్సరం సీనియారిటీ ప్రకారం 50 వేల కనెక్షన్సు ఇస్తున్నాము.

మ . 1 . 40

ఈ 50 వేలలో వారిని కూడా కవర్ చేస్తున్నాము . కాబట్టి ఆ విధంగానే పోతున్నామని తెలియజేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ముందు చేసుకున్న వాళ్లకు ఇవ్వాలా లేదా ? ఆ విధంగా ముందు చేసుకున్న వాళ్లకు ఇవ్వడంలేదు . ఈ గ్రామసభలలో చేసుకున్న వాళ్లకే ఇస్తాము, అంతకుముందు చేసుకున్న వాళ్లకు ఇవ్వము అంటున్నారు . దీనికి బేసిక్ ప్రయారిటీ పెట్టండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః నేను ఏమంటున్నానంటే, ఒక అవకాశం ఇచ్చాము . రెగ్యులరైజ్ చేసుకున్న వాళ్లది ఐ పోయింది . ఏదయితే అప్లికేషన్లు పెట్టుకుంటున్నారో దానిని బేస్ చేసుకుని ప్రతి సంవత్సరం 50 వేలు ఇస్తున్నాము . ఇందులో ప్రయారిటీ ఇస్తామని తెలియజేస్తున్నాను .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Chief Minister has failed to assure the people of Hyderabad that these raids will be stopped till the new seals are fixed to the electric meters. That is the bone of contention here and this is how harassment and havoc are created by AP TRANSCO. Unfortunately, the Chief Minister has not given a categorical assurance. Nor has he said anything

about decreasing in the compounding fees. The suspended employees who have pilferaged power have not been reinstated. But, against the TDP workers who have committed pilferage of power no action is taken. As a protest, our Party is staging a walk-out.

(At this juncture, the Hon'ble Members belonging to AIMIM Party led by Sri Asaduddin Owaisi staged a walk-out from the House.)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని పదే పదే తమరిద్వారా కోరింది నాలుగు వేల రూపాయలు ఉన్న వాళ్లకు అపీల్ లేదు . 4 వేలు ఉంది కాబట్టి పెట్టాలని అంటున్నారు, ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు క్యాటగరికల్‌గా ఎందుకో చెప్పలేకపోయారు . 1996 నుండి ఇంకా 50 వేలు ఇస్తున్నామని అన్నారు . ఇప్పటివరకు 90 వేలు ఇచ్చారు . ఇంకా రెండు మూడు లక్షలు ఇస్తామని మొన్న ఎలక్షన్ల ముందు ప్రకటించారు . ఇవన్నీ పేపర్ మీద మాత్రమే వున్నాయి . వచ్చే ఆగస్టు వరకు అన్ని గ్రామాలకు మెటీరియల్ తెచ్చి, వ్యవసాయానికి, వ్యాపారానికి ఈ విధంగా అన్నింటికీ వేరు వేరు ఉండేవిధంగా చేస్తామంటే ఎట్లా నమ్ముతారు ? కూకరాయికి లేని వాళ్లు ఏకరాయి తీసినట్లుగా ఉంది . ఇందాకనే ముఖ్యమంత్రిగారు చెప్పారు . విద్యుత్ రెయిడ్స్ చేసేవారి మీద చర్యలు తీసుకుంటామని అన్నారు . వాస్తవంలో చేపట్టడంలేదు . విఫలం అవుతున్నారు . ఓవర్ లోడ్, లైన్‌లాస్, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయినప్పుడు ఆదుకోవడంలో విఫలం అవుతున్నారు . రైతాంగం ఆర్తనాదాలు వినడంలో విఫలం అయి, వాతలు పెట్టినా వినడంలేదు కాబట్టి అందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము .

( సిపి ఐ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

## సభా కార్యక్రమము

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఏలేరు స్కాం, కృషి బ్యాంకు సంగతి ఏమిటి అధ్యక్షా ?

మేడమ్ స్పీకర్ : ఇప్పుడు 1 . 40 అయింది . నేను ముందే చెప్పాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా తప్పు . ప్రభుత్వం చాలా మొండి పద్ధతిలో ఉంది . మీరు కూడా ఏదో 1 . 30 అంతకంటే ఎక్కువ ఇవ్వడానికి వీలుకాదని చెప్పడం భావ్యం కాదు . ఈ రోజు ఉదయం నుండి చెబుతున్నాను . వర్కింగ్ లంచ్ లేకపోయినా ఫరవాలేదు . మీదగ్గర మాకు ఉచితంగా లంచ్ లేకపోయినా పస్తు ఉండయినా మాట్లాడుతాము . ఏలేరు స్కాము లాంటి సమస్యలు, కృషి బ్యాంకు లాంటి సమస్యలు ఈ అసెంబ్లీలో చేపట్టనిదానికి నిరసనగా, కుప్పంలో ఇజ్రాయేలు టెక్నాలజీ పేరుతో జరుగుతున్న దోపిడీకి నిరసనగా, సింగరేణి కాలరీస్ ప్రైవేటైజ్ చేయడానికి వ్యతిరేకంగా , వీకర్ సెక్షన్స్ హౌసింగ్ స్కీములో జరుగుతున్న ఇరెగ్యులారిటీస్ ఏ మాత్రం రెక్టిఫై చేయనిదానికి నిరసనగా, మరీ ముఖ్యంగా ఇవన్నీ డిస్కస్ చేయడానికి అవకాశం లేదు . ఇటువంటి ముఖ్యమైన విషయాలు ఈ హౌస్‌లో మాట్లాడేందుకు మాకు అవకాశం లేని విధానానికి నిరసనగా , ఈ సమయంలో కరువు వికట్టాట్టహాసం చేస్తుంది . ప్రభుత్వం రైతులను జైలులో వేస్తామని అంటున్నారు . పొలాల్లో ఉండవలసిన రైతులు జైలులో ఉంటున్నారు . మహిళలపైన కరంటుకేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారు . మేము పిల్‌ఫరేజ్‌కి వ్యతిరేకం కాదుగానీ ఈ విధమైన పద్ధతిని నిరసిస్తూ, ఇవన్నీ రెగ్యులర్ ఇబ్బందులు ఉంటే, కరువు వుండి బోర్లలో నీరు లేదు . రైతులను బిల్లులు

కట్టమంటారు, బిల్లులు కట్టకపోతే జైలులో వేస్తామని అంటున్నారు . ఇంత భయంకరమైన పరిస్థితి ఉంటే ఈ ప్రభుత్వం ఇప్పుడయినా రైతులపైన దయతలచి ఉచితంగా కరంటు ఇవ్వని విధానానికి నిరసనగా కాంగ్రెస్‌పార్టీ వాకౌట్ చేస్తున్నది .

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చాలా బాధాకరం . ఈరోజు మనకు ఇక్కడ సబ్జక్టు డిస్కస్ చేసేది ఎవరయితే దొంగ కరంటు వాడుతున్నారో , ట్రాన్స్‌కోపై దాడులు చేశారో దానిపై చర్చించాలని చర్చ ప్రారంభించి అదే సబ్జక్టుపై కాంగ్రెస్ గానీ మిగిలిన పార్టీలు వాకౌట్ చేయడం చాలా బాధాకరమైన విషయం . రాష్ట్రానికి రాంగ్ సిగ్నల్స్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు . మెయిన్ అపోజిషన్ పార్టీలు ఇస్తున్నారు . ఎవరైనా దొంగ కరంటు వాడుకుంటే వారిని సపోర్ట్ చేసుకునే పరిస్థితి వచ్చినప్పుడు ఎంత బాధ వేస్తుందో దీనికి చెప్పాల్సిన అవసరం లేదు . తొలిరోజునే మీటింగ్ అయినప్పుడు రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది 9 రోజులు పెట్టుకుంటాము తరువాత సెషన్లో ఎక్కువ పెట్టుకుందాము, అందరం కలిపి కరువు పనులు సమీక్షించి కోఆర్డినేట్ చేసుకుందామని అంటే ఆ రోజు వాకౌట్ చేశారు . తిరిగి ఈరోజు చెడు సంప్రదాయాన్ని క్రియేట్ చేస్తూ, రెయిడ్స్ ఏదయితే జరిగాయో , దొంగ కరంటు వాడుకుంటున్న వాళ్లపైన యాక్షన్ తీసుకుంటే దానికి నిరసన తెలియజేస్తు వాకౌట్ చేయడం చాలా బాధాకరం . నేను చాలా స్పష్టంగా చెప్పాను . రైతులు చాలా బాధలలో వున్నారు . ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ కమిటీలలో, డబ్బులు కట్టకపోతే బలవంతంగా వసూళ్లు చేయవద్దని, టోటల్ రు 370 కోట్లు రావలసి వస్తే కలక్ట్ చేయవద్దని స్పష్టంగా చెప్పాను . సెస్, ఎడిషనల్‌గా సర్‌చార్జి వేస్తున్న రు . 66 కోట్లను రైటాఫ్ చేయడం జరిగింది . వడ్డీ 5 శాతం మాఫీ చేశాను . ఈ విధంగా అనేకచర్యలు తీసుకుని ముందుకు పోయాము . మొన్న రు 320 కోట్లు కరువు ప్రాంతాలలో డబ్బులు చేసి ఇన్సెంటివ్స్ ఇచ్చి ముందుకు పోతున్నాము .

ఈరోజు ఉదయం 4 సంవత్సరాల నుండి కుప్పంలో ఇజ్రాయేలు ప్రాజెక్టు బాగా జరుగుతుంటే, బాగా జరుగుతోందని వీరికి బాధ కలుగుతోంది, దానిని డెమో క్రింద పెట్టి సక్సెస్ అయితే పెద్దఎత్తున ముందుకు పోవచ్చని చాలామంది అప్రిషియేట్ చేశారు . అలాంటి ప్రాజెక్టు గురించి మాట్లాడి సభాసమయం చాలా వృధా చేశారు . కృషిబ్యాంకు లాంటి చాలా సమస్యలు ఉంటే అవి మాట్లాడకుండా సమయం వృధాచేసి వేరే వాళ్లమీద నెపం పెట్టి వాకౌట్ చేయడం చాలా బాధాకరం . ప్రజాస్వామ్య వాదులెవరూ దీనిని మెచ్చుకోరు . ఇలాంటి సంప్రదాయాలను మరొకసారి ఖండిస్తూ ఏదయితే కాంపౌండ్, పెనాల్టీ విషయంలో పేదవారు బాధపడుతున్నారో అవన్నీ తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందనీ, నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకుంటూ కరంటు ఇవ్వాల్సిన అవసరం ఉంది . దొంగకరంటుకు రాజీ లేకుండా ప్రయత్నం చేస్తాము . రాబోయే రోజులలో అన్ని నియోజకవర్గాలలోను సబ్‌స్టేషన్ల వారీ ఎడ్వయిజరీ కమిటీలు వేస్తాము . అందులో అక్కడ కూర్చోండి . ఎక్కడ అన్యాయం జరిగినా సరిచేయాలని మీకు కావలసిన సమాచారం ఇస్తాము . వినియోగదారుల మీటింగ్ పెడతాము . వారి దగ్గర సమాచారం తెప్పించుకుని అన్ని విధాలుగా కరక్టు చేయాలని కోరుకొంటూ రాబోయే నెలలో 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్రం మొత్తం అన్ని ప్రాంతాలలో వినియోగదారుల సదస్సులు పెడతారు, అందులో మీరు కూడా భాగస్వాములు కండి . తప్పులు ఉంటే కరక్టు చేయాలని కోరుకుంటూ డిసెంబరుల నెలలో పాస్ బిల్లింగ్‌ను పెడతాము . ఇలాంటి ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం కోసం పూర్తిగా సహకరించాలని మరొకసారి కోరుకుంటూ ప్రతి ఒక్కదానిని రాజకీయం చేయడం మంచిది కాదని ప్రజాస్వామ్య పద్ధతి కాదని మరొకసారి ఖండిస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను .

మ.1.50

# ప్రకటన

## ఐదవ సమావేశపు గణాంక వివరములు

MADAM SPEAKER: Now the statistics for the Fifth Session:

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | : | 9 |
| 2. | No. of hours for which the Assembly worked | : | 55 Hrs. 50 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | : | 65 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | : | 40 |
| 5. | No. of Short Notice Questions answered | : | 11 |
| 6. | No. of Calling Attentions admitted and Statements made by the Ministers. | : | NIL |
| 7. | No. of Notices under Rule 304 admitted and Statements made by the Ministers. | | 7 |
| 8. | No. of answers to the Un-starred Questions placed on the Table of the House on 22.09.2001 | : | 18 |
| 9. | No of answers to Starred Questions placed on the Table of the House. | : | 98 |
| 10. | No. of speeches made by the Members | : | 128 |
| 11. | No. of Statements made by the Ministers | : | 17 |
| 12. | No. of Bills introduced | : | 12 |
| 13. | No. of Bills passed. | : | 10 |
| 14. | No. of Short Discussions discussed | : | 2 |
| 15. | No. of Reports presented (Select Committee Report) | : | 1 |
| 16. | No. of Supplementaries answered | : | 218 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 22-09-2001**

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | : | 178 |
| 2. | Indian National Congress | : | 91 |
| 3. | Bharatiya Janata Party | : | 12 |
| 4. | A.I.M.I.M. | : | 4 |
| 5. | Communist Party of India (Marxist) | : | 2 |
| 6. | Independents | : | 5 |
| 7. | Nominated | : | 1 |
| 8. | Vacant | : | 2 |
| | Total | : | 295 |

MADAM SPEAKER: Now with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned at 1.51 p.m. sine die)

----